ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 310 పేజీలు: 16 వెల: 6.50

# ఎఐలో టాప్‌కు ఎపి

## అమెరికా దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి బాసట

### మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

### వరుసగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో మంత్రి లోకేష్ భేటీ

### పెట్టుబడుల సమీకరణకు అమెరికాలో వివిధ సంస్థలతో కొనసాగుతున్న మంత్రి లోకేష్ భేటీలు



బుధవారం అమెరికాలో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కు ఎపి బ్రాండ్ అరకు కాఫీ ఫ్యాక్‌ను కానుకగా అందిస్తున్న మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ఎఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఎఐ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్‌కు అనుబంధంగా విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో నెలకొల్పడానికి సహకారం అందించాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌ను లోకేష్‌కోరారు. ఎపిలో డిజిటల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ పటిష్టతతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా గూగుల్, జూమ్, అడోబ్, విన్ ఇండియా, ఇంటెల్ సిఇఒలతో భేటీ అయ్యారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం, అమలు కాలంపై మంతనాలు జరిపారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపనపై చర్చించారు. విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్-సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని లోకేష్ కోరారు. ఎపిలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతోపాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్'ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ విలువైన ఎఐ డేటా సెంటర్ అమెరికా వెలుపల అతిపెద్ద ఎఫ్‌డిఐ అనివివరించారు. ప్రస్తుతంచెన్నైలోఫాక్స్ కాన్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌ద్వారా గూగుల్ డ్రోన్లువింగ్స్ తయారీ అవు

>>2



బుధవారం మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విజన్‌తో పనిచేయండి

**18 నెలల పాలనపై సమీక్షించుకుంటూ భవిష్యత్ లక్ష్యాలు ప్లాన్ చేద్దాం**

**అనవసర ఫైళ్లు సృష్టించే విధానాలు వద్దు**

**అందుకోసం బిజినెస్ రూల్స్ మార్చుకుందాం**

**హెచ్‌ఒడిలు, సెక్రటరీల సదస్సులో సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజ్యాంగాన్నే సవరించారు.బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మంత్రులు, హెచ్‌ఒడిలు, సెక్రటరీలతో సదస్సులో సిఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం,.ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని...అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీని కోసం అవసరం అయితే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సిఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని...దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని..టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్థంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టంచేశారు. ప్రతిఅధికారి, ప్రతిశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ.. విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సిఎం సూచించారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని, పాలనా రీత్యా రాజ్యాంగంలో చాలాసార్లు సవరణలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా

>>2



బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటామంతి కార్యక్రమంలో డిసిఎం పవన్

## పంచాయతిరాజ్ బలోపేతానికి

# ఉద్యోగులు కలిసి రావాలి

### నేను జవాబుదారీతనంతో ఉంటా.. మీరూ తప్పులు చేయొద్దు: డిసిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు.
పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలను తెలిపారు. డిడిఒ వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు. అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగంనుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవు

>>2

## రవి కుమార్ ఆస్తులపై

# మరింత దర్యాప్తు



### సిఐడి, ఎసిబి వేర్వేరుగా విచారణ

### సేకరించిన ఆధారాలను ఐటి, ఇడిలకివ్వాలి

### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీకేసులో నిందితుడు సివి రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు సంచలన ఆదేశాలిచ్చింది. అదేగాక ఈకేసులో సిఐడి, ఎసిబి అధికారులు వేర్వేరుగా విచారణ చేయొచ్చని కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ రెండు విభాగాలు చేసిన కేసు వివరాలను ఆదాయపుపన్నుశాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ (ఇడి)లకు అందజేయాలని తెలిపింది. కేసులో సమగ్రంగా చేపట్టే దర్యాప్తు విషయాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని ఆ రెండు శాఖల అధికారులతో పంచుకోవాలని స్పష్టం చేయడం దాగిన లోగుట్టును రట్టుచేయనుందనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో సిఐడి, ఎసిబి డిజిలు వేర్వేరుగా రెండు విడతలుగా దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు వెలువడించింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16వతేదీకి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పటి వరకు పలువురు రకరకాలుగా వ్యాఖ్యానించిన పలు అంశాలపై హైకోర్టు పరిశీలించిన తరువాత నిందితుడు రవికుమార్ చోరీ ఘటనను లోక్‌అదాలత్‌తో రాజీ చేసుకోవడంపై, అతనిఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగించేందుకు సిఐడి, ఎసిబికి పూర్తి అధికారాలు ఇస్తూ ఆదేశించింది. ఈ

>>2

## వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

### గత ఐదేళ్లలో నకిలీవి సరఫరా చేసి అధిక ధరలతో దోపిడీ

### విచారణకు ఎసిబికి అప్పగించిన టిటిడి బోర్డు

2లో

## వివేకా హత్య కేసు

### లోతుగా దర్యాప్తు జరగాలి: సిబిఐ కోర్టు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని సిబిఐ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. వివేకా హత్య కేసు తదుపరి దర్యాప్తు చేయాలని సిబిఐకి కోర్టు ఆదేశించింది. సునీత వాదనలతో సిబిఐ కోర్టు ఏకీభవించింది. ఆయన కుమార్తె వైఎస్ సునీత పిటిషన్‌ను షరతులతో కోర్టు అనుమతించింది. వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తునకు కోర్టు ఆదేశిస్తే.. సిద్ధమని గతంలోనే కోర్టుకు సిబిఐ స్పష్టం చేసిన విషయం విదితమే. వైఎస్ సునీత అభ్యర్థనకు సమ్మతి తెలుపుతూ వివేకా హత్య కేసులో ఏ2 సునీల్ యాదవ్ పిటిషన్ దాఖలుచేసాడు. వివేకాహత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసమగ్రంగా ఉందని నిందితులు అంటున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవా లని సిబిఐ కోర్టుకు ఆయనకుమార్తె సునీతారెడ్డి నివేదించారు. వివేకాహత్య కేసులో తదుపరి దర్యాప్తుకొనసాగించాలంటూ సునీతసిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు డిసెంబరు 6వ తేదీనే ముగిశాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కోర్టులో సునీత తరఫు న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, న్యాయవాది ఎస్ గౌతం.. తమ వాదనలు వినిపించారు. వీటిని పరిగణలోకి తీసుకున్నకోర్టు.. సునీత పిటిషన్‌తో ఏకీభవించింది.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ యధాతథం

### - సిఎం చంద్రబాబు హామీ

**విజయవాడ డిసెంబరు 10,ప్రభాతవార్తపతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజక వర్గంలో ఉన్న పరిస్థితిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజక వర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సిఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఎంకు ప్రత్యేక

>>2

## ఓటు చోరీపై చర్చిద్దామా!



### ఇది నా సవాల్

**సిఇసిని మార్చేందుకు చట్టాల్ని మార్చేస్తారా?**

**రాహుల్ ఆగ్రహం**

## 'సర్'పై అసత్యాలు వల్లించొద్దు

**నెహ్రూ, ఇందిర హయాంలోనే ఓట్లచోరీ**

**అన్నీ నిరూపిస్తా**

**- అమిత్‌షా బాణం**



## వాద ప్రతివాదాలతో

# అట్టుడికిన లోక్‌సభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరపాలని సవాల్ చేశారు. ప్రజాస్వామ్యం నాశనం చేసేందుకు బిజెపి ఎన్నికలసంఘాన్ని వాడుకుంటున్నదన్నారు. సిఇసిని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానా, బీహార్‌లలో కూడా ఓట్‌చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. సర్ ప్రక్రియపై రాష్ట్రాలనుంచి వెల్లువలా ఫిర్యాదులు వస్తున్న సమయంలో ఓటర్ల జాబితాలను తారుమారుచేయకుండా నిరోధించేందుకు ఏంచర్యలు

>>2

## యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

### సనాతన ధర్మానికి ప్రతీకగా గుర్తింపు

2లో

## ధాన్యం కొనుగోళ్లు

# సంతృప్తి కరం

### 32 శాతం పెరిగిన సేకరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈసమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాలద్వారా ధాన్యంసేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సిఎం సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సిఎం దిశానిర్దేశంచేశారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో పాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్‌పై సిఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్టు తెలియచేశారు. దీనిపై స్పందించిన సిఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఎ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వెరైటీ

>>2



బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో భేటీ అయిన మంత్రి లోకేష్

# ఎఐలో టాప్‌కు ఎపి

>> తున్నాయని ఆయన తెలిపారు. గూగుల్ ఉత్పత్తులను ప్రతి నెలా 500 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉపయోగిస్తున్నారని గూగుల్ సిఇఒ వెల్లడించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుందర్ పిచాయ్ తెలిపారు. విశాఖలో ఒక జిసిసి ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్యారంగం రిమోట్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నందున, పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైనవిద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని శంకరలింగం తెలిపారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే జూమ్ సంస్థ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యకలాపాలకు ఒక బలమైన కేంద్రంగా ఏపీ మారే అవకాశం ఉంది.

**విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్/ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి**

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అడోబ్ సిఇఒ శంతను నారాయణన్‌ను మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఎపిని అమెరికా టెక్ సంస్థలైన ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి వాటితో అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల అభివృద్ధిని ప్రోత్సహించేలా చొరవ చూపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని శంతను నారాయణన్ తెలిపారు. ఫైజర్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నం ఎఎంటీజడ్ ఔషధ పరిశ్రమ జోన్లలో వ్యాక్సిన్లు, చిన్న మాలిక్యూల్స్ లేదా బయోలాజిక్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్, వ్యాధి వ్యాప్తి అధ్యయనాలు, డిజిటల్ హెల్త్ పైలట్ ప్రాజెక్టులలో భాగస్వామ్యం వహించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మా జోన్లు, ఆంధ్రా మెడ్ టెక్ జోన్ సామర్థ్యాలను వినియోగించుకునేలా చొరవ చూపాలన్నారు. మరో సంస్థ కేకేఆర్ ప్రధానంగా ఆరోగ్యం, ఔషధ పరిశోధన, బయోఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ పైప్ లైన్లు మొదలైన రంగాల్లో కీలకమైన ఉనికిని కలిగి ఉందన్న లోకేష్ ఏపీలోని ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఎపి ఆర్థిక వ్యవస్థను రానున్న రోజుల్లో 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లటమే లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుందన్న ఆయన, ఈ లక్ష్య సాధనకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సిబిజి, ఓట్స్, ఆక్వా, ఎఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించామన్నారు. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్5లో ఏపీ నిలుస్తుందని ఆకాంక్షించారు. ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమేనన్న లోకేష్ ప్రతి కుటుంబంలో ఎఐ నిపుణుడు ఉండాలన్న చంద్రబాబు విజన్ మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు.



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బుధవారం కోల్‌కతాలోని ఇండియన్ సెంటర్ ఫర్ స్పేస్ ఫిజిక్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన దృశ్యం

**ఎఐ నైపుణ్యాభివృద్ధికి సహకరించండి**

గేమింగ్, చిప్ డిజైనింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రాజ్ మిర్ పురితో మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలో భేటీ అయ్యారు. ఎపిలో ఎఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలకు మద్దతివ్వాలని కోరారు. పౌరసేవా వ్యవస్థల్లో ఎఐ అమలు కోసం అవసరమైన శిక్షణ, ఎఐ పాఠ్యాంశాల రూపకల్పనకు సహకరించాలన్నారు. ఎన్ విడియా భాగస్వామ్య నైపుణ్య వినియోగం, తయారీ భాగస్వాములు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్ పురి తెలిపారు.

**ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్**

ఇంటెల్ సీటీఓ శేష కృష్ణపురతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఇంటెల్ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రభావం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని లోకేష్ అన్నారు. ఎపిలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇంటెల్ – అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో 'ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్' స్థాపించి సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఎఐ, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.

# విజన్‌తో పనిచేయండి

>> రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. జీఎస్డీపీ, కెపిఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా ఆధారిత పాలన అంశాలపై సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభి వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. దరఖాస్తులు సకాలంలో క్లియరెన్సులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో ప్రజెంటేషన్ జరిగింది. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారం పై హెచ్‌ఒడీలకు సిఎం సూచనలు చేశారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పిపిఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ 5.19 విద్యుత్ కొనుగోళ్లను 4.92కు తగ్గించామని గుర్తు చేశారు. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చిందని అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించామన్నారు. ఈ యేడాది విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

**గతంలో జరిగిన పొరపాట్లకు చెక్ పెట్టాలి**

రెవెన్యూ రికార్డులు ట్యాంపర్ చేయలేని విధంగా నూతన వ్యవస్థ తీసుకొస్తున్నామన్నారు. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేసి నిధులు మళ్లించటం వల్ల కేంద్రం కూడా కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా నూరు శాతం సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఎపి అడుగులువేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయన్నారు. గత పాలకులు రాష్ట్ర బ్రాండ్ పడిపోయేలా చేసి 13 శాతం వరకు ఎక్కువ వడ్డీలకు అప్పులు చేశారన్నారు. చాలా విభాగాలు నిధులు ఎలా ఖర్చు చేశాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలపై విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలు అనర్హులను తొలగించి అర్హులకు ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎక్కువగా ఉంటే సంబంధిత శాఖ సరిగ్గా పనిచేయనట్టే అన్నారు. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున వస్తున్న గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారని అభినందించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్ష చేసుకుందామన్నారు. వేసవిలో తాగునీరు, నీటి సరఫరా విషయంలో ఇప్పటి నుంచే ప్రభుత్వ శాఖలు సిద్ధం కావాలని తెలిపారు.

# ఉద్యోగులు కలిసి రావాలి

>> తున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. పంచాయతీరాజ్

**ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సిఎం పవన్**

పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు. గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్అన్నారు. పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నాతండ్రి ప్రభుత్వోద్యోగేనని, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామని స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలుచేశాం.. మరిన్ని అమలు చేయబోతున్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలిపారు.

# నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసు వ్యవహారంలో గోవా వ్యాపారి బాలాజీకే అధిక చెల్లింపులు జరిగినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో నివేదికలో స్పష్టం చేసింది.. నకిలీ మద్యం తయారీకి స్పిరిట్ సరఫరాదారు అతనేనని అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల అకౌంట్లో భారీగా లావాదేవీలు జరిగినట్లు అధికారుల స్పష్టం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవ హారంలో సహ నిందితుల మధ్య పెద్దఎత్తున నగదు లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఒకరి నుంచి మరొకరికి బ్యాంకు అకౌంట్లు, యూపీఐ ఐడీలద్వారా నగదుబదిలీ అయినట్లు సిట్, ఎక్సైజ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. నిందితులకు సంబంధించిన కొన్నేళ్ల బ్యాంకు స్టేట్‌మెంట్లను అధికారులు వడపోశారు. నకిలీ మద్యం తయారీకి ముడి సరకు, ఇతర వస్తువుల కోసం వీరు అధిక మొత్తం వెచ్చించినట్లు వెల్లడైంది. గోవాలో పరిచయమైన బాలాజీద్వారా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు కొనుగోలు చేసినట్లు సిట్, ఎక్సైజ్ దర్యాప్తులో తేలింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లాలోని నకిలీ మద్యం తయారీ కేంద్రాలకు బాలాజీ స్వయంగా వచ్చి స్పిరిట్, నీటిని 1:1/4 నిష్పత్తిలో కలిపేవాడని అధికారులు గుర్తించారు. తొలుత 2023 మార్చిలో ఇబ్రహీంపట్నంలో 1,200 లీటర్ల మేర నకిలీ మద్యం తయారు చేసినట్లు నిర్ధారించారు. సీసాల్లోకి నింపి కేరళ మాల్ట్ విస్కీ, మంజీరా విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, రాయల్ ల్యాన్సర్, ట్రాపికానా, ఆంధ్రా గోల్డ్, క్లాసిక్ బ్లూ విస్కీ వంటి బ్రాండ్ల పేర్లతో లేబుళ్లు అతికించి, విక్రయాలు సాగించాడు. లీటరుకు రూ.350 నుంచి రూ.450 చొప్పున బాలాజీ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అడ్వాన్స్ కింద జనార్దన్‌రావు రూ.20 లక్షలు చెల్లించినట్లు బాలాజీతో పాటు అతని కుమారుడు సుదర్శన్‌కు దాదాపు రూ.2.50 కోట్ల వరకు ముట్టినట్లు తేలింది. ఈ మొత్తాన్ని పలుమార్లు ములకలచెరువులో అందజేసినట్లు అధికారులు గుర్తించారు. అద్దేపల్లి సోదరులకు చెందిన ఏఎన్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు బదిలీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

# సాస్కీ కింద ఐదేళ్లలో ఎపికి రూ.19వేల కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** మూలధన వ్యయం కోసం వడ్డీ లేని రుణాలను సాస్కీ (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)కింద ఆంధ్రప్రదేశ్‌కు గత ఐదేళ్ళలో రూ.19,287 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ కార్యాలయం ఓ ప్రకటనలో వివరించింది 2020-21లో రూ.688 కోట్లు,2021-22లో రూ.501 కోట్లు, 2022-23లో రూ.6,105 కోట్లు, 2023-24లో రూ.688 కోట్లు, 2021-22లో రూ.501 కోట్లు,2022-23లో రూ.6,105 కోట్లు,2023-24లో రూ.4090 కోట్లు 2024-25లో రూ.7,901 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు చేపట్టినట్లు వివరించారు.ఇక నెల్లూరు జిల్లాలోని నెల్లూరు,శ్రీసిటీలలో 100 పడకల సామర్థ్యంతో రెండు ఇఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే తెలిపారు.

# కొనుగోళ్లు సంతృప్తి కరం

>> వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సిసిఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సిఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సిఎం సూచించారు.

# మరింత దర్యాప్తు

>> కేసులో ఎస్వీఆర్ నమోదుచేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిఐడి, ఎసిబికి హైకోర్టు ధర్మాసనం వెసలుబాటు కల్పించింది. ఇప్పటికే సిఐడి అధికారులు 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ అమెరికన్ డాలర్ల చోరీకి సంబంధించి 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలు సేకరించిన విషయంవిదితమే. 156 పేజీలనివేదికలను హైకోర్టుకు అందజేసింది. ఇటీవల నాలుగురోజులక్రిందట నిందితుడు రవికుమార్ పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను విడుదల చేశాడు. మహాపాపం, క్షమించరాని పెద్దతప్పు చేశానని, అందుకే తనకు సంబంధించినఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసిచ్చానని వెల్లడించడం కూడా కొంతట్విస్ట్‌నెలకొంది. ఇప్పుడు మరింతలోతుగా అతని ఆస్తులపై దర్యాప్తు చేయనుం డటంతో దాగిన అసలు విషయాలు ఏంటనేది నిగ్గుతేల్చనున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**పూర్వ ఎవిఎస్‌ఒ మృతి వివరాలు సీల్డ్‌కవర్‌లో:**

2023 ఏప్రిల్‌లో తిరుమల పరకామణిలో రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పటి ఎవిఎస్‌ఒ వై.సతీశ్‌కుమార్‌కు పట్టుబడ్డాడు. దీనిపై టిటిడిపై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి కోర్టుకు నివేదించారు.అయితే చట్టప్రకారం రవికుమార్‌ను అరెస్ట్ చూపకుండా ఇద్దరు మాజీ టిటిడి అధికారులు చూశారనేది గుప్పుమంది. లోక్‌అదాలత్‌తో రాజీచేయడం వెనుక పెద్దమొత్తంలో లబ్ధిపొందారనేది కూడా ప్రధాన ఆరోపణ.

ఇదే కేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం కూడా జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారని, అతనికి ఆస్తుల వివరాలపై మరింతగా దర్యాప్తుచేయాలని తాజాగా హైకోర్టు సిఐడి,ఎసిబిని ఆదేశించడంతో, నిందితుడుకు సంబంధించి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి, విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి మరింత లోతుగా విచారణ చేయనుంది.

ఈ వివరాలను ఐటి,ఇడికి అందజేస్తే తదుపరి జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠగా మారింది. పూర్వ ఎవిఎస్‌ఒ సతీశ్‌కుమార్ గుంతకల్లునుండి రైల్లో ప్రయాణిస్తూ తాడిపత్రి వద్ద అనుమానాస్పదంగా మృతిచెందిన కేసులో పోస్టుమార్టమ్ సర్టిఫికేట్ వివరాలను సీల్డుకవర్‌లో రిజిస్ట్రార్ జ్యూడీషియల్‌కు అందజేయాలని సిఐడిని ఆదేశించింది.

# వేదాశీర్వచనం శాలువాల్లోనూ కుంభకోణమే

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు వచ్చే వివిఐపిలు, విఐపిలకు ఆలయ మర్యాదలతో సత్కరించేందుకు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం పొందే భక్తులకు అందజేసే పట్టుశాలువాలు (శేషవస్త్రం)టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందనేది టిటిడి బోర్డు ఇటీవల వెల్లడించింది. పట్టుశాలువాలు సరఫరా చేయాల్సిన టెండరుదారులు ఆస్థానంలో పాలిస్టర్ శాలువాలు సరఫరా చేసినట్లు, పైగా ధర కూడా విపరీతంగా కోట్‌చేసి మూడింతలు అధికంగా టిటిడి సొమ్మును చేజిక్కించుకున్నారనేది ఇప్పుడు విజిలెన్స్అధికారులు తేల్చిన విషయం. ఈ అవినీతి అక్రమాల వ్యవహారంపై గతనెలలోనే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు విచారణకు ఎసిబికి అప్పగించాలని తీర్మానించారు. ఎసిబితో విచారణ చేయాలని అధికారులకు ఆదేశించింది. ఇప్పుడు ఈనెల 16వతేదీ టిటిడి బోర్డు సమావేశం కానున్న నేపథ్యంలో బుధవారం ఈ అవినీతి విషయంపై డిసిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి వచ్చింది. పట్టుతో నేసిన శాలువాలు (శేషవస్త్రం దుప్పటి) టిటిడికి అందజేయాల్సిన టెండర్‌దారులు పాలిస్టర్‌శాలువాలు సరఫరాచేసి భారీ మొత్తం తీసుకున్నారనేది గుప్పుమన్న ఆరోపణలు. ఈ వ్యవహారంలో గత పదేళ్లుగా నాసిరకం శాలువాలు సరఫరాపై ఆరోపణలు వెల్లువెత్తాయి. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేసి నివేదికలు ఇచ్చారు. మార్కెట్లో మేలురకం శాలువాలు 300 రూపాయల నుండి 400రూపాయల వరకు ధర పలుకుతుంది. అయితే గతంలో ఒక్కోశాలువాకు 1,389రూపాయలు టెండర్‌దాఖలుచేసి ఓ ప్రైవేట్ సంస్థ దక్కించుకుని నకిలీవి సరఫరా చేసిందని తేలింది. కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసేదాతలు, విఐపిలు, ఆర్జితసేవల్లో వేదాశీర్వచనం ఉంటే భక్తులకు దేవదేవుని దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించి, పట్టుశేషవస్త్రంతో సత్కరిస్తారు. ఇందుకు టిటిడి 3వేల రూపాయలు వేదాశీర్వచనం టిక్కెట్ వసూలుచేస్తుంది. ఏటా కోట్లరూపాయలు వ్యయంతో పట్టుశాలువాలు కొనుగోలు చేస్తుంది. గతంలో నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ 2015నుండి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తోంది. స్వచ్ఛమైన పట్టుశాలువాలు నిబంధనల మేరకు ఓంనమో వేంకటేశాయ నామంతో శంఖుచక్రం తిరునామం ఉండాలి. అయితే గత ఆరేడుసంవత్సరాలుగా సరఫరాఅయిన పట్టుశాలువాలు నకిలీవని, పాలిస్టర్‌గా ఇటీవల విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీనిధర 400 రూపాయలు విలువ చేస్తే టెండర్‌దారుడు మూడురెట్లు అధికంగా ధర కోట్‌చేసి టిటిడికి సరఫరాచేసి మోసానికి పాల్పడినట్లు టిటిడి అధికారులు గుర్తించారు. ఈశాలువాలను బెంగుళూరు, ధర్మవరంలోని సిల్క్‌బోర్డు పరిశోధనశాలలకు పంపించి తనిఖీ చేయించగా పాలిస్టర్‌వేనని నివేదికలు రావడంతో ఇప్పుడు అవినీతిపై ఎసిబితో విచారణ జరిపించేందుకు సిద్ధమయ్యారు. 16వతేదీ జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించే అవకాశం కనిపిస్తోంది.

## వారం - వర్జ్యం

11-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
సప్తమి మ.2.02
పూర్వఫల్గుణి రా.3.57,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.43-1.26
దు.ఉ.10.10-10.55, 2) మ.2.38-3.23
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఇచ్చిన ఋణాలను తిరిగి వసూలు అవ్వటం కష్టమవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:**మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా ఉంటాయి. వస్త్ర లాభం.

**కర్కాటకం:**మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:**శత్రువుల మూలకముగా కొంత మానసిక ఆందోళనకు గురిఅవుతారు. వాహనయోగం. మిత్రులను కలుస్తారు.

**కన్య :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోండి. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**తుల :** అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుటవలన అసూయ పెరుగుతుంది.

**వృశ్చికం:** కొన్ని త్యాగముల కొరకు నిర్బంధములను అతిక్రమించ వలసి వస్తుంది. ప్రమోషన్లకు అవకాశం వుంది.

**ధనుస్సు:** సహోదర, సహోదరీ వర్గయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు.

**మకరం:**స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. విక్రయ ప్రదర్శనలు కలిసివస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:**విద్యా సారస్వత, రాజకీయ రంగాలలో కొన్ని వివాదాలు రావచ్చు. వ్యాపార ప్రకటనలు ఆకర్షిస్తాయి.

**మీనం :** రహస్యవిరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం వస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యునెస్కో వారసత్వ జాబితాలోకి 'దీపావళి'

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో స్పందిస్తూ భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోడీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బాయోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

# అట్టుడికిన లోక్‌సభ

>> తీసుకున్నారని, ఈసీ నియామకాలు,నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపించాయని పారదర్శక సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ప్రశ్నించారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని హైడ్రోజన్ బాంబుగా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడు ఓటు చోర్ గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలే అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పనిచేసే సంస్థ కాదని షా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటులోచర్చించాల్సి ఉండగా విపక్షాలు కేవలం సర్‌పైనే దృష్టిపెట్టాయని ఎద్దేవాచేసారు. గడచిన నాలుగునెలలు సర్‌పై అబద్దాలు వల్లెవేస్తూ ప్రజలను తప్పుదారిపట్టిస్తున్నాయన్నారు.

# రెవెన్యూ డివిజన్ యధాతథం

>> కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

11-12Pg3exHMNWJQECRL.qxdO/P:11-12Pg3exHMNWJQECRL.qxd 1/1/02 7:25 AM Page 1



# ఎపికి చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్షి ్మ 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

# అంధబాలుడు 220కిలో మీటర్ల స్కేటింగ్

న- గిన్నెస్‌బుక్ రికార్డు కోసం పరుగులు

న- 20వేలు నగదు బహుమతి ఇస్తూ సత్కరించిన



**శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని ఏర్పేడు మండలం కందాడకు చెందిన హార్షవర్ధన్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించటానికి, గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించుటకు ప్రయత్నం ప్రారంభించారు. అంధ బాలుడు సుమారు 220 కిలో మీటర్ల దూరం జాతీయ రహదారిపై స్కేటింగ్ చేయటం ను అభినందిస్తూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.20వేలు నగదు బహుమతి అందిస్తూ అభినందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం లోని ఓ మారుమూల గ్రామం కందాడ.ఈ గ్రామానికి చెందిన హార్షవర్ధన్ తల్లి దండ్రులు సామాన్య కుటుంబీకులు వారి కుమారుడు హార్షవర్ధన్ అంధబాలుడు.పుట్టుకతోనే అంధత్వం వచ్చింది. పదేళ్ళ హార్షవర్ధన్ స్కేటింగ్‌లో రాణించారు. హార్షవర్ధన్ ఉత్తర ఆంధ్ర-కర్నాటకలోని సంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు సుమారు 220 కిలో మీటర్ల ప్రయాణం లక్ష్యంగా సాగారు. బాలుని వెంట అంబులెన్స్,పోలీసు సిబ్బంది వెంటరాగా ఎలాంటి ఒడుదుదుకులు లేకుండా ఆ చిన్నారి ప్రయాణం సాగింది. మారుమూల గ్రామంలో జన్మించిన అంధబాలుడు పట్టుదల ఉంటే సాధించలేదనిది ఏదీ లేదని తన మనో నేత్ర బలంతో లక్ష్యసాధన సాగించారు.


ఆతని ప్రయాణం శ్రీకాళహస్తికి చేరుకోగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలకారు. ఓ అంధబాలుని సాహసాన్ని ప్రశం సించారు. అంతేకాక తన నియోజకవర్గంలో ఓ అంధబాలుడు ఇంతటి సాహసం చేయటం తనకు గర్వకారణమని అభినందించారు.చిన్నారి ప్రతిభను యువ విద్యాశాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళి ఆదుకొనుటకు ప్రయత్నిస్తానని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులందరికి తాము రక్షణగా ఉంటామన్నారు.,ఈ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన పరిష్కారం చేస్తామన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం: సీఎం చంద్రబాబు



అప్పులు రీషెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది

యేడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది

కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి యూసీలు ఇవ్వండి..

**విజయవాడ డిసెంబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిరక్ష ్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్ల వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్‌ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్ కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల డ్రగ్స్ కార్యాలయాలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ,డ్రగ్స్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 11 కొత్త డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన కార్యాలయాలను మంగళగిరి ఏపీఐఐసీ ప్రాంగణం వేదికగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక భవనాలను నిర్మించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యత లేని,కల్తీ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈ కొత్త కార్యాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం'ఈగల్' వంటి ప్రత్యేక బలగాలు ఏర్పాటు కాగా,డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల విస్తరణ ద్వారా ఔషధ రంగంలో పర్యవేక్షణ మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ...ఇప్పటి వరకు అద్దె గదుల్లో డ్రగ్స్ కార్యాలయాలు ఉండేవి. ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4వేల డ్రగ్ శాంపిల్స్ సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ల్యాబుల ఏర్పాటుతో ఏటా 3వేల శాంపిల్స్ అదనంగా సేకరణ జరుగుతుందన్నారు. లక్ష్యానికి ఇంకా 9వేల శాంపిల్స్ పరీక్షలు చేయవచ్చని తెలియచేశారు. కల్తీ మందులు, కాలం చెల్లిన మందులు,నిరోధానికి ఔషధ ప్రయోగశాలలు ఉపయోగపడతా యన్నారు. కల్తీ,నాణ్యతలేని మందులు చలామణిలో ఉండరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉందని,రెగ్యులర్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా కాకుండా వేగంగా భర్తీ చేయడానికి మెడికల్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు.కేంద్రప్రభుత్వం 20 వేల జన ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాలం చెల్లిన మందులు,నిషేధిత మందులు మార్కెట్ లోకి వస్తున్నాయన్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 152 మందుల దుకాణాలను ఇటీవల తనిఖీలు చేస్తే 148 దుకాణాలకు సరైన అనుమతులు లేవని వెల్లడించారు. భవిష్యత్తులో అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అవినీతి,అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రాథమిక భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి ఒక జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని ప్రకటించారు.ఈ 11 నూతన కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తన పరిధిని విస్తరించుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. తనిఖీలను వేగవంతం చేయడం,ఔషధ లైసెన్సుల జారీ,రెనువల్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా,వికేంద్రీకృతం చేయడానికి అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫార్మసీలు, ఔషధ తయారీ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ కార్యాలయాలు స్థానిక స్థాయిలో కీలక కేంద్రాలుగా పని చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కల్తీ ఔషధాల బెడదను నివారించడంలో లైసెన్స్ లేని మందుల అమ్మకాలను అరికట్టడంలో ఇవి క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యాలయాల ద్వారా మందుల నాణ్యత పరీక్షల కోసం నమూనాలు సేకరించడం, వాటి విశ్లేషణలు వేగవంతం చేయడం వంటి పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుంది.



# గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరిస్తాం :మంత్రి నిమ్మల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షి ంచారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడం తో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహమూర్తి పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుంది : డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అన్ని మతాలకూ ఒకేలా వర్తిస్తుందని, ధర్మం , రాజ్యాంగం ఒకే దిశలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా, హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెజారిటీ పేరిట హిందువులు వివక్షకు గురవుతున్నారని అన్నారు. హిందువులు మెజారిటీ అనేది ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా వారు విడిపోయి ఉన్నారు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ రక్షణ దేశంలోని ప్రతి హిందువుని బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయంలో దీపావళి దీపోత్సవ కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టులో విజయం సాధించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. హిందువులు తమ విశ్వాసాలు, ఆచారాలు పాటించడానికి కోర్టులు వెళ్లాల్సి పడటం దుర్భరం అన్నారు. సనాతన ధర్మ రక్ష బోర్డు ఏర్పాటును ఆయన ప్రతిపాదించారు. భక్తులు తమ ఆలయాలు, మతపరమైన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించుకునేలా ఈ బోర్డు ఏర్పడాలి. కోర్టు విజయాలతో సరిపోదు, ఆచారాలు కాపాడాలి అని తెలిపారు.

# కూటమి పాలనలో ఎన్నో విజయాలు సాధించాం

### రూ. 1.54 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు,ముసునూరు,ప్రభాత వార్త:** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి, సి, రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , మరియు గుల్లపూడి గ్రామంలో సి, సి, రోడ్లు, శంకుస్థాపన చేసి విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. సుమారు.43.లక్షల తో సి, సి రోడ్లు శంకుస్థాపన మరియు యాదవులు కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షల తో శంకుస్థాపన గుళ్లపాడు గ్రామములో జల్జీవన్ మిషన్ రూ.59లక్షల సుమారు, ,రూ.32లక్షల.సి, సి, రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజల తో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు



చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ.20 వేలు,రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకవలు తెలియజేయడం. పింఛన్లు రూ.4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు.వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసెంట్లకు రూ.15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ.10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు.7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు.3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం.

# గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని క్రియాశీలకమయ్యారు,. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. తాము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి శ్రీకాంత్ అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో విజయవాడ పటమట పోలీసులు ఏపీ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి వై.శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. శ్రీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కోడాలి పిచ్చేశ్వరరావు(కెపి) చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యను తీసుకున్నారు. కబడ్డీలో రాణించాలనితమ ఆశలపై వై.శ్రీకాంత్ నీళ్ళు చల్లారని జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారులు ఇటీవల ఆరోపించారు. గత మూడేళ్ళుగా ఎంత మంది అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదని అన్నారు. శ్రీకాంత్‌కు మున్సిపల్ కమీషనర్,శాప్ ఉన్నతాధికారులు,నగర పోలీసు అధికారులు,ఓ ఎంఎల్‌సి అండదండలు ఉన్నట్లు వారు ఇటీవల ఆరోపించారు. ఈ మేరకు గత నెల వారు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిరసనకు దిగారు. కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పనిచేసిన శ్రీకాంత్ అవినీతితో పాటు అసోసియేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని వారు ఆరోపణలు గుప్పించారు. అతడిని అసోసియేషన్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మాజీ కార్యదర్శి కబడ్డీ సంఘం కేపీ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు : రాష్ట్ర ఆరోగ్యశాఖ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోజురోజుకూ స్క్రబ్ కేసులు,వాటి వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 1566 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రతి సంవత్సరం శీతాకాంలో ఈ బాక్టీరియా వసుందని,ఇది వెంటనే ప్రాణాంతకం కాదని, స్కబ్ టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనిపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించామని, బాక్టీరియా వల్లే మరణాలు సంభవిస్తున్నాయనేందుకు ప్రూఫ్ లేదని తెలిపింది. ఈ మరణాలకు అనేక కారణాలున్నాయని తెలిపింది. ఎవరైనా రే జ్వరం వస్తే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళాలని,పేడ పురుగు వల్ల ఈ వైరస్ వస్తున్నందువల్ల.గ్రామాల్లో ప్రజలు .జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డాక్టర్‌లు సూచించిన యాంటీ బయాటిక్స్ వాడాలని తెలిపింది. కాగా...గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైపస్ లక్షణాలతో నలుగురు చనిపోయినట్లు ఆస్పత్రి సూపరిండెంటెంట్ తెలిపారు.

మహాత్మా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ
(పార్లమెంట్ యొక్క ఒకచట్టంచే స్థాపించబడిన కేంద్రీయ విశ్వవిద్యాలయం)
మోతీహారి, ఈస్ట్ చంపారాన్, బీహార్-845401
Website: www.mgcub.ac.in | Email: osdadmin@mgcub.ac.in
Ph.D. ప్రవేశం (2025-26) కొరకు ప్రకటన
Ph.D. ప్రోగ్రామ్‌ల కొరకు (విద్యా సంవత్సరం 2025-26) SAMARTH పోర్టల్: https://mgcubadm.samarth.edu.in ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.
అర్హత, ప్రోగ్రాం వివరాలు మరియు మార్గదర్శకాల కొరకు www.mgcub.ac.in వీక్షించండి.
ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది: 26వ డిసెంబర్ 2025 (శుక్రవారం)
CBC 21336/12/0002/2526

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కథరింగ్

# కొత్త దార్శనిక మార్గం

చిన్న అడుగులే భారీ లక్ష్యాల సాధనకు తోడ్పాటునందిస్తాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ చెప్పిన భాష్యం నూటికి నూరు పాళ్లు నిజం. గమ్యం లేకుండా గమనం ఉండదు.అందుకే తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు వచ్చి దీవించి వెళ్లారు.భాగస్వాములవ్వాలని ఆశించారు. నోబెల్ గ్రహీతలు సైతం వారికున్న విశేషానుభవం, విశ్లేషణ సామర్థ్యంతో తెలంగాణ సదస్సు ముందుంచిన భవిష్యత్ ప్రణాళికలను, ఆర్థిక ప్రగతి పరిణామాలను క్రోడీకరించారు. తెలంగాణ వెలిగిపోవడం ఖాయమనే నమ్మకాన్ని వెలిబుచ్చి వెళ్లారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం వేసే ప్రతి అడుగూ, చేసే ఆలోచనలు 'రేపటి తెలంగాణ' కోసమేనని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేయడాన్ని బట్టి తెలంగాణ నేటి గమనం- రేపటి గమ్యం స్థానంపై స్పష్టమైన అవగాహనలోనే ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు ద్యోతకమవుతోంది. బుడిబుడి అడుగులు లేకుండానే అమాంతం అభివృద్ధిని 'ఫ్యూచర్ సిటీ' వైపు నుంచే కేంద్రీకృతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనను ఎంతో మంది ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధిని, పారిశ్రామిక ప్రగతిని కాంక్షిస్తూ బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ శుభాకాంక్షలు అందజేశారు. సమ్మిట్‌లో ఆర్థిక, సమ్మిళిత, సుస్థిరవృద్ధి దిశగా ముందడుగు వేసే, భావితరాల కోసం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత సమ్మిట్‌కు హాజరైన ఆహూతులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలు దార్శనిక పత్రంలోని అంశాలపై చర్చించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' నినాదంతో విడుదల చేసిన పత్రంలో వాంఛించినట్లే తెలంగాణలో 5.75 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు.ఆశించిన మేరకు పరిశ్రమల స్థాపన జరిగితే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇదొక తెలంగాణ ప్రాంత ఆశయాల వేదికగా పలువురు పేర్కొన్నారు.వచ్చేఏళ్లలో ఒక ట్రిలియన్, 22 ఏళ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లయిన నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రముఖుల ప్రసంగాలు హైదరాబాద్‌ను శీఘ్రగతిన మరోస్థాయికి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలతో అక్కడి పరిశ్రమలు తరలిపోతున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిన మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ప్రొ.అరవింద్ సుబ్రహ్మణ్యం వాటన్నిటికీ హైదరాబాద్‌లో మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఆకాంక్షలు ఏ స్థాయిలో ఉన్నా ఆచరణలో సమర్థవంతంగా పనిచేస్తే సాధన తేలికేనని పలువురు అభిప్రాయపడ్డారు. సదస్సు తొలిరోజు 2 లక్షల 43 వేల కోట్ల మేరకు, రెండో రోజున మరింత ఆశాజనకంగా 3 లక్షల 32వేలకోట్ల పెట్టుబడులు సాధించడంలో ప్రభుత్వ ప్రణాళిక విజయవంతమైనట్లే. పెట్టుకున్న లక్ష్యాలు ఆచరణలో కష్టతరమైనప్పటికీ అసాధ్యమేమీ కాదంటూనే తెలంగాణ అన్‌స్టాపబుల్ కాదు అన్‌బీటబుల్ కూడా అని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలంగాణ అభివృద్ధిని కాంక్షించారు. రాష్ట్రంలో రూ.70వేల కోట్లతో 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యంతో డేటా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇన్‌ఫ్రాకీ పార్క్‌తో ఒప్పందం కుదిరింది. జెసికె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ రూ.9వేల కోట్ల పెట్టుబడులకు, పర్యాటక రంగంలో రూ. 7,045 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఎస్‌పి గ్రూపు మొత్తం రూ. 6750తో 1 గిగావాట్ డేటా సెంటర్‌కు పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేయగా, బయోలాజికల్‌-ఇ సంస్థ పరిశోధన అభివృద్ధి తయారీ విభాగాల్లో రూ. 3,500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసుకుంది. రూ.1100 కోట్లతో ప్రపంచంలోనే తొలి ఫ్లగ్‌ఇన్ హైబ్రిడ్ మోటార్ బైక్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఏమయితేనే హైదరాబాద్‌తో ఫ్యూచర్ సిటీ వినూత్నంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రతిపాదనలన్నీ దిగ్గజ పారిశ్రామికవేత్తల నుంచే రావడం ఒక శుభసూచికం. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాలనే ఆశయంతో రూపొందించిన దార్శనిక పత్రంలో ప్రజల ఆకాంక్షలన్నీ పొందుపరిచారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఐఎస్‌బి, నీతి ఆయోగ్ సహకారంతో మేధావులచే రూపొందించడంతో విశిష్టత పొందింది. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వైవిధ్యమైన అంశాలను క్రోడీకరించారు. చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధిలో పోటీపడనున్నట్టు అంశాలను కూడా చర్చించారు. అదే మోడల్‌లో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరం ఐటి, బయోసైన్సెస్,వంటి రంగాల్లో అగ్రస్థానాన అభివృద్ధి చెందింది. ఈ తరుణంలో వాటి అనుబంధరంగాలకు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గుర్తించింది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగ రూపుదిద్దుకునే దిశగా'వికసిత్ భారత్' లక్ష్య సాధనతో ప్రధాని నరేంద్రమోడీ ముందుకు వెళ్తుండగా అందులో వచ్చే పదోవంతు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడే దార్శనిక పత్రాన్ని ప్రతిపాదించడం తెలంగాణ పాలకుల విజన్‌ను తెలియచేస్తోంది. తెలంగాణ ఆత్మ విశ్వాసాన్ని ఈ సమ్మిట్ ప్రతిబింబింప చేసింది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోలేనంత వరకు విజయం సాధించలేడు.



ఎమర్సన్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

# ప్రజావాక్కు



## ప్రకృతి విపత్తులు

**భూవాతావరణంలో** వస్తున్నవేగవంతమైన మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు ఇప్పుడు అరుదైన ఘటనలు కాక, తరచూపునరావృతమయ్యే సాధారణ పరిణామాల్లా మారుతున్నాయి. అతి భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి భవిష్యత్తుకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది దక్షిణాసియాలో (థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక) అసాధారణ వర్షాలు,తుఫాన్ల కారణంగా వెయ్యికి పైగా ప్రాణ నష్టం, వేలాది కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది. ఈ విపత్తులు ప్రకృతి ఉగ్రరూపం కాదని,మనం ప్రకృతితో వ్యవహరిస్తున్న తీరుకు ప్రతిఫలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ప్రాణ నష్టం కొంతవరకు అదుపులోఉన్నా,వేలాది హెక్టార్ల పంట నష్టం దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరీక్షల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సి) పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రతీ పరీక్షమధ్య మూడు రోజుల విరామం ఇవ్వడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత శ్లాఘనీయమైన నిర్ణయం. సాధారణంగా 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ. ఈ నేపథ్యంలో ఒకదాని తరువాత ఒకటి పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతారు. ఈసారి ప్రభుత్వం ఇచ్చిన విరామం వల్ల పాఠ్యాంశాలను సమగ్రంగా పునశ్చరణ చేసుకునే అవకాశమూ, ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యే అవకాశం కూడాలభిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## హక్కులను హరించవద్దు

**నాలుగు** కార్మిక కోడులను కార్మికసంఘాలు వ్యతిరేకించినను నోటిపై చేయడం వలన అవి 21 నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చాయి.ఈ కోడ్ వలన ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ప్రోత్సహిస్తుంది. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వారికి కూడా ప్రయోజనాలు లభిస్తాయని ఇది పేర్కొంటున్నప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదనే సత్యాన్ని ఇది దాచిపెడుతుంది.

- ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## వందేమాతరంపై చర్చ గరంగరం

**వందేమాతరం** గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలనకి వ్యతిరేకంగా దేశాన్ని ఏకంచేసి నడిపించిన ఆ గీతం,స్వాతంత్ర్య పోరాటానికిముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉర్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్‌లో అన్నిపక్షాల్ని ఏకంచేయడంలో మాత్రం విఫలమైంది.యధావిధిగా రాజకీయలబ్ధికోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి.ఆ గీతంపైవివాదాలు పాతవేఅయినా, నేడు వివాదాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలంలో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగాచర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరువర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడుకొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## మంచివారిని చెడ్డవారిగా చూపొద్దు

**వంద సంవత్సరాల** క్రితం బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుండి ఆవిర్భవించిన వందేమాతరం గీతంభారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్వేగంతో ఆనాటి రథసారథులు ఆలాపించి నడిపించి అనేక ప్రాణత్యాగాలు చేసిఎట్టకేలకు బ్రిటిష్‌వారి సంకెళ్ల నుంచి విముక్తి పొందడం జరిగింది. భారత ప్రథమ ప్రధాని ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడైన జవహర్ లాల్ నెహ్రూ కొన్ని అనివార్య కారణాల వల్ల వందేమాతరం గీతం నుంచి కొన్నీ లైన్లు సెక్యులరిజమ్‌ను దృష్టిలోఉంచుకొని తీసివేయవలసి వచ్చింది. ఆనాటి మంచివారిని ఇప్పుడుచెడ్డవారిగా చూడడం మంచి పద్ధతి కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## భూకబ్జాలను అరికట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఇండ్ల స్థలాలలోబీసీ సామాజిక వర్గానికి చెందిన వారు నిబంధనలకు వ్యతిరేకంగా కొనుగోలు అమ్మకాలు చేసి ఇతరుల ఇండ్ల స్థలాలను ఆక్రమించి అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇంత పట్టాల విస్తీర్ణం. మాఫియాలు రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న వాటిని ప్రదర్శించారు. చాలా కాలనీలలో భూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరే రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తున్న ట్రంప్

***సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసం లేకపోవడం ప్రపంచాన్ని వెనక్కి నడిపిస్తోంది. ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవిచూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన, అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?***

జయసూర్య

మానవాళి మనుగడకే పెను విపత్కర వైపరీత్యాలతో యావత్ప్రపంచాన్ని మృత్యుపాశావరణంగా విలయం వైపు నడిపిస్తున్న భూతాపాన్ని నియంత్రించే తక్షణ చర్యగా కర్బన ఉద్గారాలను క్షీణింప చేయాలని, ఐక్యరాజ్య సమితి హెచ్చరిస్తోంది. బొగ్గు, చమురు వంటి భూగర్భ నిక్షేపాలను, ఇంధనాలుగా మండించటం వలన కార్బన్ డై ఆక్సైడ్ తదితర ఉద్గారాల వలన భూతాపం పెరిగి, ప్రపంచ మానవాళి విధ్వంసం, మృత్యు సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. 2016 ప్యారిస్ ఒప్పందం, వాతావరణ ఉష్ణోగ్రతలు పారిశ్రామిక విప్లవం ముందు ఉన్న స్థాయి కన్నా, రెండు డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించకుండా నియంత్రించాలని, రెండు దశాబ్దాల క్రితం నుంచి పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికకు అను కూలంగా తీర్మానించింది. కాని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అంటూ కొత్త నినాదం తలకెక్కించుకుని 195 దేశాలు ఆమోదించిన ప్యారిస్ ఒప్పందానికి తూట్లు పొడిచాడు. పారిశ్రామిక యుగం ఆవిర్భావం తర్వాత, అగ్ర సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు అగ్రస్థాయిలో కర్బన కాలుష్యం సృష్టి స్తూ, పర్యావరణ విధ్వంస కారకులుగా ప్రపంచాన్ని మృత్యు సంక్షోభం వైపు నెట్టేసాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన మరు క్షణంలో అమెరికా ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలగింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపు చర్యలు తీవ్ర విఘాతం ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించింది. నిస్సిగ్గుగా అగ్ని రాజేసి, భూమిని తాపాన్ని మరింత పెంచి, అగ్నిగుండం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ కార్యాచరణ ప్రారంభించాడు. భూతాపం పెరగడం ఉత్తుత్తి భ్రమగా కొట్టిపారేసాడు. గ్లోబల్ వార్మింగ్ ఒక తమాషా అన్నాడు. 'మనకున్నది ఒక్కటే భూమి' అన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నాడు. బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు మరింతగా కొల్లగొట్టడానికి 'డ్రిల్ బేబీ డ్రిల్' డ్రిలింగ్ గాండ్రింపు మొదలెట్టాడు. ప్యారిస్ ఒప్పం దం అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దాన్ని చించిపారేయాలన్నాడు. చైనా ఎటువంటి శిక్ష లేకుండా తప్పించుకొంటుంటే అమెరికా తన పరిశ్రమలను ధ్వంసం చేసుకోలేదని ఆక్రోశం, ఆగ్రహం వెళ్లగక్కాడు. ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దేశంగా అమెరికా 2023లో రికార్డు సాధించింది. 2022లోనే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అతిపెద్ద ఎగుమతి సాధించిన, అగ్రరాజ్యంగా గుర్తింపు పొందింది. 2025లో మళ్లీ దేశాధ్యక్షుడైన ట్రంప్ 'డ్రిల్ల్ బేబీ డ్రిల్ల్' నినాద లక్ష్యం ముడిచమురు,గ్యాస్, బొగ్గు మరింతగా త్రవ్వి వెలికితీసే, భూతాపాన్ని పెంచే మానవాళి విలయానికి ప్రోత్సాహం అందిస్తోంది. వాతావరణ సమతుల్యానికి విఘాతం కలిగిస్తున్న కర్బన ఉద్గారాలను నియంత్రించడానికి ఇప్పటికే అభివృద్ధి పథంలో ఉన్న, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలకు యేటా 10వేల కోట్ల



డాలర్ల హరిత నిధి ఏర్పాటు అంశం, పారిశ్రామిక అగ్రదేశాలు కచ్చితమైన భరోసా ఇవ్వకుండా, దశాబ్దంపైగా ముఖం చాటేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2050 నాటికి అభివృద్ధి చెందిన ప్రపంచం ఫండింగ్, టెక్నాలజీ, తదితర అంశాలకు యేటా వాతారణ దుష్పరిణామాల నివారణకు 500 బిలియన్ డాలర్లు వినియోగించవలసి ఉంటుందని 2015లో స్పష్టం చేసింది. 2025 నాటికి, పర్యావరణ విధ్వంసానికి తెగబడి బొగ్గు పులుసువాయు ఉద్గారాల అగ్గిరాజేస్తున్న ట్రంప్‌బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగానికి నిస్సిగ్గుగా మళ్లీ తెరలేపాడు. పూర్వాధ్యక్షుడు ఒబామా 2014లో 26-28 శాతంకాలుష్య వాయువుల నియంత్రణకు ఉద్దేశించిన కార్యా చరణ ప్రణాళికకు ట్రంప్ రావడంతోనే మంగళం పాడాడు. భూమి సురక్షితంగా మనుగడ సాగించాలంటే, ప్రమాదకర వాయు ఉద్గారాలను కట్టడి చేయాలని ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రపంచ దేశాల సదస్సులు, శాస్త్రజ్ఞు లు ఎంత మొత్తుకొంటున్నా, ట్రంప్ పారిస్ ఒప్పందాన్ని తోసిపుచ్చడమే కాక, 2040 నాటికి అమెరికా మూడు లక్షల కోట్ల డాలర్ల దేశీయోత్పత్తిని, 65 లక్షల పారిశ్రామిక ఉద్యోగాలను, ప్రతీ కుటుంబం కనీసంగా 7000 డాలర్ల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని గత 8 సంవత్సరాలుగా బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలకు రాచబాటపరిచే అడ్డగోలు, వాదన కొనసాగిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని త్యాగాలు అమెరికానే చేయాలా అంటూ చిందులు తొక్కుతున్నాడు. 2025 నాటికి 27 లక్షల ఉద్యోగాలకు ఎసరుపెట్టే పారిస్ పర్యావరణ ఒప్పందం అమెరికా ప్రయోజనాలను దోచిపెడ్తోందని అసత్య ప్రచారంతో'అమెరికా ఫస్ట్' సంకుచిత నినాదం లేవదీసి మళ్లీ అధ్యక్షుడు కాగలిగాడు. పర్యావరణాన్ని రాజకీయ చదరంగంలో పావుగా మార్చేసిన ట్రంప్ పోకడ, అమెరికాను పెడసరపు అగ్రరాజ్యాంగా శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగానికి పాల్పడుతోంది. ఈ సంవత్సరం నవంబరు నెలాఖరులో బ్రెజిల్, బెలెమ్‌లో ముగిసిన కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్, 30వ అంతర్జాతీయ సదస్సు ప్రపంచ దేశాలకు, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం న్యాయ, ప్రణాళికా బద్ధంగా నిలుపుదల చేయాలని అడవుల నిర్మూలన అరికట్టాలని పిలుపు మళ్లీ ఇచ్చింది. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 9 ప్రకారం ఇప్పటికే అభివృద్ధి సాధించిన సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతూ బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడిన దేశాలకు, నిధులు అందించి ఆ వినియోగం క్షీణింప చేయాలి. సాంకేతికంగా అధునాతన జ్ఞానాన్ని కూడా అందించాలి. కాని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత 'భూతాపం' దుష్పరిణామాలపై అగ్రరాజ్య దేశాధ్యక్షునికి విశ్వాసంలేకపోవడం ప్రపంచాన్నివెనక్కి నడిపిస్తోంది.ఇప్పటికే పారిశ్రామిక విప్లవ శతాబ్దాల ముందు రోజులకంటే సగటున 0.8డిగ్రీల సెంటీగ్రేడ్ దాటిన గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచం వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు, కరవు కాటకాలు,అగ్ని విపత్తులతో మానవాళి మృత్యు విధ్వంసం చవి చూస్తోంది. 2030 నాటికి పూర్వ అమెరికా అధ్యక్షుడు ఒబామా కాలం నాటి లక్ష్యం ప్రకారం కర్బన కాలుష్య వాయువులను విద్యుత్ ఉత్పాదన రంగంలో 2005లోని తీవ్రతకు ఎగువగా 32 శాతం క్షీణింపచేయాలి. ప్రస్తుత ట్రంప్ అధ్యక్షతన,అమెరికా విశ్వవిలయానికి ఉర్రూతలూగే సన్నాహాలు ప్రకటిస్తోంది. 'డ్రిల్ బేబీ డ్రిల్' ట్రంప్ కట్టుకథలు ప్రపంచాన్ని ఎటు నడిపిస్తాయి?. ●

# పంచాయతీ ఎన్నికలలో ఆశ్చర్యకర వింతలు!

డా.పోలం సైదులు

పల్లెలలో డిసెంబర్ 11,14,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది. మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి. మొదటగా ఏకగ్రీవం అనేది అభివృద్ధికి సూచిక. అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృధాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది. కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవం పేరుతో కోట్లకు పడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్‌గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామిక విధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా? ఒకవేళ నిజంగానే సేవాదృక్పథం కలిగి ఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు. ముందుగానే ఒక పౌరుడిగా గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలు పొందితే వారే సర్పంచ్‌గా ఆశీర్వదిస్తారు. కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు. రిజర్వేషన్ పుణ్యమా ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలబెట్టడం, ఎప్పుడు బయటికి రాని వారుకూడా భర్త చాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడం గమనించవచ్చు. పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిల్చోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి సమీకరణాల దృష్ట్యా ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్నదమ్ములను, అన్నచెల్లెలను, అక్కచెల్లెలను, తల్లికొడుకులను, తల్లికూతురులను, అత్తకోడళ్లను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పులువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.




సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తేఈసారి ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత, విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు.ఇంకా కొన్నిచోట్ల గొడవలు,హత్యలు, ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు. కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో రాజకీయా పార్టీల మేనిఫెస్టో సామాజిక మాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో హామీలతో కూడిన మేనిఫెస్టో, ప్రచార కార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా సామాజిక మాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే కూతురు పుడితే పదివేలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు, అమ్మాయిల పెళ్ళిలకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు, ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్, వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామ ప్రజలకివ్వడం కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టేవీడియోలు వివిధ సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడం ఒక్కెత్తయితే వివిధ నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలకు రవాణా ఛార్జీల్లతో పాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలు పరచడం. ఎన్నికల వరకు యువత సాయంత్రం అయిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు. ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇక గ్రామంలో ఎన్నికలవరకు మద్యం ఏరులై పారనుంది. ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు, డబ్బు లు) ఆశజూపి, ఓటును లాకెళ్లాలని చూస్తుంటారు. ఒక్క సారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి, అభివృద్ధిని నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్రత్త. ●

# పిల్లల జీవన ప్రమాణం పెంపునకు యునిసెఫ్ కృషి



రామ కిష్టయ్య సంగన భట్ల

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్యరాజ్యసమితి సంబంధితఅంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ, అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రయోజనకర కార్యక్రమాలను చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించింది. పర్యావరణ పారిశుధ్యం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయ పడింది. ప్రజలను వారి ఉపయోగం అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలను అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, 'దేశం విధానం' అని పిలువబడే ఈ విధా




నం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతిక విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలలో సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీలతో మద్దతును పొందగలిగింది. యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలుసాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది. కోట్లాది మంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు,మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ప్రీ వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బం దికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం,వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్‌కథలో ఒకటి ఉన్నాయి. 2019లో,యుని సెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాములతోపాటు, ఇంటర్ గవర్న మెంటల్ సంస్థలు, అంతర్ సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్ 19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించబడింది.ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడాని కి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువతులు లబ్ధిదారులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

10-12Pg5.qxd:10-12Pg5.qxd 1/1/02 6:18 AM Page 1



# ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




## డిజిసిఎ తీరును తప్పుబట్టిన ధర్మాసనం

## తక్షణపరిహారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డిజిసిఎ తీరును తప్పుబట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాదివిమానాలరద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టుపేర్కొంది. టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దు కావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడదని పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తంచేసింది. నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డిజిసిఎ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావితమైన ప్రయాణికు లందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. డిజిసిఎ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీచేశారని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందనితెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణంగా పరిస్థితి తలెత్తలేదని చాలా కారణాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 5న సంక్షోభం సాంకేతిక లోపంతో సహా అనేక కారణాలతో ఈ పరిస్థితి ఎదురైందనిచెప్పగా, ప్రస్తుతం 90శాతం సామర్థ్యంతో విమానాలు నడుస్తున్నాయని సేథీ కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతుందని, విమానాల సేవలను తిరిగి ప్రారంభం కావడం సంతోషమేనన్న కోర్టు వారం పాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణీకుల గురించి ఆలోచించాలని పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తాము ఇంకా ఆదేశాలు గురించి ప్రస్తావించలేదని కానీ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించింది.



# అమెరికన్ల ఓట్లకోసం రూటుమార్చిన ట్రంప్!

**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** అంతర్జాతీయంగా తీవ్రమైన టారిఫ్‌యుద్ధాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు సొంత దేశ ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. అమెరికాలో అధిక ధరలు, పెరుగుతున్న జీవన వ్యయం ఓటర్లను తీవ్రంగా వేధిస్తుండటంతో, ఆయన తన వ్యూహాన్ని మార్చుకున్నారు. మంగళవారం కీలకమైన స్వింగ్ స్టేట్ అయిన పెన్సిల్వేనియాలో తక్కువ ధరలు, ఎక్కువ జీతాలు అనే నినాదంతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ ధరల తగ్గింపుపై కొత్త హామీలు ఇవ్వకుండా తన హయాంలో పెట్రోల్ ధరలు తగ్గాయని, ట్రిలియన్ల కొద్దీ పెట్టుబడులు వచ్చాయని, ఉద్యోగాలు సృష్టించామని పాత విషయాలనే మళ్ళీ ప్రస్తావించారు. తన ప్రసంగంలో మాజీఅధ్యక్షుడు జో బైడెన్‌ను, డెమొక్రాట్లను తీవ్రంగా విమర్శించారు. అయితే, కొన్ని రోజుల క్రితం అందుబాటు ధరలు అనేది డెమొక్రాట్ల కుంభకోణం అని వ్యాఖ్యానించిన ట్రంప్, ఇప్పుడు అమెరికాను మళ్లీ చౌకగా మారుద్దాం అని నినదించడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీలో ఆందోళన కనిపిస్తోంది. ఇటీవలి కొన్ని ఎన్నికల్లో అఫర్డబిలిటీ నినాదంతో డెమొక్రాట్లు పుంజుకోవడం, పలు సర్వేలలో ట్రంప్ పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఈ మార్పుకు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. హౌస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, ప్రజల ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టకపోతే నష్టం తప్పదని సొంత పార్టీ నేతలే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ట్రంప్ కొన్ని కొత్త హామీలు ఇచ్చారు. టారిఫ్ డివిడెండ్ చెక్ కింద చాలామంది అమెరికన్లకు 2,000 డాలర్లు చెల్లిస్తామని, కొత్తగా పుట్టిన పిల్లల కోసం 1,000 డాలర్లతో ట్రంప్ అకౌంట్ ప్రారంభిస్తామని ప్రకటించారు. టారిఫ్ యుద్ధం వల్ల నష్టపోయిన రైతులకు 12 బిలియన్ డాలర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.



## రాహుల్‌జర్మనీ పర్యటనపై బిజెపి విమర్శలకు ప్రియాంక కౌంటర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబరు 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్న క్రమంలో బిజెపి నేతలు విమర్శల దాడి షురూచేసారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బిజెపి ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్‌ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోడీ తన సగంపనిదినాలను దేశంబయటే గుడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బిజెపి పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబరు 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశం బయటే తన సగందినాలను ప్రధాని మోడీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు.



## సౌదీని ముంచెత్తిన వరదలు జనజీవనం అస్తవ్యస్తం

**జెడ్డా, డిసెంబరు 10:** సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం అక్కడ వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ఎడారి దేశాన్ని వరదలు ముంచెత్తాయి. సౌదీలోని మదీనా, జెడ్డా, మక్కా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఈవర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. జెడ్డాలో కురిసిన కుంభవృష్టికి నగరం మొత్తం అతలాకుతలమైంది. కుండపోత వర్షాల తర్వాత నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజా రవాణానిలిచిపోయింది. దీంతో అధికారులు నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సౌదీ మీడియా నివేదించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. సౌదీలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన స్థలాలు. హజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు.

# హెచ్1బి వీసా అపాయింట్‌మెంట్ల వాయిదా!




**వాషింగ్టన్, డిసెంబరు 10:** అమెరికా వెళ్లాలనుకునే భారతీయ హెచ్1బీ వీసా దరఖాస్తుదారులకు ఊహించని అడ్డంకి ఎదురైంది. అమెరికా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సోషల్ మీడియా తనిఖీల విధానం కారణంగా, భారత్‌లో అనేక వీసా అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. ఈ మార్పులపై భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం రాత్రి దరఖాస్తుదారులకు కీలక సూచనలు జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్ తేదీ మార్చబడినట్లు మీకు ఈమెయిల్ వచ్చి ఉంటే, కొత్త తేదీలో మాత్రమే హాజరు కావాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా పాత తేదీలో ఇంటర్వ్యూ కోసం వస్తే, వారిని కాన్సులేట్‌లోకి అనుమతించబోమని హెచ్చరించింది. డిసెంబర్ మధ్య నుంచి చివరి వరకు జరగాల్సిన అనేక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాది మార్చి నెలకు మార్చబడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి అధికారులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సమీక్షించి, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని గుర్తిస్తారు. "ప్రతి వీసా మంజూరు ప్రక్రియ ఒక జాతీయ భద్రతా నిర్ణయంచి" అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై నిఘా పెరిగింది. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు ప్రాథమిక మార్గమైన ఈ వీసాపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించారు. గతంలో హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల రుసుము విధించడం, 19 దేశాల నుంచి గ్రీన్ కార్డ్ దరఖాస్తులను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

# 100 కోట్లమంది చిన్నారులపై లైంగిక వేధింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా 2023 సంవత్సరంలో 15 యేళ్ల వయసు దాటిన వంద కోట్ల మందికిపైగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక సుమారు 60 కోట్ల మంది అమ్మాయిలు తమ రహస్య భాగస్వామి చేతిలో హింసకు గురైనట్లు ద లాన్సెట్ జర్నల్ తన రిపోర్టులో వెల్లడించింది. రహస్య భాగస్వామి హింస, లైంగిక వేధింపుల కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో నమోదు అవుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యల ఆధారంగాకూడా నిర్ధారణకువచ్చారు. ఆఖండాల్లో ఎక్కువ హెచ్ఐవితో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు నమోదు అవుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. 15 యేళ్ల దాటిన మహిళలపై ఇండియాలో రహస్య భాగస్వాముల హింస సుమారు 23 శాతం ఉన్నట్లు తేల్చారు. 15 ఏళ్ల దాటిన సుమారు 30 శాతం మంది మహిళలు, 13 శాతం మంది పురుషులు తమ చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనట్లు స్టడీలో తెలిపారు. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్( జిబిడి) స్టడీ 2023 నివేదికలో ఉన్న డేటా ఆధారంగా పరిశోధకులు ఈ అంచనా వేశారు. రహస్య భాగస్వామి వల్ల కలిగిన వేధింపులతో ఎక్కువ శాతం మంది డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు గుర్తించారు. చిన్నతనంలో లైంగిక వేధింపులకు గురైనవారిలో మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నదని నివేదికలో తెలిపారు.

# తన ప్రెస్ సెక్రటరీ అందాలను ప్రశంసించిన ట్రంప్



**పెన్సిల్వేనియా, డిసెంబరు 10:** వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ అందానికి మళ్లీ ఫిదా అయ్యారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ఓ సభలో ప్రసంగిస్తూ కరోలిన్ అందాన్ని తెగ పొగిడేశారు. 79 ఏళ్ల ట్రంప్ మాట్లాడుతూ 28 ఏళ్ల కరోలిన్ పెదవుల్ని మెషీన్‌గన్‌తో పోల్చేశారు. ఆర్థిక ఎజెండా గురించి సభలో ప్రసంగిస్తూ అకస్మాత్తుగా తన స్పీచ్‌ను మార్చేశారు. ఈ సభకు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ కూడా వచ్చిందని ట్రంప్ తన అభిమానుల్ని ఉత్తేజపరిచారు. ఆ జోరులోనే కరోలిన్ అందాన్ని ఆకాశానికెత్తేశారు. మన సూపర్‌స్టార్ కూడా ఈ మీటింగ్‌కు వచ్చిందని, నిజంగా ఆమె గ్రేట్ కదా అంటూ పబ్లిక్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. గతంలోనూ కరోలిన్ అందాలను పొగిడిన ట్రంప్ ఈసారి కూడా తనదైన స్టయిల్‌లో పంచ్‌లు వేశారు. ఆమె భౌతిక అందాన్ని తెగ కీర్తించారు. టీవీ ఛానళ్లకు వెళ్లినప్పుడు కరోలిన్ తన వాదనలతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుందని, ఆమె అందమైన ముఖం, ఆమె అందమైన పెదవులు మెషీన్‌గన్‌లా ఉన్నాయని ట్రంప్ అన్నారు. కరోలిన్ నిర్భయంగా వాదిస్తుందని, ఎందుకంటే మన విధానాలను ఆమె సూటిగా చెప్పేస్తుందన్నారు. ఆగస్టులో న్యూస్‌మ్యాక్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోకూడా కరోలిన్ బ్యూటీపై టెప్టింగ్ రీతిలో ట్రంప్ మాట్లాడేశారు. అదే ఆ ముఖం.. ఆదే ఆ బ్రెయిన్ అవే ఆ పెదవులు వాటి కదలికలు అవి మెషీన్‌గన్‌లా కదులుతాయని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇంతకన్నా ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఇంకెవరికి ఉంటుందని తెలిపారు. ట్రంప్ మొదటి పాలన సమయంలో అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా 2019 నుంచి 2021 వరకు లివియట్ పనిచేశారు. న్యూహ్యాంప్‌షైర్‌కు చెందిన ఆమె రియల్ ఎస్టేట్ డెవలపర్ నికోలస్ రిక్కోను పెళ్లాడింది. ఎన్నికల్లో ఓడిన ఆమె మళ్లీ జనవరిలో వైట్‌హౌజ్‌లో ప్రెస్ కార్యదర్శిగా చేరింది.

# ఓట్ల ప్రత్యేక సవరణ జరగాల్సిందే

## మోడీ ఇవిఎంలను కాదు దేశ ప్రజల మనసులు హ్యాక్ చేసారు: ఎంపి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హ్యాక్ చేస్తోంది ఇవిఎంలను కాదు దేశ ప్రజల హృదయాలను అంటూ బిజెపి ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ లోక్‌సభలో వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆమె, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఓట్ల దొంగతనం ఆరోపణలను నిరాధారమైన ప్రచారంగా కొట్టిపారేశారు. ఈ ప్రక్రియ దేశ భద్రతకు, మహిళల ఆత్మగౌరవానికి ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా పార్లమెంటులో తన అనుభవాలు చాలా బాధ కలిగించాయని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని ప్రతిరోజూ బెదిరిస్తున్నారు, భయపెడుతున్నారు. మేమిక్కడ నేర్చుకోవడానికి, దేశానికి సేవ చేయడానికి వస్తే, వారు సభను ముందుకు సాగనివ్వడం లేదని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కంగనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాహుల్ గాంధీ ఏదో పెద్ద రహస్యం బయటపెడతారని ఆశించాను. కానీ మళ్లీ అదే విదేశీ మహిళ ఫొటోను 22 సార్లు ఓటర్ ఐడీలో వాడారంటూ పాత ఆరోపణే చేశారు. కానీ ఆ మహిళ అసలు భారత్‌కే రాలేదని స్వయంగా స్పష్టం చేసింది. ఆ మహిళకు ఈ సభ తరఫున నేను క్షమాపణ చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు తన ఫొటోలను ప్రదర్శించి తనను అవమానించారని, ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని ఆమె మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. పేపర్ బ్యాలెట్ కావాలంటున్న కాంగ్రెస్‌కు కంగనా చరిత్రను గుర్తుచేశారు. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసును గుర్తుచేసుకోవాలి. ఆ కేసులో ఇందిర అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో ఒక్క రాత్రిలో పదవిని ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు పేపర్ బ్యాలెట్ కావాలంటున్న వారు ఆ చరిత్రను మరిచిపోయినట్లున్నారని చురకలంటించారు. గాంధీ కుటుంబంపై కంగనా తన దాడిని కొనసాగించారు. ప్రియాంకా గాంధీజీ, ప్రజలు కొన్నిసార్లు ఇతరుల దయపై ఆధారపడవచ్చు. కానీ ఈ దేశ చట్టాలు రాజకీయ కుటుంబాలను కాపాడటానికి కాదు. సోనియా గాంధీకి పౌరసత్వం లేకుండానే 1983 నుంచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది రికార్డుల్లో ఉంది. ఇదేనా ప్రజాస్వామ్యమని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణను ఒక శుద్ధీకరణ ప్రక్రియగా అభివర్ణించిన కంగనా, బీహార్ ఉదాహరణను ప్రస్తావించారు. బీహార్‌లో 60 లక్షలకు పైగా వలసదారులు, అనుమానాస్పద ఓట్లను తొలగించారు. ఆ తర్వాత అక్కడ 67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరగాలని స్పష్టం చేశారు. చివరగా, ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని దేశంలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.



# కేన్సర్ చికిత్సలో సరికొత్త అద్భుతం

## వెలుగులు విరజిమ్మే గ్లోక్యాస్ 9 ప్రోటీన్ అన్వేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జన్యు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ భారత శాస్త్రవేత్తలు ఒక అద్భుత ఆవిష్కరణ చేశారు. జన్యు సవరణ జీన్ ఎడిటింగ్ చేస్తున్నప్పుడు వెలుగును విరజిమ్మే గ్లోక్యాస్9 అనే ఒక ప్రత్యేక క్రిస్పర్ ప్రోటీన్‌ను అభివృద్ధి చేశారు. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా క్రిస్పర్‌క్యాస్9 టెక్నాలజీ ద్వారా డిఎన్ఎను కత్తిరించి, సరిచేయడం సాధ్యమే. కానీ, ఈ ప్రక్రియను జీవించి ఉన్న కణాల్లో ప్రత్యక్షంగా చూడటం ఇప్పటివరకు సాధ్యపడలేదు. కణాలను నాశనం చేస్తేనే ఆ ప్రక్రియను గమనించగలిగేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు బోస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ బసుదేబ్ మాజి నేతృత్వంలోని బృందం గ్లోక్యాస్9ను రూపొందించింది. సముద్ర గర్భంలోని రొయ్యల ప్రోటీన్ల నుంచి సేకరించిన నానోలూసిఫెరేజ్ అనే ఎంజైమ్‌ను క్యాస్9తో కలపడం ద్వారా దీనిని సృష్టించారు. జన్యు సవరణ సమయంలో ఈ ప్రోటీన్ మిణుకుమిణుకుమంటూ వెలుగును వెదజల్లుతుంది. ఈ కొత్త ప్రోటీన్ సాయంతో, కణాలకు హాని కలగకుండానే జన్యు సవరణ ప్రక్రియను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, సాధారణ క్యాస్9 ఎంజైమ్‌తో పోలిస్తే గ్లోక్యాస్9 అధిక ఉష్ణోగ్రతల వద్ద కూడా స్థిరంగా పనిచేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఇది జన్యు చికిత్సల విజయవంతానికి ఎంతో కీలకం. ముఖ్యంగా సికిల్ సెల్ ఎనీమియా, కండరాల క్షీణత వంటి వ్యాధులకు కారణమైన జన్యు లోపాలను సరిచేసే హెచ్‌డిఆర్ (హోమోలజీ డైరెక్టెడ్ రిపేర్) ప్రక్రియ కచ్చితత్వాన్ని ఇది గణనీయంగా పెంచుతుంది. ఈ పరిశోధన వివరాలు ఆంగేవాంటె కెమీ ఇంటర్నేషనల్ ఎడిషన్ అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీని మొక్కలపై కూడా ప్రయోగించవచ్చని, పంటల అభివృద్ధిలో సురక్షితమైన మార్పులకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## రైలు టికెట్లు మన దేశంలోనే తక్కువ: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60 వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపి ఎంకె విష్ణుప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి ఈ సమాధానమిచ్చారు. పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి అయిదు నుంచి పదిశాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు.

## వీర్‌సావర్కర్ అవార్డు తిరస్కరించిన శశిథరూర్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వీర్ సావర్కర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తిరస్కరించారు. ఓ ఎన్జీవో సంస్థ ప్రకటించిన ఈ పురస్కారాన్ని స్వీకరించేందుకు ఆయన నిరాకరించారు. హైరేంజ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌ఆర్‌డీఎస్) అనే ఎన్జీవో వీర్ సావర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డు 2025ను ఏర్పాటు చేసింది. తొలి పురస్కారానికి థరూర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే, ఈ విషయంపై థరూర్ స్పందిస్తూ అవార్డు స్వరూపం, దానిని అందిస్తున్న సంస్థ లేదా ఇతర వివరాలపై ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. అందువల్ల, కార్యక్రమానికి హాజరయ్యే లేదా అవార్డును స్వీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తన అనుమతి లేకుండా తన పేరును ప్రకటించడం నిర్వాహకుల బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ అవార్డు గురించి తనకు నిన్న కేరళలో ఉండగా మీడియా ద్వారానే తెలిసిందని అన్నారు.

## హాలసూరు ఆలయంలో ఇకపై వివాహాలు బంద్!

**బెంగళూరు, డిసెంబరు 10:** వివాహ క్రతువుతో వేల జంటలను కలిపిన బెంగళూరులోని ఓ ప్రముఖ ఆలయం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆలయంలో ఇకపై వివాహాలు చేయకూడదని అధికారులు, అర్చకులు నిర్ణయించారు. వివాహం చేసుకున్న జంటలు కొన్ని రోజులకే విడాకులు తీసుకోవడం, తప్పుడు పత్రాలతో పెళ్లి చేసుకోవడం వల్ల కోర్టుల్లో కేసులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో వారి వివాహం జరిపించిన అర్చకులు విచారణ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ఆలయంలో నిత్య పూజల కన్నా కోర్టులకు వెళ్లడమే ఎక్కువవుతోందని అర్చకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఇకపై పెళ్లిళ్లు జరపకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## లీజుకు తీసుకున్న గనిలో రూ.50 లక్షల వజ్రం లభ్యం

**భోపాల్, డిసెంబరు 10:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు స్నేహితుల తలరాతను ఓ వజ్రం రాత్రికి రాత్రే మార్చేసింది. మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో వారు లీజుకు తీసుకున్న గనిలో జరిపిన తవ్వకాల్లో ఏకంగా రూ.50 లక్షల విలువైన వజ్రం లభించింది. ఈ అదృష్టం సతీశ్ ఖాతిక్ (24), సాజిద్ మొహమ్మద్ (23) అనే యువకులను వరించింది. పన్నాలోని రాణిగంజ్‌కు చెందిన సతీశ్ మాంసం దుకాణం నడుపుతుండగా, సాజిద్ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. సుమారు 20 రోజుల క్రితం ఓ చిన్న గనిని లీజుకు తీసుకుని తవ్వకాలు ప్రారంభించారు. తవ్వకాలు చేస్తుండగా ఓ మెరిసేరాయి వారి కంటపడింది. దానిని వెంటనే స్థానిక డైమండ్ అధికారికి అప్పగించారు. అధికారులు దాన్ని పరిశీలించి, అది 15.34 క్యారెట్ల నాణ్యమైన వజ్రమని నిర్ధారించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

## లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

**విలినియస్, డిసెంబరు10:** బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా పోలీసులు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు.




# కాంగ్రెస్ కుటుంబాలే ఆ పార్టీని దెబ్బ తీశాయి

## - నెహ్రూ పై మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి హెల్త్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మోడీ ప్రధాని అయిన వెంటనే, తాను అహ్మాదాబాద్‌లో ఆయన గురించి అడిగానని, మోడీ చదివింది నాలుగవ తరగతి మాత్రమే అని ఆయనకు చరిత్ర తెలియదని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఏ పార్టీ దెబ్బతీలేదని, కాంగ్రెస్ పార్టీలోని కొన్ని కుటుంబాలు దెబ్బతీశాయని బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. జనగణమన గీతాన్ని జాతీయగీతం చేసింది మహాత్మా గాంధీ ఆలోచనని, 1928లో కలకత్తాలో ఏఐసీసీ సభా వేదికపై మహాత్మా గాంధీ వున్నారని రవీంద్రనాథ్ ఠాగూర్ సభ వేదికపై కొచ్చి జనగణమన గీతం పాడారని, విన్న గాంధీ మదనపల్లెకు వెళ్లి, బీటీ కాలేజీలో ప్రిన్సిపల్‌గా ఉన్న బీసెంట్ అనే ఆయనను కలవమని చెప్పారని, గాంధీ సూచన మేరకు రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లె బిటి కాలేజీకి వచ్చి, అనిబిసెంట్ ను కలిసి, నాలుగు రోజులు అక్కడే ఉండి, జనగణమన గీతానికి లయ, ప్రాస కూర్పు నేర్చుకున్నారని చెప్పారు. మోడీ నెహ్రూ పై చేసిన విమర్శలను రాజకీయ విమర్శలుగా చింతామోహన్ పేర్కొన్నారు. నెహ్రూ చనిపోయి అరవై సంవత్సరాలు కావస్తున్న ఇప్పుడు విమర్శించడమేంటని ప్రశ్నించారు. 1982 - 83లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, పివిఆర్ కె ప్రసాద్ ఈవోగా ఉన్నప్పుడు, 25 రూపాయలతో దర్శనం మొదలు పెట్టామని, వరాహస్వామి గుడి దగ్గర నుంచి, చిన్న క్యూ లైన్ ద్వారా భక్తులను అనుమతించే వాళ్ళమని, టిటిడి ప్రతిష్ఠతను పెంచింది స్థానికులు, కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్థానికుల పట్ల టీటీడీ చిన్న చూపు చూస్తోందని, కోటీశ్వరులకు విఐపి దర్శనం ఇస్తున్నారన్నారు. బిజెపి, టిడిపికి, దర్శనప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. వైకుంఠ ఏకాదశికి కాంగ్రెస్ పార్టీ తిరుపతి స్థానికులకు ప్రత్యేక దర్శనం ఇచ్చామని, కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో న్యాయస్థానాలు ఇస్తున్న జడ్జిమెంట్లు సరిగ్గా లేవని ముఖ్యమంత్రికి ఒక రూలు? బతకలేని బడిపంతులకు మరో రూలా వుంది అన్నారు. రాజశేఖర్ రెడ్డిని మంత్రిని, ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే. రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడు వివేకానంద రెడ్డిని యంపీని, మంత్రిని చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ. వైయస్సార్ కొడుకు జగన్మోహన్ రెడ్డిని యంపీని చేసింది కాంగ్రెస్, రాజశేఖర్ రెడ్డే కాంగ్రెస్ పార్టీని గెలిపించారనే వ్యాఖ్యలతో ఏకీభవించనన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ, ఆయన బిడ్డలు కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లారు. విజయ భాస్కర్ రెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు కూడా కాంగ్రెస్‌ను వదిలి వెళ్లారని, చెన్నారెడ్డిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. ఆయన బిడ్డలు సైతం పార్టీని విడిచిపెట్టి వెళ్లారన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల పైకొచ్చిన కుటుంబాలు పార్టీకి నష్టం చేశారని, పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



## మంచి పథకాలు చెడగొట్టడమే చంద్రబాబు పని : పెద్దిరెడ్డి ఆరోపణ

**పుంగనూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త** ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలు చెడగొడుతూ చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుందని పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలో వైద్య కళాశాలలకు మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్ర చరిత్రలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో 17 వైద్య కళాశాలలను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టా రన్నారు. ఈ వైద్య కళాశాల ద్వారా వేలాది ఉద్యోగాలు కోట్లాదిమంది ప్రజలకు వైద్య సేవలు అందాల్సిన లక్ష్యం తమదని అన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ వైద్య కళాశాలల నిర్మాణాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తాము ప్రజ మద్దతుకు సిద్ధపడుతున్నామని వివరించారు కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక

## మంత్రి ఎస్.సవిత


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ మంత్రి సవిత

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిలన్స్ కోచింగ్‌కు 100మంది ఎంపిక అయినట్లు రాష్ట్ర బిసి, ఇబిసి, సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షకు హాజరయ్యేందుకు 864మంది దరఖాస్తు చేసుకోగా, 723మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, వారిలో మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. 12వ తేదిన గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించడం, 14వ తేది నుండి హైదారాబాద్‌కు ఇనిస్టిట్యూట్ వారిచే శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బిసి స్టడీ సర్కిళ్ళ ద్వారా ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుందన్నారు. 2025-26ఏడాదికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఈనెల 7న రాష్ట్రంలోని 7జిల్లాల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎంపికైన వారిలో బిసీలకు 66శాతం, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగిందన్నారు. బిసి స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల్లో ప్రతిభ చూపిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు : పురుష అభ్యర్థుల్లో డి.శ్రీనాథ్ నెల్లూరు 94మార్కులతో మొదటి ర్యాంకు, ఎ.వెంకటదుర్గ గణేష్, కృష్ణా 91 మార్కులతో రెండో ర్యాంకు, 90మార్కులు సాధించిన ఎం.ఏడుకొండలు ప్రకాశం, ఎస్.తాతయ్య పశ్చిమ గోదావరి, వై.వేణుగోపాల్ కర్నూలు, జి.కోటేశ్వరరావు ప్రకాశం, 3వ ర్యాంకు సాధించారు. మహిళా అభ్యర్థుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన కె.జి.శాంతమ్మ 89మార్కులతో మొదటి ర్యాంకు, తూర్పు గోదావరి కి చెందిన కె.జ్యోతిశ్రీ 2 వ ర్యాంకు, సత్యసాయి జిల్లా కీర్తిసాయి 84మార్కులు, అనంతపురం జిల్లాకు చెందిన లలిత జ్యోతి, ప్రకాశం జిల్లా జి.పూజ లు మూడో ర్యాంకు సాధించారు. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సంచాలకులు చంద్రశేఖర్‌రాజు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్సీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ సిఎం జగన్

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10** ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించు కున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ కేదారేశ్వరపేట లోని ఆమె నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి, ధైర్యాన్ని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్.

## నకిలీ మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో వివిధ జైళ్లలో ఉన్న నిందితులకు విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు 18 వరకు రిమాండ్‌ను పొడిగించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు, మాజీ మంత్రి జోగి రమేశ్, రాము సోదరులు, తిరుమలశెట్టి శ్రీనివాసరావుతో పాటు కొంతమంది నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్నారు. మొత్తం 17 మంది నిందితులను జైలు అధికారులు వర్చువల్‌గా న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు.

## ఉర్దూ అకాడమీ వారోత్సవాలు : మంత్రి ఫరూక్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృద్ధి కొరకు పాటుపడిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనార్టీ శాఖా మంత్రి ఫరూఖ్ ఉద్ఘాటించారు. బుధవారం విజయవాడ షా జాహూర్ ముసాఫిర్ ఖానాలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ ఫరూక్ షుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబందం లేదన్నారు. ఉర్దూ అకాడమీ చరిత్రలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తాము. అకాడమీ ఉద్యోగుల్లో పనిచేసిన వారికి గుర్తింపు, చెయ్యని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చైర్మన్ ఫరూక్ షుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబ సభ్యులు మరియు మీ కష్టాలను మా కష్టాలు అని అనుకునే విధంగా శక్తివంచన లేకుండా పని చేయండన్నారు. సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామన్నారు. 159మంది ఉద్యోగుల్లో 14మంది గైరా హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చేయాలని అకాడమి సెక్రటరీ ని అదేశించారు. వారోత్సవాలను సురూర్ ఏ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. మీరు ఉర్దూ అకాడమీ ఉద్యోగులు కాదు కల్చరల అంబాసిడర్ అనగా (సాంస్కృతిక రాయబారి) అని చైర్మన్ ఫరూఖ్ స్పష్టంచేశారు.

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యధాతథం

**విజయవాడ ప్రభాతవార్త డిసెంబర్ 10 :** మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు నాయుడు హామీ ప్రజలు ఆందోళన చెందవద్దు మంత్రి సుభాష్ , డిసెంబర్ 10: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని , ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిద్దాం : మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** ఈవెంట్లు, ఉత్సవాలు, అడ్వర్టైజ్‌మెంట్ ల ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్‌లోని ఫేషీలో మంత్రి అధ్యక్షతన పర్యాటక ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్ పండుగలు మరియు ప్రకటనల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి బేటీ జరిగింది. సమావేశంలో దాదాపు 25కి పైగా అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మెగా ఈవెంట్లు, డిస్ట్రిక్ట్ ఈవెంట్లు, జాతీయ, అంతర్జాతీయ రోడ్డు షోలు, ఫెయిర్స్, సోషల్ మీడియా బ్రాండింగ్ పార ్ట్నర్ హోర్డింగ్స్ డిజిటల్ అడ్వర్టైజ్‌మెంట్ బ్రోచర్లు, వీడియోలు తదితర రూపాల్లో రాష్ట్ర పర్యాటక రంగానికి రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన అరకు చలి ఉత్సవ్, బెలూన్ ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, కృష్ణవేణి సంగీత నీరాజనం తదితర అంశాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు పర్యాటక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాబోయే రోజుల్లో భారీగా ఈవెంట్లు నిర్వహిద్దామని ఏపి పర్యాటక రంగాన్ని ప్రపంచానికి మరింతగా పరిచేయం చేద్దామన్నారు. సమావేశంలో టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్, ఏపిటిఏ సీఈవో, ఏపి టిడిసి ఎండి ఆమ్రపాలి కాట, ఏపిటిఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, ఆరి ్థకశాఖ అసిస్టెంట్ సెక్రటరీ నాగమణి, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్, కమ్యూనికేషన్ అధికారి పద్మారాణ తదితరులు పాల్గొని తమదైన సలహాలు, సూచనలు అందించారు. ప్రచారానికి కావాల్సిన బడ్జెట్‌పై చర్చించారు.

## సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్‌కు సత్యనాదెళ్ల ప్రశంస

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ నిర్మించిన సమగ్ర డిజిటల్ వ్యవస్థ ఇండియా స్టాక్ ను అమెరికా సాంకేతిక దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రశంసించారు. దేశం రూపొందించిన ప్రత్యేక మోడల్‌ను ఇతర దేశాలు కాపీ చేయడం సాధ్యమే కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో బుధవారం జరిగిన లీడింగ్ ఇన్ ది న్యూ ఏజ్ ఆఫ్ ఏఐ కార్యక్రమంలో మాట్లాడిన నాదెళ్ల, భారత టెక్నాలజీ బలం ఒక ఆవిష్కరణ కాదని, మొత్తం డిజిటల్ మౌలిక వసతులు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ భారత్ లో పెట్టనున్న పెట్టుబడులపై సత్య నాదెళ్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. భారత పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసి పెట్టుబడులపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

# లోకేశ్ కృషితో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో తీసుకుంటున్న చైతన్యవంతమైన నిర్ణయాలు, అమలు చేస్తున్న విస్తృత కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్ తరాల నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ప్రశంసించారు. నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలు నూతనోత్సాహంతో పునరుజ్జీవం పొందుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మోడల్ స్కూల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కొత్త భవనాలు, శౌచాలయాలు, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయాలు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, ఫర్నిచర్, బెంచీలు, భద్రతా చర్యలు వంటి సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను సైతం కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ మార్పులు కేవలం భవనాలు,

మౌలిక సదుపాయాలలో మాత్రమే కాకుండా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, విద్యపై వారి ఆసక్తిని కూడా పెంచుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో "నాడు-నేడు" పేరుతో నిధులను దుర్వినియోగం చేసి, తమకు అనుబంధమైన జేబు కంపెనీలకు టెండర్లు కేటాయించి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పాఠశాలలకు రంగులు, ముగ్గులు వేసినంత మాత్రాన విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందా? అంటూ వైసీపీని ప్రశ్నించారు. జగన్ జమానాలో ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటిపోయాయని, నాయకత్వం ఎలా ఉండాలో లోకేశ్ గారిని చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో ఇస్తున్న సలహాలతో లోకేశ్ గారు డిజిటల్ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ముందంజలో నిలబెట్టేందుకు తీసుకుంటున్న చర్యలు చారిత్రకమని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ లెర్నింగ్ మెటీరియల్ అందించడం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల పిల్లలతో సమానంగా చదివే అవకాశం కల్పించారని తెలిపారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్, డిజిటల్ లైబ్రరీలు, ఆన్లైన్ ప్రోగ్రెస్ ట్రాకింగ్ సిస్టమ్, డిజిటల్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాములతో విద్యను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో మంత్రాలయం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలుజిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి శిష్యులతో ,భక్తులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మహద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన సుబుదేంద్రతీర్థస్వామి అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. టిటిడి ఇఒ సింఘాల్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇఒ సింఘాల్‌ను సుబుదేంద్రతీర్థస్వామి ఆశీర్వదించి ఫలమంత్రఅక్షితలు అందించారు. స్వామితోబాటు పెద్దసంఖ్యలో శిష్యులు, భక్తులు ఆలయంలోనికిచేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివెంట బోర్డు సభ్యుడు నరేశ్, ఆలయ పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం ,గురురాజారావు ఉన్నారు.

## 23,29తేదీలతోబాటు 30నుండి జనవరి 8వరకు విఐపి దర్శనాలు బ్రేక్ - జనవరి 25న నో బ్రేక్

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు పురస్కరించుకుని ఆయా రోజుల్లో టిటిడి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది. అంతేగాక ఆ రోజులకు ముందురోజులు ఎటువంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరని తెలిపింది. ఈనెల 23వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 29నవైకుంఠ ఏకదశి ముందురోజు, 30వతేదీ నుండి జనవరి 8వరకు వైకుంఠద్వార దర్శనాలు సందర్భంగా పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసింది.

ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే వారికి దర్శనం కల్పిస్తుంది. జనవరి 25వతేదీ రథసప్తమి పర్వదినాన కూడా విఐపి బ్రేక్ రద్దుచేసింది. ఈ సందర్భాలు భక్తులు గమనించి టిటిడికి సహకరించాలని కోరింది.

## అన్యమత ఉద్యోగులపై 16న తుది నిర్ణయం - విఆర్ఎస్, ఇతర శాఖలకు బదలీలు

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తూ ఇతర మతాలను ఆచరిస్తున్న, ఆ మతాలకు చెందిన దేవుని ప్రార్థనలు చేస్తున్న ఉద్యోగులను సాగనంపడానికి టిటిడి బోర్డు నిర్ణయించింది. ఈ విషయంపై ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వడంతో ఇప్పుడు అమలుకు బోర్డు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కొందరు కీలక అధికారులను బదిలీ చేసిన టిటిడి ఈ దఫా పూర్తిగా విఆర్ఎస్ ఇచ్చి పంపాలని, లేకుంటే ఇతర ప్రభుత్వశాఖలకు బదిలీ చేయాలని 16వతేదీ బోర్డు సమావేశంలో తుది నిర్ణయం వెలువడించనున్నారు. విఆర్ఎస్ తీసుకునే అన్యమత ఉద్యోగులు విషయంలో వారి సర్వీస్ కాలానికి చెందిన చెల్లించాల్సిన జీత భత్యాలు ఒకేసారి చెల్లించేందుకు ఆమోదించనున్నారు. టిటిడిలో ఇతర మతాలకు చెందిన 40మంది వరకు అధికారులు, ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. విజిలెన్స్ నివేదికల ఆదారంగా16న తుదితీర్పు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా :సినీనటి శ్రియ

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు సినీనటి శ్రియ తెలిపారు. కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు వచ్చారు. బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అరెస్టయిన జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్లకు వైద్యపరీక్షలు - రిమాండ్‌కు తరలింపు



**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బిఎడ్ మొదటిసంవత్సరం విద్యార్థిని(27)పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఇద్దరు ప్రొఫెసర్లకు వైద్య పరీక్షలునిర్వహించారు. బుధవారం ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్లు ఆచార్య లక్ష్మణ్‌కుమార్, ఆచార్య శేఖర్‌రెడ్డిలను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఇద్దరికీ ప్రాథమిక వైద్యపరీక్షలు చేపట్టారు. అనంతరం వారిద్దరినీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు. కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తుచేపట్టాల్సిన అవసరం ఉండటంతో రెండు రోజుల్లో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు కోర్టుకు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే తిరుపతి పోలీసులు 75(1),77,79, 351(2), రెడ్‌విత్ 3(5) బిఎన్ఎస్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే.

# ఏడుగంగమ్మల జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడది అధికారులు నిబంధనలతో కట్టడి చేసినప్పటికి ఈ ఏడాది జనం ఒక్కసారిగా సునామీలా కదలి వచ్చారు. జాతరను సంప్రదాయ బద్ధంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరను నిర్వాహకుల పోటీలు పడి చేయడం గమనించదగ్గ విషయం. ఏడుగంగమ్మల జాతరలో భక్తులు వెయ్యికళ్ళ దుత్తలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. పలువురు మహిళాభక్తులు వేపాకు ధరించి నెత్తిన దుత్తలు పెట్టుకుని అందులో దీపాలు వెలిగించి గంగమ్మ చుట్టు ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ముందు పగులగొట్టడం ఆనవాయితీ. పలువురు గంగమ్మమాలధారణ ధరించిన భక్తులు కూడా వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈఏడాది నిర్వాహకులు కొంత సమయపాలనను పాటించారు. ప్రతి ఏడాది గంగమ్మకు జంతుబలులు వందలాది కనబడేది రోడ్లు రక్త సిక్తమయ్యేవి. కానీ ఈఏడాది ఆ వాతావణం కనబడలేదు. కారణం అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఏకాంతంగా జరిగింది.. దారి వెంబడి అడుగడుగునా ఎవరి స్థోమతను బట్టి వారు మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మల ముందు కుంభంవేసి, పిండిదీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న ఏడుగంగమ్మల జాతర సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకాలంకారాలు,

సప్పరాలను రూపొందించారు. వివిధ అమ్మవార్ల అలంకారాలను పరిశీలిస్తే పెండ్లిమండపం వద్ద ప్రతిష్టించు అమ్మవారు పొన్నాలమ్మకు కాత్యాయిని దేవి అలంకారం రాజరాజేశ్వరి విశ్వరూప ప్రభ అశ్వాలు, మయూర వాహనాలు, కొండమిట్ట (బేరివారి మండపం వద్ద) ముత్యాలమ్మకు శ్రీ కనకదుర్గాదేవి అలంకారం పుష్ప ప్రభ సింహావాహనం, జయరామారావువీధిలోని అమ్మవారికి త్రిశూల మహాశక్తి ప్రభ భవాని అలంకారం హంసల వాహనం, గోపురం వద్ద ఏర్పాట్లు చేసిన సన్నిధివీధి అమ్మవారికి శ్రీరేణుకాదేవి అలంకారం సింహావాహనం, తేరువీధి బాపన వీధి నల్ల గంగమ్మకు మహాకాళికా దేవి అలంకారం ముత్యాల మండపం, సింహాగర్జన వాహనం గాంధీవీధి గంగమ్మకు శ్రీజ్వాలా త్రిపుర సుందరి అలంకారం, మయూర వాహన ప్రభ, కొత్తపేట గంగమ్మకు భువనేశ్వరిదేవికి శీతలాంబదేవి అలంకారం నాగేంద్ర వాహనంపై అమ్మవారి ప్రతిష్టతో తీర్చి దిద్దుతున్నారు.

# 'సేవ్ కలువాయి' నిరసన కారులకు పలు సంఘాల మద్దతు



**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సేవ్ కలువాయి నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని కొనసాగించాలంటు అదే విధంగా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోనే కలువాయిని ఉంచాలంటు కలువాయి ప్రజలు జెఏసి నాయకుల ఆద్వర్యంలో బుధవారం 2వ రోజు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. "సేవ్ కలువాయి" అనే నినాదంతో బస్టాండ్ కూడలి నందు నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ బిజెపి పార్టీ సమన్వయకర్త ఎస్ఎస్ఆర్ నాయుడు, శ్రీసరస్వతీ విద్యానికేతన్ విద్యార్థులు సిబ్బంది,సిఐటియు అనుబంధ సంఘాలు పలు వర్గాల వారు మద్దతు పలుకుతు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు ప్రయోజకరమైన విషయాన్ని తెలియజేసే వరకు మండల ప్రజలు చేపట్టిన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా నిరసన కారులు తెలిపారు.

# రాజధానిలో స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు : మంత్రి పి.నారాయణ

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని ఏపీ పుర,నగర పాలక,.పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి,నారాయణ పునరుద్ఘాటించారు.,గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. ఆ బిల్లులు చెల్లించి మళ్లీ రాజధాని పనులు మొదలుపెట్టే సమయానికి వర్షాలు ముంచెత్తాయి. రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో విడత భూసమీకరణలో తమ భూములు ఇచ్చేందుకు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమాను రైతులు అంగీకరించారు. అదే సమయంలో కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్ డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ రైతులతో సమావేశం అయ్యారు. భూ సమీకరణకు మద్దతుగా మైనేని సత్యనారాయణ, తరుణ్ సాయి, శివపార్వతి తమ భూములను మంత్రి నారాయణకు అందజేశారు. ప్రస్తుతం 29 గ్రామాల రైతులకు ఇస్తున్న వార్షిక కౌలును తమకు పెంచి ఇవ్వాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని భూములిచ్చిన రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాజధానిపై పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్యాకేజీ పెంచాలని రైతులు మంత్రికి విన్నవించారు. ఇబ్బందులను సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి



నారాయణ హామీ ఇచ్చారు. గతంలో రైతులకు ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా పరిష్కరిస్తామని, 29 గ్రామాలతో పాటు సమానంగా మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో రెండు వరుసల రహదారిని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వల్లే అమరావతి నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని మంత్రి నారాయణ ఆరోపించారు.

# ప్రగతికి చిరునామాగా నిలిచిన ఎపి పర్యాటక శాఖ

## -వినూత్న ఆలోచనలు, 16 నెలల కాలంలో దాదాపు 30,000 పర్యాటక పెట్టుబడులు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ఏపీ పర్యాటక రంగానికి సరికొత్త జవసత్వాలు వచ్చాయి.ఈ మేరకు పర్యాటకశాఖ ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 202429 విడుదల చేయడం దానికి అనుబంధంగా అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ2025 లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికిన పర్యాటక శాఖ అనతి కాలంలోనే అనుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేసింది. పీపీపీ విధానంలో ముందుకు వెళ్తోన్న పర్యాటక శాఖ వందలాది మంది ఇన్వెస్టర్లను ఆకర్షించి వారి నమ్మకాన్ని పొందింది. పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో ఎప్పటికప్పుడు పర్యాటక పెట్టుబడిదారులకు దిశానిర్దేశం చేస్తోంది. త్వరితగతిన ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తోంది. అదే విధంగా ఐదేళ్ల కాలంలో 25,000 పర్యాటక పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించుకున్న పర్యాటక శాఖ కేవలం ఏడాదిన్నర కాలంలోనే 30,000 కు పైగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు, 10,000 హోమ్ స్టే లు, 20 శాతం జీవీఏ సాధన, 15 శాతం ఉద్యోగాల కల్పన, పర్యాటకులు చేసే ఖర్చు 1700 నుండి 25000 కు పెంచేలా, పర్యాటక ప్రాంతాల్లో ఎక్కువ రోజులు గడిపేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ టీమ్ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా 4500 నుండి 20 వేలకు పైగా క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటు, తలసరి ఆదాయానికి పర్యాటక శాఖ నుండి ఆర్థిక సహకారం అందించడం, ఉపాధి కల్పన, సమాజ భాగస్వామ్యంతో సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలకు సరికొత్త రూపుతెస్తూ అవకాశాలను అందిపుచ్చుకొని స్థానిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ వేలాది మంది యువతకి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధికి మార్గం చూపిస్తోంది. త్వరలోనే కాంక్రీట్, చారిత్రక కట్టడాలు, మైస్, బీచ్ శాక్ , ఫిల్మ్ టూరిజం పాలసీతో పర్యాటక శాఖలో మరింత నూతనోత్తేజం సంతరించుకోనుంది. ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించగా వీటిలో 3

# విజయవాడలో భవానీలు, పోలీసుల మధ్య తలెత్తిన వివాదం

## - జాతీయ రహదారిపై బైఠాయింపు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** విజయ వాడలో భవానీలు, పోలీసుల మధ్య తలెత్తిన వివాదం తలెత్తింది.తమకు అన్యాయం జరిగిందంటూ భవానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దాడికి దిగిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండే చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన సుమారు 20 మంది భవానీలు రెండు ఆటోల్లో గుంటూరు జిల్లా తాడేపల్లికి దీక్షకు బయలుదేరారు. ఆటోలు తాడిగడప నుంచి వంద అడుగుల రోడ్డుకు చేరుకునే సరికే వెనుకగా బైక్ పై మఫ్టీలో ఏఆర్ కానిస్టేబుల్ వెళ్తున్నారు. ఒకరు ఆటో వెనుక భాగంలో అజాగ్రత్తగా కూర్చొన్న పిల్లలను గమనించారు. వారిని సరిగ్గా కూర్చో పెట్టాల్సిందిగా ఆటోడ్రైవరుకు సూచించారు. అదే వ్యక్తి ఆటో అనుసరిస్తూ కానూరు వీఆర్ సిద్దార్థ కళాశాల వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో బైక్ ను ఆటో ముందు నిలిపి ఫొటో తీయడంతో భవానీలు కిందకు దిగి ఎందుకు ఫొటో తీశారంటూ గొడవకు దిగారు. సెల్‌ఫోన్‌ను లాక్కొని నేలకేసి కొట్టి అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఏఆర్ కానిస్టేబుల్ ఈ విషయాన్ని బెంజిసర్కిల్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ఆటోను ఆపేందుకు ప్రయత్నించారు. ఆటో దిగిన భవానీలు పోలీసులతో గొడవ పడడంతో వారిని అక్కడి నుంచి పంపేశారు. కాసేపటికి స్క్యూబ్రిడ్జి వద్ద ఆటోలను ట్రాఫిక్ పోలీసులు నిలుపుదల చేయడంతో తామేం తప్పు చేశామని భవానీలు ఆగ్రహించారు. తమను కించపరిచే విధంగా పోలీసులు అనుచితంగా ప్రవర్తించారంటూ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేశారు. అదే సమయంలో వారిలో ఓ బాలిక ఫోన్‌లో వీడియో తీస్తుండగా గమనించిన పోలీసులు ఫోన్ లాక్కున్నారు. దీంతో భవానీలు మరింత ఆగ్రహించారు. పోలీసులు తమకు క్షమాపణలు చెప్పాలంటూ రోడ్డుపై బైఠాయించారు. నిరసన తెలియజేయడంతో నేషనల్ ఘటనా స్థలానికి చేరుకున్న ఏసీపీలు, ఇతర పోలీసులు వారికి సర్ది చెప్పారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు వెంటనే నగరంలోని వివిధ ప్రాంతాల సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను సేకరించారు విచారణ నివేదిక ఆధారంగా ఘటనలో పాల్గొన్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవానీ దీక్షల సందర్భంగా భక్తుల భద్రత, గౌరవం, ప్రజా శాంతిభద్రత కాపాడ డంలో పోలీసులు ఎప్పుడూ అప్రమత్తం.

# నెల్లూరులో పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఐజి

**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నగరంలోని నవాబ్ పేట, సంతపేట, బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి బుధవారం సందర్శించారు.

పోలీసు స్టేషన్ ల మ్యాప్ లను పరిశీలిస్తూ, స్టేషన్స్ పరిధిలో ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపై ఈ సందర్భంగా ఐజి ఆరా తీశారు.

పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డుల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎటువంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. జిల్లాను పూర్తిగా నేరరహితంగా, ప్రజలు యథావిధిగా ప్రశాంతంగా జీవించగల వాతావరణం ఉండుటకు తగిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. యాక్టివ్ రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాలలో నిరంతర నిఘా, ప్రత్యేక బృందాల పర్యవేక్షణ కొనసాగుతుందని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, క్రిమినల్ కార్యకలాపాల నుంచి దూరంగా ఉండేలా మార్గనిర్దేశనం చేయాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు. పునరావృత నేరాలు చేసే రౌడీలు, గ్యాంగ్ సభ్యులపై పీడీ యాక్ట్ వర్తింపజేస్తామని, నేరాలకు పాల్పడిన వారి ఆస్తులను కూడా సీజ్ చేసే విధంగా దర్యాప్తు కొనసాగిస్తామని హెచ్చరించారు.

ప్రజల మధ్య రోడ్లపై నడిపిస్తూ నేరగాళ్ళ ప్రవర్తనను అరికట్టే దిశగా తగిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం, నేరాల విచారణలో పారదర్శకత.

# భవానీ దీక్షలకు సర్వంసిద్ధం: జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ - ఏర్పాట్లను పరిశీలించిన జెసి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 10, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం జరుగుతున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవానీ దీక్షలకు సర్వ ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఇఓ వికె శీనా నాయక్ ఆమెకు ఏర్పాట్ల వివరాలు తెలిపారు. లడ్డూపోటు, కేశఖండనశాల,



క్యూలైన్లు, ప్రసాదాలకౌంటర్లు, అన్నప్రసాద వితరణ కేంద్రం పరిశీలించారు. ఏర్పాట్లపై జాయింట్‌కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవానీ దీక్షల మొదటిరోజు డిసెంబర్ 11న ఉదయము గం. 06 గంటలకు ప్రధాన ఆలయము నుండి జ్యోతులను తీసుకొని నాదస్వర భజంత్రీలతో బయలుదేరి మహామండపము దిగువన ఏర్పాటు చేసిన హోమగుండముల యందు వేదమంత్రోచ్ఛరణల మధ్య అగ్నిప్రతిష్టాపనతో హోమగుండములు ప్రారంభిస్తామని ఇఓ తెలిపారు. ఉదయం 7:00 గంటల నుండి భవానీలకు దర్శనం ప్రారంభమవుతుందన్నారు. అగ్నిప్రతిష్ఠాపన: ఈ ఏడాది భవానీ దీక్షలకు సుమారు 7 నుండి 8 లక్షల మంది భక్తులు (భవానీలు) వస్తారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. లడ్డూ స్టోర్‌లో 8 లక్షల లడ్డూలు సిద్ధంగా ఉంచారు. బుధవారం పోటు తనిఖీ చేసిన ఇఓ వికె శీనా నాయక్ మాట్లాడుతూ మొత్తం దీక్షల కాలంలో 30 లక్షలకు పైగా లడ్డూలు అందుబాటులో ఉంచామన్నారు. 15 లక్షల వాటర్ బాటిళ్లు సిద్ధం చేశారు. అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తామని తెలిపారు. ఈ భవానీ దీక్షా విరమణ ఉత్సవములలో ప్రతి రోజు సుమారు 50,000 నుండి 1,00,000 లోపు భవానీ భక్తులు శ్రీ అమ్మవారి దర్శనమునకు వస్తారని వెరసి షుమారుగా 6 లక్షలు అంతకు పైబడి దీక్షాధారులు/భక్తులు వస్తారనే అంచనాతో అన్ని సౌకర్యములు కల్పించామన్నారు. క్యూ లైన్ల ఏర్పాటు వినాయక గుడి నుండి, టోల్ గేటు ద్వారా కొండపైన ఓం టర్నింగ్ వరకు 3 క్యూ మార్గములు, ఓమ్ టర్నింగ్ వద్ద అదనముగా ఏర్పాటు చేసిన లైను కలిపి 5 క్యూ లైన్లు అగును. దీక్షల విరమణలలో అన్ని లైన్లు ఉచిత దర్శనం వుంటుందన్నారు. దర్శనాంతరం శివాలయం మెట్ల మార్గము ద్వారా క్రిందకు వెళ్ళే ఏర్పాటు చేశామన్నారు. కొండ క్రింద నూతన ప్రసాదముల తయారీ భవనము ఎదురుగా ఉన్న ప్రదేశములో 2 హోమగుండములు మరియు గోశాలప్రక్కన గల ఖాళీ స్థలములో 1 హోమ గుండము మొత్తము 3 హోమ గుండములను ఏర్పాటు చేశామన్నారు. భవానీ భక్తులు ఇరుముడి బంధములు సమర్పించుటకు ప్రస్తుతము 110 స్టాండ్లు నూతన అన్నదాన భవనము ప్రాంగణము నందు ఏర్పాటు చేశామన్నారు.

# నైపుణ్యాతా రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ : సిఎం చంద్రబాబు

## - నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హాబ్‌ల ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు ప్రభాత "వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అన్ని రంగాల్లో ఉత్తమంగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వ్యవసాయం,పారిశ్రామిక,విద్యా,వైద్య,రఎణా రంగాలను ఆ దిశలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఉండవల్లి కార్యాలయంలో నేడు అందుబాటులో ఉన్న మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా.సామాజిక పరిపుష్టం కావాలని ప్రభుత్వం కోరుతుందన్నారు.మంచి కుటుంబ వ్యవస్థను ఏర్పాటు దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నది తమ ప్రభుత్వం అన్నారు. ఉపాధి, నైపుణ్యం విద్య, నైపుణ్యాల పెంపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యూహానికి కేంద్ర బిందువులు. నైపుణ్యాల ఆఫ్ లైన్, ఆన్ లైన్ అప్ గ్రేడేషన్ పై దృష్టిసారిస్తూ స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రజల నైపుణ్యాలను గుర్తించడానికి రాష్ట్రం మొట్టమొదటిసారిగా నైపుణ్య గణనను నిర్వహిస్తోందిఅభివృద్ధికి ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే అంశంపై దృష్టిసారిస్తూ ఉపాధికల్పనకు బలమైన పునాది వేయడమే మా ప్రభుత్వ సమగ్ర విధానం. ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ తీసుకొచ్చే వృత్తులకు విలువనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ స్వీయ సంతృప్తికరమైన పనిని స్వీకరించడం జరిగింది. వారి వ్యవస్థాపక స్ఫూర్తి వారిని అవకాశాలను చురుకుగా ఉపయోగించుకోవడానికి ప్రేరేపిస్తుంది, నైపుణ్యాలను స్థిరమైన జీవనోపాధిగా మారుస్తుంది. నైపుణ్యాలను పెంపొందించడానికి, నైపుణ్య బదిలీ నమూనాను అనుసరిస్తున్నాం. దీని క్రింద స్థానిక పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నిరుద్యోగ యువత, కళాశాల డ్రాపవుట్ లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హబ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. మనం ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం క్రింద, 4,700 ఎకరాల్లో 800పైగా భూ కేటాయింపులను విజయవంతంగా నిర్వహించి, రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 48,789 ఉద్యోగాలను కల్పించడమయింది గణనీయమైన జనాభా పరివర్తనలకు లోనవుతోంది, వీటిలో సంతాన సాఫల్యత రేటు (టిఎఫ్ఆర్) లో తీవ్రమైన క్షీణత మరియు వృద్ధాప్య జనాభా వేగంగా పెరగడం, సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థల క్షీణత చేరి ఉన్నాయి, ప్రతి ఒక్కటి దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉన్నాయి. డెమోగ్రాఫిక్ మేనేజ్ మెంట్ పై ఒక విధానాన్ని ప్రారంభించడం ద్వారా తగ్గుతున్న శ్రామిక శక్తి, వృద్ధాప్య జనాభా మరియు మారుతున్న కుటుంబ ధోరణుల పర్యవసాన ప్రభావాలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు పిల్లలు మించకూడదు అనే నిబంధనను మేము ఇప్పటికే రద్దు చేశాం. అంతేకాకుండా, మా హామీలకు అనుగుణంగా పిల్లల చదువులు కుటుంబానికి భారంగా మారకుండా తల్లులకు ఆర్థిక చేయూతనిస్తూ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నాం.

# అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్ ఫోన్లు

## - బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి** :గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5 జి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5 జి స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్ లు సరిగ్గా పనిచేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5 జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55,204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25 వేల మంది సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు సచివాలయంలో శాఖల, మంత్రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ర్యాంకులు ప్రకటించగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో 98 శాతం సేవలతో ఏ++ కేటగిరి తో నాలుగో స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దీన్ని నూరు శాతం సాధించే దిశగా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ర్యాంకింగ్ లో చివరి స్థాయిలో ఉండగా నేడు నాలుగో స్థాయికి తీసుకురావడం వెనుక ఉద్యోగులందరి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో తల్లిండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా లో అంగన్వాడీ సెంటర్స్ లో పిల్లలను అందంగా తయారు చేయటానికి (పిల్లలను అందంగా అలంకరించటానికి) ముస్తాబు అనే ఒక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి మంచి ఫలితాలు సాధించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాలంలోనే 3 సార్లు రూ. 1200 నుంచి రూ. 2,200 తిరిగి ఎన్ని ఆర్థికి ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 11,500 వరకు వేతనాలు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. 7 వేల అంగన్వాడీల్లో 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మిగిలిన అంగన్వాడీలలో ఉన్న టీచర్లకు 10 తరగతి అర్హత వచ్చిన అనంతరం మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లో పనిచేసే సిబ్బందిని అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు.

# రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన

## పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్‌ది కీలకపాత్ర : కాలువ శ్రీనివాసులు



**విజయ వాడ, డిసెంబరు 10,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ,"కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు. పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది.

# పోలీస్ డిపార్ట్‌మెంట్, ప్రజలకు మధ్య వారధి మహిళా సంరక్షణ కార్యదర్శులే

## - గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లాలోని వార్డు, గ్రామ సచివాలయ గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా యస్‌పి డా. అజిత వేజెండ్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సైతం సమస్యలను తెలుసుకోవడానికి పోలీసు డిపార్టుమెంటుకు ప్రజలకు మధ్య వారధి సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి లేనని పేర్కొన్నారు. ఆయా పరిధిలో పోలీసులకు సంబంధించిన స్థానిక సమస్యల గురించి, అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు, గంజా సేవించేవారు, అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపాలు తదితర విషయాలను తెలిపాలని సూచించారు. కాలేజీలు, స్కూలు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాల గురించి ప్రొఫెసర్స్ కానీ, స్థానిక కౌన్సిలర్స్ ద్వారా కానీ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మిస్సింగ్ కేసులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూన, ఈవ్ టీజింగ్ ప్రత్యేక దృష్టి సారించాలని ఐజి ఆదేశించారు. అదేవిధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా చట్టాల పట్ల, శక్తి యాప్, సోషల్ మీడియాలపై, ప్రజలకు సఖి కౌన్సెలింగ్ కేంద్రం, ఓపెన్ డ్రింకింగ్, పోక్సో కేసులు నివారణ చర్యలను వివరించాలని తెలిపారు. మహిళల భద్రతకు చేయాల్సిన కృషి, తీసుకోవాల్సిన చర్యలు గురించి వారికి పిపిటి ద్వారా దిశానిర్దేశం చేశారు. మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు జరుగకుండా ముందస్తు చర్యలతో అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాగా పని చేసి వారిని గుర్తించి ఆయా వివరాలను వారి సర్వీస్ బుక్ నందు నమోదు చేస్తామని, వారి సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కాన్ఫరెన్స్ నందు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నేరాల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ బృందం ప్రత్యేక దృష్టి పెట్టాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి జిల్లాలోని స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలకు ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయుటకు ప్రతి బృందానికి ఒక ఎస్సై స్థాయి అధికారి ఇంచార్జ్‌గా ఉంటూ 6



స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీసు వ్యవస్థను మరింత చురుకుగా, సమయస్ఫూర్తితో, సమన్వయంతో ముందుకు తీసుకెళ్ళాలని అయన కోరారు. ప్రతి బృందం నిర్దిష్ట ప్రాంతాల్లో, నిర్దిష్ట నేర రకాలపై ఫోకస్ పెట్టి పనిచేయాలని స్పష్టం చేశారు. నేరాలు జరుగుటకు అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ సడెన్ రైడ్స్ నిర్వహించాలని సూచించారు.రాత్రిపూట పహారా, పాయింట్ చెకింగ్, మొబైల్ పార్టీల గస్తీ పెంచాలని సూచించారు. గాంజా అమ్మకం, వినియోగం, రవాణాపై జిల్లా వ్యాప్తంగా అత్యంత కఠిన చర్యలు చేపట్టాలని ఐజి ఆదేశించారు వీకెండ్స్, ఫెస్టివల్ డేస్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రమాదాలను ముందస్తుగా అరికట్టాలన్నార క్రిమినల్స్ ఉన్న ప్రదేశాలు, అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్లు పద్ధతి ప్రకారం నిర్వహించాలి.

11-12pg10.qxd:11-12pg10.qxd 1/1/02 6:29 AM Page 1



## మెస్సీకి మేజర్ లీగ్ సాకర్ అవార్డు



**న్యూఢిల్లీ:** మెస్సీ వరుసగా రెండోసారి మేజర్ లీగ్ సాకర్ అవార్డును గెలుచుకున్నాడు. ఇంటర్ మయామిని మేజర్ లీగ్ సాకర్ టైటిల్ లీగ్‌ను గోల్స్‌లో అగ్రస్థానంలో నిలిపిన తర్వాత లియోనెల్ మెస్సీ వరుసగా రెండో మేజర్ లీగ్ సాకర్ మోస్ట్ వాల్యూయబుల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. ప్లేఆఫ్‌లలో మెస్సీ ఆరు గోల్స్ సాధించాడు. ఇంటర్ మయామి వాంకోవర్‌ను 3-1 తేడాతో ఓడించి తన మొదటి కప్ టైటిల్‌ను సాధించింది. వరుసగా సాకర్ అవార్డులను గెలుచుకున్న మొదటి ఆటగాడిగా మరియు 1997, 2003లో ప్రీకి తర్వాత రెండు అవార్డులను గెలుచుకున్న రెండవ ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. అర్జెంటీనాను 2022 ప్రపంచ కప్ కిరీటానికి నడిపించిన 38 ఏళ్ల ఫార్వర్డ్, రెగ్యులర్ సీజన్‌లో 29 గోల్స్ చేశాడు. మయామితో మూడేళ్ల కాంట్రాక్ట్ పొడిగింపుపై సంతకం చేసిన మెస్సీ, 2015లో టొరంటోకు చెందిన సెబాస్టియన్ గియోవిన్కోతో చేరి, రెగ్యులర్‌సీజన్ గోల్స్ మరియు అసిస్ట్‌లలో లీగ్‌కు నాయకత్వం వహించిన రెండవ ఆటగాడిగా కూడా నిలిచాడు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో మనుష్-దియా జోడీ ఓటమి




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ జంట మనుష్ షా-దియా చిటాలే ఒలింపిక్ ఛాంపియన్లతో వరుస గేమ్ ఓటమిని ఎదుర్కొంది. హాంకాంగ్‌లో బుధవారం జరిగిన ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా నిరాశపరిచారు. వారు కేవలం 22 నిమిషాల్లోనే ప్రస్తుత ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్ జోడీ వాంగ్ చుకిన్-సన్ యింగ్షా (చైనా) చేతిలో 7-11, 6-11, 8-11 తేడాతో వరుస గేమ్‌ను ఎదుర్కొన్నారు. చైనీయుల దూకుడు ఎదుర్కొనేందుకు భారత జంట మ్యాచ్‌ను స్థిరంగా ప్రారంభించి సగం సమయం వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. అయితే, రెండు అనవసర తప్పిదాలు భారత్ జంటను ముందుకు సాగనీయలేదు. దీన్ని అవకాశంగ చేసుకుని యు వాంగ్-సన్ తమ ప్రదర్శనతో ఆధిక్యం సంపాదించి ప్రారంభ గేమ్‌ను సునాయాసంగా గెలిచారు. అదేవిధంగా, వారు రెండవ ఆటలో ఎక్కువ భాగం సమఉజ్జీలుగా ఉన్నారు, కానీ ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి, మ్యాచ్‌లో రెండు ఆటలు వెనుకబడ్డారు.

మూడవ గేమ్‌లో, భారత జంట తొలిసారిగా 3 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, కానీ మళ్ళీ, 8-5తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని గోల్‌గా మార్చలేకపోయింది మరియు వరుస గేమ్‌లో ఓటమిని ఎదుర్కొంది. తదుపరి గురువారం జరిగే రెండవ గ్రూప్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్, డూ హోయ్ కెమ్‌లతో భారత్ జంట తప్పనిసరిగా గెలవాల్సి ఉంది.

### స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్ చేతిలో

## స్విట్జర్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్ 2025, ఆతిథ్య భారత్ తొలి మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి అద్భుతంగా ప్రారంభించింది. తొలి రోజు రికార్డు విజయాల్లో భారత్‌తో పాటు, జపాన్, అరంగేట్రం చేసిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ విజయాలతో ప్రారంభించాయి. టాప్ సీడ్ హాంకాంగ్, చైనా, ఆసియా ప్రత్యర్థి రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించాయి. భారత్ తరపున మొదటగా జాతీయ ఛాంపియన్ సెంథిల్‌కుమార్ రాబిన్ గడోలాతో తలపడ్డాడు. గత రెండు



ప్రపంచ స్క్వాష్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్య పతకాలు గెలుచుకున్న స్విస్ జట్టులో భాగమైన గడోలా, ప్రారంభ మ్యాచ్‌ను 6-4తో రెండు గేమ్ బాల్స్‌ను సంపాదించాడు. అయితే, సెంథిల్‌కుమార్ అద్భుతంగా రాణించి, వరుసగా మూడు పాయింట్లు గెలుచుకుని సడన్ డెత్ టై బ్రేక్‌ను అధిగమించాడు. రెండవ గేమ్‌లో అదే ట్రిక్‌ను పునరావృతం చేసి, ఆపై మూడవ గేమ్‌ను 7-6, 7-6, 7-5 తేడాతో విజయం సాధించాడు. దీంతో భారత్ తమ ఆధిక్యాన్ని తిరిగి సాధించింది. భారత్‌కు చెందిన అనాహత్ సింగ్ సెలిన్ వాల్సర్‌ను, అభయ్ సింగ్ మరియు చినప్ప లూయ్ హాఫెజ్ మరియు స్టెల్లా కౌఫ్‌మాన్‌లపై విజయాలు సాధించారు. తొలి టైలో, టాప్ సీడ్లు హాంకాంగ్, చైనా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై విజయం సాధించి తమ లక్ష్యాన్ని నిలబెట్టుకున్నాయి.



### శ్రీలంకతో మహిళల టి20:

## భారత్ జట్టు ఖరారు

### కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు గత నెల 2న తొలిసారిగా ప్రపంచ కప్ ట్రోఫీని ఎత్తింది. అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉంది. ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత్, శ్రీలంక మహిళల జట్ల డిసెంబర్ 21న ప్రారంభమై 30న ముగుస్తుంది. ఇవి విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో ప్రపంచ కప్‌గెలిచిన టీమ్‌లోని చాలామంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు.

కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ చోటు దక్కించుకున్నారు. జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

## మహిళల వరల్డ్ కప్‌లో ఉరుగ్వేను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ చేతిలో ఉరుగ్వే చిత్తు అయింది. శాంటియాగోలో జరిగిన హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో 9వ నుండి 12వ అర్హత మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్‌లో 3-1తో ఓడించింది. భారత్ తరఫున మనీషా (19వ నిముషం) గోల్స్ చేయగా, ఉరుగ్వే తరఫున జస్టినా అర్రెగుయ్ (60) గోల్స్ సమం చేసింది. తొలి క్వార్టర్‌లో భారత్ ఆటను స్వాధీనం చేసుకుని, నియంత్రించింది. ప్రారంభంలోనే గోల్ సాధించడానికి అనేక అవకాశాలు సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో ఉరుగ్వే మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా గోల్ వైపు షాట్ తీయడంలో అవకాశాన్ని వృధా చేసుకున్నారు. భారత (18) పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుని, బంతిని సమీప



పోస్ట్‌పై ఉన్న సాక్షి రాణాకు పాస్ చేసింది. మనీషా (19) దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారత్ ప్రతిష్టంభనను ఛేదించి ఆధిక్యాన్ని సాధించింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్నా ఆధిక్యాన్ని పెంచుకోలేకపోయారు. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్‌ను గెలుచుకుంది. జస్టినా అర్రెగుయ్ (60) ఆ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆటను షూటౌట్‌కు నెట్టింది. పూర్ణిమ యాదవ్, ఇషిక, కనికా సివాచ్ తమ టేక్‌ల ద్వారా గోల్స్ చేయడంతో పాటు, గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా ఓడించడంతో భారత్ షూటౌట్‌లో 3-1 తేడాతో విజయం సాధించింది.

**వాణిజ్యం**

### ఇండిగో సంక్షోభంతో ఢిల్లీలో

## వెయ్యి కోట్ల నష్టం!




న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండిగోలో తలెత్తిన సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని, రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25 తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హాబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత,రెడిమేడ్ దుస్తులు, గృహోపకరణాలు వంటి పెద్ద ఉత్పత్తుల ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.

## భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాలనినిర్ణయించినట్లు కంపెనీ అధికారి అమిత్ అగర్వాల్ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

### గౌతమ్ అదానీతో

## సత్యానాదెళ్ల భేటీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** భారత్‌లో రూ.1.50 లక్షలకోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల బుధవారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో సమావేశమయ్యారు. సాంకేతికత భవిష్యత్తు, ఏఐ విస్తృత అవకాశాలపై ఇరువురు చర్చించారు. గౌతమ్ అదానీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "సత్య నాదెళ్లను కలవడం, టెక్నాలజీ భవిష్యత్తుపై ఆయన అమూల్యమైన అభిప్రా యాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఏఐ యుగంలో డిజిటల్, భౌతిక ప్రపంచాలు ఏకమవుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్‌తో 360 డిగ్రీల భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు మేం ఉత్సాహంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెట్టే అతిపెద్ద పెట్టుబడి ఇదేనని అన్నారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ స్పందిస్తూఏఐ విషయంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోందన్నారు. భారత యువత ఏఐ శక్తిని సద్వినియోగం చేసుకొని, వినూత్న ఆవిష్కరణలతో మెరుగైన ప్రపంచానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నానని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం ఏఐ ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని, ఈ సాంకేతికత సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడింది.



## ఆల్‌టైమ్ గరిష్టానికి వెండి!

### కిలో ఒక్కింటికి రూ.1.92 లక్షలు




**ముంబయి, డిసెంబరు 10:** బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నవేళ, వెండి అనూహ్యంగా దూసుకుపోతోంది. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర చారిత్రక గరిష్ఠమైన రూ.2 లక్షల మార్కుకు అత్యంత చేరువగా వచ్చింది. బుధవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి ధర ఏకంగా రూ.1.92 లక్షలు పలికి, సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు 60 డాలర్ల మార్కును దాటింది. బుధవారం ట్రేడింగ్‌లో ఔన్సు వెండి ధర 61.49 డాలర్ల వద్దకు చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి విలువైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గితే ఈ లోహాలపై పెట్టుబడులు పెరిగి, వాటికి డిమాండ్ పెరుగుతుంది. గత ఏడాది కాలంలో బంగారం ధర 59 శాతం పెరిగితే, వెండి ఏకంగా 107 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే, కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును దాటడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలుగా ఉంది.

## నష్టాల్లోనే సెన్సెక్స్, నిఫ్టీలు!



**ముంబయి, డిసెంబరు 10:** దేశీయ స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం కొంత సమయం లాభాల్లో ఊగిసలాడినా ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లప్రకటనల తరుణంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల పాలయ్యాయి. ఫెడ్‌నిర్ణయాలు మార్కెట్లు ముగిసాకా వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు ముందే అప్రమత్తం అయ్యారు.ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లవరకూ సవరించవచ్చన్న అంచనాలు జోరుగా వినిపించాయి. అలాగే బ్యాంక్ ఆఫ్ జపాన్ కూడా రిస్క్ తగ్గించేందుకు కొంత కఠిన కార్యాచరణ ప్రకటించింది. వర్తమాన మార్కెట్లలో ఉన్న తీరుతెన్నులు కూడా దేశీయ మార్కెట్లను ప్రభావితంచేసాయి. సెన్సెక్స్ ప్రారంభంలో 84,607.49 పాయింట్లవద్ద ప్రారంభం అయి కాసేపు మాత్రమే లాభాల్లో ఉన్నా మళ్లీ నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో 85,020.34వద్ద గరిష్టాన్ని తాకిన ఈ సెన్సెక్స్‌సూచీ సుమారు 600 పాయింట్లమేర పతనం చవిచూసింది. 275 పాయింట్ల నష్టంతో చివరకు 84,391.27వద్ద ముగిసింది. నిఫ్టీకూడా 81.65 పాయింట్ల నష్టంతో 25,758 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.08శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.58శాతం క్షీణించాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్; ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్,సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్టీపీసి, రిలయన్స్‌షేర్లు లాభాలుచవిచూసాయి. ఇకగ్లోబల్‌మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62 డాలర్లవద్ద కొనసాగుతుంటే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4194 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.



## మీ సొమ్ము మీ హక్కు!

### సోషల్ మీడియాలో కేంద్రం విస్తృత ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇదిమంచి అవకాశమని సూచించారు.

దేశంలోని బ్యాంకుల్లో రూ.78వేలకోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేలకోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ.9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు.ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గమ్ పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# 12న నగరానికి సీఎం చంద్రబాబు రాక

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనన్న సీఎం -ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి -అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమన్వయం లోపం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా నేరుగా ఐటీ హిల్ నెం.3 వద్దనున్న హెలీప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడ నుంచి హరిత రిసార్ట్స్ పక్కనున్న స్థలంలో జరిగే కాగ్నిజెంట్ క్యాంపస్ భూమిపూజ వద్దకు రోడ్డు మార్గం చేరుకుంటారని తెలిపారు. అక్కడ భూమిపూజ 10వ పేజీలో

## పాడేరు వైద్య కళాశాలకు 100 ఎంబీబీఎస్ సీట్లు మంజూరు


**జవాబుదారీతనాన్ని పెంచడం విభాగాధిపతుల బాధ్యత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



పాడేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి (2026-27) పూర్తి స్థాయిలో 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ముందస్తుగానే జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసి) అనుమతించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ. మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 18 నెలల కూటమి పాలన సందర్భంగా వైద్య శాఖ పని తీరు ఫలితాలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సుదీర్ఘ సమీక్ష సమావేశం మంగళగిరిలో నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ వైద్యశాఖలో సంబంధిత అధికారుల్లో సమన్వయలోపం కారణంగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి 50 సీట్లు కోల్పోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడేరు కళాశాల నుంచి మొదటి అప్పీలును సంబంధిత 10వ పేజీలో

# విశ్వనగరంగా విశాఖ



**పెట్టుబడులకు అనువైన ప్రాంతం -ఇప్పటికే ముందుకొచ్చిన పలు భారీ సంస్థలు -ఏపిలో కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించండి -బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేష్ భేటీ**

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో శరవేగంగా దూసుకెళ్తున్న ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా ప్రెసిడెంట్ గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేష్ టొరంటోలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి సుదీర్ఘ పాలనానుభవంతోపాటు సైబరాబాద్ వంటి నగరాలను నిర్మించిన చరిత్ర ఉంది. ఆయన నేతృత్వంలో 10వ పేజీలో

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్




## రెండు రోజుల్లో పరిష్కారంకానున్న 'ఇండిగో' సమస్య

**విమాన రాకపోకలకు సుగమం కానున్న మార్గం -ఎప్పటికప్పుడు ప్రయాణికులకు కంట్రోల్ రూమ్ ద్వారా సమాచారం -విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం**



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

విమాన రాకపోకలలో ఇండిగో సంస్థలో నెలకొన్న సంక్షోభం సమస్య రెండు రోజుల్లో తీరనుందని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ డ్కెరెక్టర్ పురోషోత్తం తెలిపారు. బుధవారం విమానాశ్రయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10వ తేదీ వరకు సుమారు 125 విమానాలు రద్దుకాబడ్డాయని తెలిపారు. ఇందులో 122 ఇండిగో సర్వీసులు ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యతో ఉండిపోయిన ప్రయాణికులకు మంచినీరు, భోజనంతోపాటు ఇతర సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఇకపై

## స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం

**పార్టీని మరింత బలోపేతం చేయాలని గంటా పిలుపు**



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయానికి అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి రూరల్, పద్మనాభం, ఆనందపురం మండలాల ముఖ్యనేతలతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విడివిడిగా 10వ పేజీలో

## బోరియం సంస్థతో గీతం అవగాహన ఒప్పందం

**సరికొత్త కాస్మెటిక్ ఉత్పత్తులపై సంయుక్త పరిశోధనలు**



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

కాస్మెటిక్ ఉత్పత్తుల తయారీలో అంతర్జాతీయంగా పేరు పొందిన బోరియం బ్యూటీ రిటైల్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, బోరియం సంస్థ వ్యవస్థాపకుడు మూలగుండం 10వ పేజీలో

# తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**65 వేల సంతకాల పత్రాలను వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులకు అందజేత**





=విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కోటి సంతకాలు కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం నుంచి సేకరించిన సుమారు 65 వేల సంతకాల పత్రాలను బుధవారం పాత గాజువాక జంక్షన్ నుండి మద్దిల పాలెం జిల్లా పార్టీ కార్యాలయానికి భారీ ర్యాలీగా తీసుకొని వెళ్లారు. ఈ ర్యాలీని 10వ పేజీలో

## ఎల్ ఆర్ ఎస్, బీపీఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**వీఎంఆర్డీఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్**




## ఎండాడ జాతీయ రహదారిపై బస్సు ఢీకొని జింక మృతి



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

ఎండాడ జాతీయ రహదారిపై బస్సు ఢీకొని జింక మృతి చెందింది కంబాలకొండ నుంచి జింకలు తరచుగా రోడ్డుపైకి వస్తుంటాయి ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం జింక రోడ్డుపైకి ఆకస్మికంగా రావడంతో, అటుగా వస్తున్న బస్సు ఢీకొంది. జింక అక్కడికక్కడే మృతి చెందింది కంబాలకొండ అడవి నుంచి ఇలా రోడ్డెక్కిన జింకలు తరచుగా ప్రమాదాలకు గురై తీవ్ర గాయాలు లేదా మరణం సంభవిస్తున్నాయి మృత దేహాన్ని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసు కున్నారు.

## నల్లధన కుబేరుడు.. శ్రీనివాసుడు..!

**విశాలాక్షినగర్‌లో మాజీ చీఫ్ ఇంజనీర్ ఇంట్లో ఏసిబి సోదాలు -ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు -కీలకపత్రాలు స్వాధీనం -విశాఖలో ఐదు ప్రాంతాలలో సోదాలు నిర్వహించిన అధికారులు -నాలుగు సార్లు ఏసీబికి చిక్కిన మాజీ చీఫ్ ఇంజనీర్ -తవ్వేకొద్దీ బయటకు వస్తున్న అక్రమ ఆస్తులు -వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి**








## విశ్వనగరంగా విశాఖ..

9వ పేజీ తరువాయి ..

గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పైప్ లైన్‌లో ఉన్నాయి. 1053 కి.మీ.ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉంది. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. విశాఖపట్నం- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పారిశ్రామిక ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోల్డీ హైదర్ మాట్లాడుతూ ఒట్టావా కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తుంది. ఇంధనం, ఆర్థిక, సాంకేతిక, తయారీ వంటి విభిన్న రంగాల నుండి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. ఈ సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉన్నట్లు చెప్పారు. తాము పన్ను సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడుల ఆకర్షణ, వాణిజ్యం, అంతర్జాతీయ సంబంధాలు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పురోగతి, సప్లయ్ చైన్ బలోపేతంపై దృష్టి సారిస్తున్నాం. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సహిస్తున్నాం. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నాం. ఆర్థిక భాగస్వామ్యాల వేదిక (ఇన్‌క్లూజన్) కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాం. జి7/జి20 వంటి అంతర్జాతీయ సమావేశాలు, ప్రపంచ ఆర్థిక వేదిక వంటి అంతర్జాతీయ వేదికల్లో కెనడియన్ వ్యాపార ప్రయోజనాలే మా ధ్యేయం. యూఎస్ బిజినెస్ రౌంటేబుల్, బిజినెస్ యూరోప్ వంటి సమాన సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డీ హైదర్ చెప్పారు.

## స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం

9వ పేజీ తరువాయి ..

సమావేశమయ్యారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం ద్వారా ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో మూడు మండలాల్లో అన్ని గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి ఆరా తీశారు. సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వాహన మిత్ర వంటి సంక్షేమ పథకాల సొమ్ము కొంతమందికి జమ కాలేదని ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. స్మార్ట్ పెన్షన్ల ఇస్తున్నప్పటికీ.. కొత్త పెన్షన్ల కోసం వినతులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. పాత ప్రభుత్వం ఇచ్చిన కాలనీల్లో 3 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇప్పామని.. ఇళ్ల స్థలాల కోసం తమను సంప్రదిస్తున్నారని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని పద్మనాభం మండలం నేతలు తెలియజేశారు. సచివాలయం, రెవిన్యూ సిబ్బంది కొందరు ఆ పార్టీ నాయకులకు కొమ్ము కాస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సమర్థంగా పని చేసే సచివాలయం ఉద్యోగులను డిప్యుటేషన్ పై కలెక్టరేట్, జిల్లా పరిషత్‌కు తీసుకెళ్తుండటంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రోడ్లన్నీ తవ్వేసి వదిలేయడంతో వాహన చోదకులు కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రధానమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని 3 మండలాల నాయకులకు గంటా హామీ ఇచ్చారు. ప్రతి నెల జరిగే పార్టీ సమావేశాలకు వరుసగా మూడు సార్లు గైర్హాజరైతే, ఆయా పదవులను అనర్హులుతారని గంటా పార్టీ కమిటీలను హెచ్చరించారు. భీమిలి జెడ్.పి.టి.సి. గాడు వెంకట ప్పడు, భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు సరగడ అప్పారావు, కోరాడ రమణ, తాట్రాజు అప్పారావు, కూటమి నాయకులు విల్లా విజయ్ బాబు, బి.ఆర్.బి. నాయుడు, డి.ఎ.ఎన్.రాజు, కొనిరెడ్డి రామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిని లీలావతి, మజ్జి నందిష్, రామరాజు, కాకర వెంకట రమణ, వై. అనిల్ ప్రసాద్, బమ్మిడి ఉమాదేవి, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, కర్రి శ్రీనివాసరావు, కాళ్ల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, గండ్రెడ్డి సోమినాయుడు, ఎం.శివాజీ, సత్య వరప్రసాద్, చందవరపు కుమార్, గుద్దాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రీవెన్స్ నిర్వహించిన గంటా

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటినుంచో కుదరని పక్షంలో మంగళవారం నుంచి శుక్రవారం మధ్యలో ఒక రోజు మండల కార్యాలయాల్లో గాని జోనల్ కార్యాలయాల్లో గాని నిర్వహిస్తానని ప్రకటించారు. శ్మశాన వాటిక.. డ్రైనేజ్.. దివ్యాంగ పెన్షన్.. జల్ జీవన్ మిషన్ నీటి సరఫరా, జిరాయితీ భూమిలో హౌసింగ్ చేపట్టడం తదితరాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. 12న ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పర్యటన అనంతరం.. జోన్ల పునర్వ్యవస్థీకరణపై మున్సిపల్ మంత్రి పి.నారాయణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. భీమిలి ఎమ్మార్వో పి.రామారావు, జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు పాల్గొన్నారు.

## 12న నగరానికి సీఎం చంద్రబాబు రాక

9వ పేజీ తరువాయి ..

అనంతరం కాగ్నిజెంట్ ప్రతినిధులతో భేటీ, ఐటీ కంపెనీల ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక మీటింగు ఉంటుందన్నారు. అక్కడ ప్రసంగం అనంతరం రుషికొండ వద్దనున్న ఏ-1 (గ్రాండ్ కు చేరుకొని అక్కడ జరిగే వీఈఆర్(వైజాగ్ ఎకనామిక్ రీజియన్) సమావేశంలో పాల్గొంటారని వివరించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ హిల్ నెం.3 హెలిప్యాడ్ వద్ద బారికేడ్ల ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు వేచి ఉండేందుకు వీలుగా తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ వసతి కల్పించాలని సూచించారు. అన్ని రకాల భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు చెప్పారు. హరిత రిసార్ట్ పక్కనున్న స్థలంలో కాగ్నిజెంట్ కంపెనీకి సంబంధించిన భూమిపూజ జరుగుతుందని అక్కడ కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి కాగ్నిజెంట్ క్యాంపస్ వరకు గల రోడ్లలో గోతులను పూడ్చాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలని జీవీఎంసీ అధికారులకు చెప్పారు. ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ హాలులో జరగనున్న వైజాగ్ ఎకనామిక్ రీజియన్ మీటింగు వద్ద తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఎస్ తో పాటు, ఇతర శాఖల రాష్ట్ర స్థాయి అధికారులు, కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన కలెక్టర్లు, విశాఖ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఐటీ కంపెనీల ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని, కావున అన్ని రకాల భద్రతాపరమైన చర్యలు తీసుకుంటూ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీ మణికంఠ చందోలు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, కాగ్నిజెంట్ ప్రతినిధులు, ఏపీఐఐసీ అధికారులు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోరియం సంస్థతో గీతం అవగాహన ఒప్పందం

9వ పేజీ తరువాయి ..

శివరామకృష్ణ అవగాహన ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వందకోట్ల రూపాయల వ్యయంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మార్గనిర్దేశాలను ఏర్పాటు చేసి పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలను చేపడుతున్నామని వెల్లడించారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం ఆర్థిక సహకారంతో గీతం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ (జి-టెక్) ద్వారా పరిశోధన ఫలితాలను పరిశ్రమలకు అందిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో దేశంలో 33వ స్థానంలో ఉన్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ద్వారా రూ.2 కోట్ల విలువైన పరిశోధనలు జరుగుతున్నాయని, బోరియం సంస్థ, స్కూల్ ఆఫ్ ఫార్మసీల భాగస్వామ్యంలో ఉపయుక్తమైన పరిశోధనలు చేపట్టాలని సూచించారు. బోరియం సంస్థ వ్యవస్థాపకుడు మూలాగుంట శివరామకృష్ణ మాట్లాడుతూ సౌందర్య సాధనాలలో ఉపయోగించే మూల పదార్థాల కోసం ఇతర దేశాలపై అధికంగా ఆధారపడుతున్నామని ఆ పరిస్థితిని మార్చి కొత్త తరం ఉత్పత్తులను దేశీయంగా తయారు చేయడం లక్ష్యంగా గీతం విశ్వవిద్యాలయంతో సంయుక్త అధ్యయనాలు చేపడతామన్నారు. నానో స్ట్రక్చర్డ్ లిపిడ్ కెరియర్స్ (ఎన్ఎల్‌సి)లపై జరిపే అధ్యయనాల ద్వారా రానున్న మూడేళ్లలో గీతం సహకారంతో 30కి పైగా పేటెంట్లను రిజిస్టర్ చేయాలన్నదే తమ ప్రణాళిక అని తెలిపారు. ఈ అధ్యయనాల ద్వారా కొత్త తరం కాస్మెటిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడానికి కృషిచేస్తామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ బోధన, పరిశోధనలలో ఫార్మసీ స్కూల్ అగ్రగామిగా ఉంటుందని జాతీయ స్థాయి గుర్తింపు పొందారని తెలిపారు. బోరియం వంటి సంస్థతో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తితో ఉన్నామని వెల్లడించారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీలతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం నిర్వహించిన ఎస్ఎస్‌ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్)లో భాగంగా కార్యక్రమాలు జరిగే వేదికలను సందర్శించారు. ముందుగా మధురవాడ ఐటీ హిల్స్ నెం.3 వద్ద హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న బారికేడ్ నిర్మాణ పనులను, లెవెలింగ్ పనులను పరిశీలించారు. అనంతరం హరిత రిసార్ట్ పక్కనున్న స్థలంలో కాగ్నిజెంట్ సంస్థ భూమిపూజకు సంబంధించిన వేదికను సందర్శించి అక్కడ ఏర్పాట్లను గమనించారు. కాగ్నిజెంట్ ప్రతినిధులు, అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు ఎక్కడివరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. సమయం తక్కువ ఉన్నందున అధికారులు, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం రుషికొండలోని ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ హాలును పరిశీలించారు. అక్కడ జరగనున్న వైజాగ్ ఎకనామిక్ రీజియన్ సమావేశం, ఇతర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వారి వెంట వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

## రెండు రోజుల్లో పరిష్కారంకానున్న 'ఇండిగో' సమస్య

9వ పేజీ తరువాయి ..

విమాన సర్వీసుల రద్దు తగ్గుతూ వస్తోందని మిగిలిన ఎయిర్‌లైన్స్ సేవలు యధావిధిగా కొనసాగుతున్నాయని తెలియజేశారు. ప్రయాణికులకు 21 లగేజిలు అప్పగించామని మరో 6 బ్యాగులు ప్రయాణికుల ఇంటికే బద్రంగా పంపిస్తామని ఆయన తెలియజేశారు. రద్దు అయిన విమానాల ప్రయాణికులకు ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా పూర్తి మొత్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ప్రయాణికులకు విమానసర్వీసులపై సమాచారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్, బీపీఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ ఆర్ ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్) పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ కోరారు. బుధవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్, బీపీఎస్ లపై వీఎంఆర్డీఏ పరిధిలోని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఎల్టీపీలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీఎంఆర్డీఏ పరిధిలోని భవన స్థల యజమానులచే దరఖాస్తు చేయించే బాధ్యతను అధికారులు, ఎల్టీపీ లు తీసుకోవాలన్నారు. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి అనధికార లేఅవుట్లు, భవన నిర్మాణాలను గుర్తించి సంబంధిత స్థల, భవన యజమానులు సద్వినియోగం చేసుకొని.. తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్ తేజ్ భరత్ కోరారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ రెండింటికీ సంబంధించిన దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ bps.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో స్వయంగా గాని లేదా అధీకృత ఎల్టీపీల ద్వారా గాని సమర్పించాలన్నారు. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా, ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లధన కుబేరుడు.. శ్రీనివాసుడు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)


మంచి హోదా కలిగిన ప్రభుత్వ ఉద్యోగం ఆపై లక్షల్లో నెలవారి జీతాలు ఇవి సరిపోదన్నట్లు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ లక్షల్లో లంచాలకు అలవాటు పడి నాలుగుసార్లు అవినీతి నిరోధక శాఖకు చిక్కిన నల్లధన కుబేరుడు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మాజీ చీఫ్ ఇంజనీర్ సబ్బవరపు శ్రీనివాసరావు అక్రమస్తులు తవ్వేకొద్ది బయటకొస్తున్నాయి. తాజాగా విశాఖపట్నం విశాలాక్షి నగర్లో బివికే హై స్కూలు ఎదురుగా ఉన్న అపార్ట్మెంట్లో శ్రీనివాసరావు ఉంటున్న ఫ్లాట్‌లో అవినీతి నిరోధక శాఖ విశాఖ డీఎస్పీ బివిఎస్ఎస్ రమణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పి పాత్రికేయులకు వివరాలను వెల్లడించారు. గిరిజన సంక్షేమ శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సబ్బవరపు శ్రీనివాసరావు విజయవాడలో ఈ ఏడాది ఆగస్టు 7వ తేదీన ఒక కాంట్రాక్టర్ వద్ద 25 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికినట్లు తెలిపారు. అనంతరం ఆగస్టు 31వ తేదీన ఆయన రిమాండ్ లో ఉండగానే రిటైర్డ్ అయ్యారన్నారు. ఇప్పుడు తాజాగా విశాఖలో అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించి సోదాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. అయితే ఇప్పటికే ఈయన 2001 లో ఒక ఎస్సెట్ కేసు,2010లో ఏసీబీ ట్రాప్ కేసు, ఈ సంవత్సరం ఆగస్టులో 25 లక్షల రూపాయలు లంచం తీసుకున్న, తాజాగా అక్రమాస్తుల కేసు మొత్తం ఇప్పటికి నాలుగు కేసులు నమోదు అయ్యాయని ఆయన వెల్లడించారు. విశాలాక్షి నగర్‌లో రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్లో సోదాలు నిర్వహించి పలు పత్రాలు స్వాధీనం చేసుకున్నామని, ప్రభుత్వ రేటు ప్రకారం సుమారు కోటి రూపాయల ఆస్తులు ఉన్నట్లు గుర్తించామన్నారు.

### రిటైర్డ్ అయిన వదిలేది లేదు ..

మాజీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు అక్రమ ఆస్తులు తదేకొద్దీ బయట పడుతున్నాయని, దీనిలో భాగంగా బంధువులు స్నేహితుల ఇళ్లలో సోదాలు జరుగుతున్నాయన్నారు. ఆయన రిటైర్డ్ అయినప్పటికీ వదిలే ప్రసక్తి లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రమణమూర్తి హెచ్చరించారు. ఇప్పటికే హైదరాబాద్, ఏలూరు, విశాఖపట్నం, విజయనగరం వంటి ప్రధాన నగరాలలో ఏసీబి సోదాలు జరుగుతున్నట్లు ఆయన తెలియజేశారు. కొంతవరకు మెట్ట భూమి,60 సెంట్లు వరకు పల్లం భూమి ఉన్నట్లు లభించిన పత్రాల ద్వారా తెలిసింది అన్నారు. బాధ్యతాయుతమైన అధికారి అయినప్పటికీ అడ్డదారిలో అక్రమాస్తులు సంపాదించడం చట్టరీత్యా నేరం కాబట్టి మరోమారు ఆయనను ఏసీబీ కోర్టులో ప్రవేశపెడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎవరైనా లంచాలు అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి డయల్ చేసి వివరాలు తెలియజేయవచ్చని, ఫిర్యాదు దారుని వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎసిబి డిఎస్పి వెల్లడించారు.

## బీచ్ రోడ్డులో అగ్నిప్రమాదం

**అపార్ట్మెంట్లోని 9వ అంతస్తులో మంచంపై దీపం పడి వ్యాపించిన మంటలు -దట్టమైన పొగతో ఆందోళన చెందిన స్థానికులు -మంటల్ని అదుపు చేసిన రెండు ఫైరింజన్లు -ఘటనా స్థలానికి చేరుకుని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ బాగ్జి**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమా దం సంభవించింది. బీచ్ రోడ్‌లోని ఓ అపార్ట్ మెంట్‌లో ఫ్లాట్ నుంచి అగ్నికీలలు ఎగసిపడటంతో అపార్ట్ మెంటు వాసులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది.. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విశాఖ బీచ్ రోడ్డులోని నోవాటెల్ హొటల్ వెనుక ఉన్న ఫార్చ్యూన్ బీచ్ ఫ్రంట్ అపార్ట్మెంట్లోని ఫ్లాట్ నంబర్ 905లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఉదయం 7గంటల సమయంలో ఆ ఫ్లాట్లోని ఒక వృద్ధురాలు దేవుడికి దీపం పెట్టుకోగా, తలుపులు తెరిచే ఉండడంతో సమీపంలో ఉన్న మంచంపై ఆ దీపం పడి మంటలు వ్యాపించాయని సహచర అపార్ట్మెంట్ వాసులు గుర్తించి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేశారు. అపార్ట్మెంట్ మొత్తం దట్టమైన పొగ కమ్ముకోవడం తో అందులో నివసిస్తున్న వారంతా భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ఎస్.రేణుకయ్య, ఏడీఎఫ్ వో వరప్రసాద్ ఆధ్వర్యంలో రెండు ఫైరింజన్లు సంఘటనా స్థలానికి చేరుకుని, సహచర సిబ్బంది సహాయంతో మంటల్ని అదుపు చేశాయి. 9వ అంతస్తులోని ఫ్లాట్ సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. స్పాంజ్ బెడ్పై దీపం పడడంతో 905 ఫ్లాట్ మొత్తం మంటలు వ్యాపించి, సీలింగ్, ఇంటీరియర్ మొత్తం దెబ్బతిందని, అంతకు మించి మరెలాంటి భారీ నష్టం జరగలేదని అధికారులు అంచనా వేశారు. సీపీ బగ్చీ సహా మహారాణిపేట పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్‌తో పాటు వివిధ విభాగాలఅధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు.



## విశాఖ పశ్చిమ వైకాపాలో ఘర్షణలు

**-గాయపడ్డ 58వ వార్డ్ కార్పొరేటర్ లావణ్య తండ్రి కృష్ణ**

గాజువాక,డిసెంబర్ 10,ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మింది క్యాంపు కార్యాలయంలో జరిగిన కోటి సంతకాల సేకరణ ముగింపు సమావేశంలో వైసీపీ నేతలు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో జీవీఎంసీ 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, ఆమె తండ్రి కృష్ణలు గాయాలు పాలు కావడంతో వైద్యం కోసం షీలా నగర్ లోని కిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. అదే పార్టీకి చెందిన వంగ శ్రీను, చిన్న సత్యనారాయణ రెడ్డిలు దాడికి పాల్పడడంతో కార్పొరేటర్ లావణ్య తలకి గాయం కావడంతో తండ్రి క్రిష్ణ కు వెన్నుముఖకు గాయాలు కావడం వలన కిమ్స్ ఆసుపత్రికి తరలిరించారు. సమాచారం మేరకు గాజువాక పోలీసులు వంగ శ్రీను, సత్య నారాయణ రెడ్డిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా తన తండ్రి గులిగిందాల కృష్ణ అక్క 58వ వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్యలపై హత్యాయత్నానికి పాల్పడిన చిన్న సత్యన్నారాయణ రెడ్డి,వంగా శ్రీనులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని పార్టీ పరంగా తమకు రక్షణ కల్పించాలని బాధితుల కుటుంబ సభ్యులు వినోద్ కుమార్, కార్తీక్ లు కోరుతున్నారు.

## తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

9వ పేజీ తరువాయి ..

మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంతో పాత గాజువాక జంక్షన్ నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా తరలివెళ్లి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజుకి సంతకాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు సుజాత, మొహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, గుడివాడ లతీష్, పల్లా చిన్నతల్లి, మార్టుపూడి పరదేశి, కోమటి శ్రీనివాస రావు, గౌస్, అచ్చం నాయుడు, నక్క రమణ బాబు, ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, బోగాది సన్నీ, కొణతాల రాము, భూపతిరాజు శ్రీనివాస రాజు, షౌకత్ అలీ, గొందేసి శ్రీనివాస రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, మహాలక్ష్మి నాయుడు, పూర్ణానంద శర్మ, చేగొండి శ్రీను, బొడ్డా గోవింద్, కోమటి శ్రీనివాస రావు తదితరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు వైద్య కళాశాలకు ..

అధికారికి పంపలేదన్న కారణంతో ఎన్ఎంసి 50 అదనపు ప్రవేశాలకు అనుమతించలేదనీ అయన తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జయప్రకాష్ నడ్డాతో చర్చించామనీ మంత్రి తెలిపారు. వైద్య కళాశాలలో అదనపు ప్రవేశాలు కల్పించడానికి సమయం మించిపోయినందున వచ్చే సంవత్సరంలో మొత్తం 100 సీట్లుతో ప్రవేశాలకు ఎన్ఎంసి ముందుగానే అనుమతించిందని మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. పాడేరు వైద్య కళాశాలలో గత ప్రభుత్వం చెప్పుకుంటున్నట్లు ఎన్ఎంసి 150 ఎంబిబియస్ సీట్లకు ఆమోదం తెలపలేదని, కేవలం 100 ప్రవేశాలకు మాత్రమే అనుమతించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో 2024-25లో 50 ప్రవేశాలు జరుగగా వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో 100 ప్రవేశాలు జరుగనున్నాయి.ప్రజారోగ్య రంగంలో గత ఏడాదిన్నర కాలంలో కొంత మేరకు మార్పు తీసుకురాగలిగామని, చేయాల్సింది ఇంకా చాలా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. లక్ష మందికి పైగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిలో బాధ్యతతో కూడిన విధుల నిర్వహణ, జవాబుదారీతనాలను పెంచి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని, దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు.

### ఇంకామెరుగుపడాలి..

కూటమి ప్రభుత్వం చర్యలతో ఈ ఏడాదిన్నర కాలంలో సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవలు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ మెరుగుపడి, సేవల నాణ్యత పెరగడంతో స్పష్టమైన మార్పును తేగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని మంత్రి అన్నారు. ఈ లక్ష్య సాధనకు వివిధ స్థాయిల్లో అధికారులు, వైద్యులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ హితవు పలికారు. ఇటువంటి నిర్లక్ష్యపు ధోరణులతో ప్రభుత్వాసుపత్రులపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని, అటువంటివి పునరావృతం కాకూడదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

### మరో 5 వైద్య కళాశాలల్లో ప్రవేశాలపై మంత్రి ఆదేశం

పిడుగురాళ్లలో కేంద్ర ప్రాయోజిత పథకం(సియస్‌యస్) కింద చేపట్టిన వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలు కల్పించేందుకు తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి డిఎంఇని ఆదేశించారు. ఆ మేరకు అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక సదుపాయాల కల్పనను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, ఎపిఎంఎస్‌డిసి ఎండి గిరీషా, డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సిఇఓ దినేష్ కుమార్, ఏపిశాక్స్ పిడి నీలకంఠారెడ్డి, డిఎంఇ డాక్టర్ రఘునందన్, డిహెచ్ డాక్టర్ పద్మావతి, 10 మంది విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.400 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**



విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

గత 14 నెలలుగా పెండింగ్ లో ఉన్న రూ.400 కోట్ల బిల్లులను వెంటనే చెల్లింపు జరపాలని జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జీవీఎంసీ పరిధిలో వివిధ రకములైన అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లుల బకాయిలు చెల్లించాలని బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్ద ఈ నెల 10 నుండి జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని ధర్నా చేపట్టారు. నిరసనలో వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఎస్టిఎఫ్, జిజిఎంపీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించా లన్నారు. తాము కడుతున్న డిపాజిట్లను ఈఎండి, ఎఫ్ఎస్ డి, ఏ ఎస్ డిలు రెండు సంవత్సరాల కాల వ్యవధి అయిన వెంటనే తమకు అందేలా సాఫ్ట్వేర్ తయారు చేయాలని కోరారు. పద్ధతి ప్రకారం కాంట్రాక్టు పేమెంట్లు జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదారులో బిల్లులు ఇచ్చే విధానం పూర్తిగా నిలిపివేయాలన్నారు. జీవీఎంసీ బడ్జెట్ ఉన్న వర్కులకు మాత్రమే టెండర్లు పిలవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నిధి పోర్టల్ నుండి జీవీఎంసీకి మినహాయింపు ఇవ్వాలని కోరారు. జీవీఎంసీ వారు చెల్లింపులు జరిపిన లిస్టును జీవీఎంసీ అకౌంట్స్ అధికారులు పోర్టల్ లో పొందుపరచాలని చెబుతూ పై పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు టి వీరారెడ్డి, ఆర్వీ రమణారావు, వైస్ ప్రెసిడెంట్ జి సింహాచలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రమేష్,సీహెచ్ బుల్లిబాబు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


यूनियन बैंक | యూనియన్ బ్యాంక్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యలమంచిలి బ్రాంచ్ (06501). మెయిన్ రోడ్డు, యలమంచిలి.

ఫోన్ నెం: 08931-231042 ఇ-మెయిల్: ubin0806501@unionbankofindia.bank.in

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

ఋణగ్రహీతలు: 1. శ్రీ జోరీగల రాజు, S/o జె. అప్పారావు, హెచ్.నెం. 16-176, ధర్మవరం వీధి, ఆర్‌సి క్లబ్ రోడ్డు, యర్రవరం, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055. 2. శ్రీ జోరీగల రాజేష్, S/o. జె. అప్పారావు, హెచ్.నెం. 16-176, ధర్మవరం వీధి, ఆర్‌సి క్లబ్ రోడ్డు, యర్రవరం, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055.
హామీదారులు: 3. శ్రీ కనుపర్తి మోహన సత్య సుబ్రహ్మణ్య వెంకటేశ్వరరావు, S/o. కె ఎం కృష్ణమూర్తి, తారకరామ కాలనీ, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055. 4. శ్రీ నమ్మి అప్పారావు, S/o. ఎస్. శ్రీ రాములు, హెచ్.నెం.11-33, గొల్లవీధి, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055.
డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా యలమంచిలి బ్రాంచ్ (6501) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 29.10.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 06.11.2025 నాటికి రూ. 3,25,260.22 (అక్షరాల మూడు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 & 2 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్-HLPGN | 065030100031140 | రూ. 3,11,678.44 | రూ. 13,581.78 | 0.00 | రూ. 3,25,260.22 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ జోరీగల రాజు & శ్రీ జోరీగల రాజేష్, తేది 12.10.2010న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: అనకాపల్లి జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ., యలమంచిలి గ్రామం & పంచాయితీ, యలమంచిలి మండలం, 9వ వార్డు, 16వ బ్లాక్, పంచాయతీ రోడ్డుకు దక్షిణం వైపు, ఆర్.సి. క్లబ్ రోడ్డు, సమీప డోర్ నెం. 16-176, సర్వే నెం. 388-3 లో 362,944 చ॥గ॥ లేదా 303.468 చ॥మీ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సెమీ-ఫినిష్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: గంటా విజయ మణికి చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ సి సి రోడ్డు మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ, పడమర: జి అప్పారావు మరియు ఇతరుల యొక్క స్థలం మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ, ఉత్తరం: పంచాయతీ సి సి రోడ్డు మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 3,25,260.22 (అక్షరాల మూడు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది.

మీరు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు అర్హతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 10.11.2025, స్థలం: యలమంచిలి — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 30.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 30.12.2025, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 30.12.2025, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 30.12.2025, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| రాజమండ్రి-2 బ్రాంచ్ మెస్సర్స్ ఈశ్వర్ సంకల్ప్ డెవలపర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ అరిమండ దుర్గా రామకృష్ణారెడ్డి, తండ్రి : అరిమండ కనక రెడ్డి & లేటు శ్రీమతి అరిమండ కళ్యాణి, భర్త: అరిమండ దుర్గా రామకృష్ణారెడ్డి బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.19,15,34,774.80 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఏరియా షెడ్యూలు : తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్య జాయింట్ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ ఏరియా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, రాజమండ్రి రూరల్ ఏరియా, పిడింగొయ్య గ్రామ పంచాయితీ, వి.ఎల్.పురం ఎస్.నెం.308 మరియు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వి.ఎల్.పురం ఎస్.నెం.306/1 లోని మొత్తం 10288.55 చ॥గ॥లు విస్తీర్ణంలో 5967.36 చ॥గ॥లు బిల్డర్/డెవలపర్ వాటా లోని 3200 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఈశ్వర్ సంకల్ప్ హోమ్స్" నందు 69 ఫ్లాట్స్ (అసంపూర్తిత ఫ్లాట్స్)తో సి.డి.ఇ.ఎఫ్ & ఎమెనిటీస్ బ్లాక్స్ లోని కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో కలిపి 89045 చ॥అ॥ సూపర్ బిల్టప్ ఏరియాతో మరియు సి.డి.ఇ.ఎఫ్ & ఎమెనిటీస్ బ్లాక్స్ లోని స్టిల్ట్ ఫ్లోర్స్ నందు 5520 చ॥అ॥లు కార్ పార్కింగ్ (69 ఫ్లాట్స్‌కు ఒక్కో ఫ్లాట్‌కు 80 చ॥అ॥ల చొప్పున కార్ పార్కింగ్) విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. "ఎ.బి.సి.డి.ఇ.ఎఫ్ మరియు ఎమెనిటీస్ బ్లాక్స్" లోని బిల్డర్ వాటాలోని మొత్తం 110 ఫ్లాట్లలో, సి, డి, ఇ, ఎఫ్ మరియు ఎమెనిటీస్ బ్లాక్స్ లోని 69 ఫ్లాట్లు బ్యాంకునకు తనఖా పెట్టబడ్డాయి. బ్లాక్-సి లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం. 101,102,103,104,106, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201, 202, 203, 204, 206, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.501, 502, 503, 504, 505, 506. బ్లాక్-డి లో: మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201,203, 204, 206, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 401, 402, 403, 404, 405, 406. బ్లాక్-ఇ లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం. 101,102,103,104,105,106, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 202, 205, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 301,306, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.401, 402, 403, 404, 405,406, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 501,502,503, 504, 505, 506. బ్లాక్-ఎఫ్ లో: మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201, 202, 203, 204, 206, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 301,303,304,306, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 401,402,403, 404,405,406, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.503. ఎమెనిటీస్ బ్లాక్ లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 302, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.401, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.502. | రూ. 17.00 కోట్లు | రూ. 1.70 కోట్లు |

ఆస్తి తనిఖీ తేది & సమయం: 26.12.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 500 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 5,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 10.12.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్




# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు ఒప్పుకొనేది లేదు: మాజీ మంత్రి అమర్నాథ్

**చోడవరం, డిసెంబరు 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేసేందుకు ఒప్పుకునేది లేదని మాజీ మంత్రి,జిల్లా పార్టీ అధ్యక్షుడు చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు న్యాయం చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలు నిర్మిస్తే, తదుపరి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు సంస్థలకు ధారా దత్తం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేసి పేదవారికి అండగా నిలిచేందుకే వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అపూర్వ విజయాన్ని సాధించింది.రెండు నెలలుగా కొనసాగుతున్న ఈ భారీ కార్యక్రమం ఇప్పుడు ముగింపు దశకు చేరుకోగా, సేకరించిన కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీ కార్యాలయానికి తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ సాధారణ కార్యక్రమం కాదన్నారు. ప్రజల కోపం, ఆవేదన, ఆత్మగౌరవం కలిసిన మహా ఉద్యమం అన్నారు యువత, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, మేధావులు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు.ప్రజలే సంతకాల బాట పట్టారు. ప్రతి సంతకం ఒక గళం.. ప్రతి గళం ఒక హెచ్చరిక.. ప్రతి హెచ్చరిక ఒక సంకల్పం అన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేదల సొత్తు.. వాటిని ప్రైవేట్‌కు అప్పగించడాన్ని ఒప్పుకోమని ప్రజలంతా హెచ్చరించారన్నారు. నియోజక వర్గంలోని ఒక్కో గ్రామం.. ఒక్కో వాడ..ఒక్కో ఇంటి వద్ద సంతకాలు ఉప్పొంగిన ప్రజా గర్జనలా మారాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంకితభావంతో నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే నిర్ణయం పేదల స్వప్నాలను నేరుగా లక్ష్యంగా చేసుకున్నదన్న భావన ప్రజల్లో బలపడిందన్నారు. దీంతో ఈ కార్యక్రమం పార్టీ పరిమితులను దాటి ప్రజా ఉద్యమంగా మారిపోయిందన్నారు. వైఎస్ఆర్ సీపీ క్యాడర్ అంతా నియోజకవర్గంలో తిరిగి, సమావేశాలు నిర్వహించి, పార్టీ శ్రేణులను చైతన్యపరచడంతో సంతకాల సేకరణ ఉద్యమంలా మారిందన్నారు. ఉత్సాహంతోనే కోటి సంతకాల లక్ష్యాన్ని మాత్రమే కాదు, అధిగమించే స్థాయిలో ముందుకు దూసుకెళ్లిందన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్న ఆవేదన ప్రజల్లో తీవ్రంగా నెలకొంది.ఆ ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమాన్ని ప్రజల్లోకి వైఎస్ఆర్సిపి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పంపిన కోటి సంతకాలు. భవిష్యత్తులో పేదల విద్య హక్కును కాపాడిన చెరగని సంతకాలుగా ఈ పోరాటం గుర్తుండిపోతుంది అని అన్నారు. ఈ సందర్భంగా సహకరించిన సంతకాల పుస్తకాలను కార్యకర్తలు నాయకులు సమక్షంలో అనకాపల్లి పార్టీ కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు, జడ్పిటిసిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## కళాశాల వేడుకలో విద్యార్థుల కోలాహలం

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సంతోషంగా గడిపారు ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడానికి అహర్నిశలు శ్రమపడితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు . ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు గణనీయంగా పెరిగాయని, అందుకు సహకరించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పలు రకాల నృత్యాలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కు భూములు ఇచ్చేది లేదు.. రైతులు.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలం లోని నెల్లి పూడి గ్రామానికి చెందిన రైతులు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ నరసింహమూర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం ఆర్సెలార్ మిట్టల్ నిప్పున్ స్టీల్ ప్లాంట్ కు 2020 ఎకరాలు సేకరించారు. పైగా ఇప్పుడు మరలా ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కొరకు 440 ఎకరాలు నెల్లి పూడి రెవెన్యూ లో సేకరించడానికి పూనుకోవడం రైతులకు అన్యాయం చేయడమే అవుతుందని తెలిపారు. అభివృద్ధి పరిశ్రమలు పేరు చెప్పి వందల ఎకరాలు కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడమే పనిగా కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకున్నారు, వెంటనే ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియ నిలుపుదల చేయాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులు యొక్క అంగీకారం లేకుండా రైతులు భూములలో కలెక్టర్ కూడా అడుగు పెట్టకూడదని తెలుపుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, రైతు నాయకులు టి.పేర్రాజు, టి.అప్పలరాజు, ఎం.రమేష్ రాజు, కె.నానాజీ, టి.జోగిరాజు,ా ు.వెంకటరమణ, అప్పారెడ్డి, శేషారెడ్డి, రాజారావు, టి.వెంకటరాజు, ఎం.సూర్యచంద్రరాజు, టి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ వేయాలి: యుటిఎఫ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల తరఫున రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ మండల నాయకులు నిరసన నిరసన తెలియజేసి అనంతరం నక్కపల్లి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సర్వీస్ లో చేరి 20 ,30 ఏళ్లు గడిచిన వారికి కూడా టీచర్ అర్హత పరీక్ష టెట్ కచ్చితంగా పాస్ అవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులంతా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆంధ్రా సివిల్స్ గా పేరొందిన డీఎస్సీ పరీక్ష లో సెలెక్ట్ అయ్యి 20, 30 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులను, ఉన్నట్టుండి టెట్ లో అర్హత సాధించాలని, లేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో , రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గారా రాజబాబు, ప్రధాన కార్యదర్శి కళింగ సతీష్, గౌరవ అధ్యక్షులు డి ఆర్ కే శాస్త్రి, సహాధ్యక్షులు ఆర్. చిరంజీవి, జిల్లా గౌరవాధ్యక్షులు పంపన బోయిన వెంకట్రావు, జకీర్ అలీ, సత్యనారాయణ, నానాజీ, శ్రీకాంత్, దేవానంద్ తదితర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శత శాతం ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.. కె జి.బి.వి.కళాశాల సందర్శన.!**


**నక్కపల్లి, ప్రభాతవార్త**



పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నక్కపల్లి కె జి బి వి కళాశాల ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సందర్శించారు. విద్యార్థినులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వారికి అందిస్తున్న బోధన గూర్చి అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులలో భారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. లక్ష్యసాధనే ద్యేయంగా చదువుకోవాలని, జీవితంలో చక్కగా స్థిరపడాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఉద్బోదించారు. కేజీబీవీ పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ విద్యార్థినులతో మాట్లాడి సందర్భంలో వారు చెప్పిన సమాధానం మురిసిపోయారు. వారిని చూసి సంతోష వ్యక్తం చేశారు. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లాలని ఆలోచన వద్దు సెలవులు పక్కనపెట్టి మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆలోచనతో పాఠశాలలో ఉండి చదువుకుంటే మంచిదని, ఈ సందర్భంగా వారిని సూచించారు. కళాశాలకు వచ్చిన ఆమెకు వైస్ ప్రిన్సిపాల్ వారా నాగలక్ష్మి పలు విషయాలు తెలియజేశారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు ఆర్డిఓ వివి రమణ, అదనపు విద్యాశాఖ అధికారి అప్పారావు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ఈ నెల 12న కలెక్టరేట్ ధర్నా

**చోడవరం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రీస్కూల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చోడవరంలో ధర్నా కరపత్రాన్ని అంబేద్కర్ భవన్లో వారు విడుదల చేశారు. అంగన్వాడీలకు 2019 నుండి వేతనాలు పెరగనందున అంగన్వాడీలు వేతన సమస్యలు పరిష్కారం కోసం 2023 డిసెంబర్లో 42 రోజులు చారిత్రక సమ్మె నిర్వహించినప్పటికీ అప్పటి ప్రభుత్వం 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్ ఇచ్చిందన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం సరికాదు: నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం సరికాదని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నర్సీపట్నం నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజాఉద్యమ కార్యక్రమంకు సంబంధించిన సంతకాలను బుధవారం ప్రత్యేక వాహనాల్లో జెండా ఊపి జిల్లా పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తీవ్రంగా నిరసిస్తూ నర్సీపట్నంలో ఈ ఉద్యమాన్ని చేపట్టామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 61 మంది తమ మద్దతు ఇచ్చారని చెప్పారు. గత వైసిపి హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు శోభా హైమావతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, చిక్కాల రామారావు, వైసీపీ ఎంపిపిలు, కౌన్సిలర్లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే, ఉషుపై విద్యార్థినీలకు శిక్షణ

**నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త**



నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే, ఉ షులో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవి.మాధవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ పిడిలు కే.రమేశ్, ఎ. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సీనియర్ నేషనల్ మెడలిస్టులు తేజస్విని, మోనికలు విద్యార్థినీలకు ప్రాథమిక నుండి ఆధునిక స్థాయి వరకు పటిష్టమైన శిక్షణ అందించారు. ఈ శిక్షణలో బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి మాట్లాడుతూ ఈ శిక్షణ బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## సీఐటీయూ మహాసభల విజయవంతానికై విరాళ సేకరణ

**నర్సీపట్నం,డిసెంబర్ 10,ప్రభాతవార్త**



నర్సీపట్నం ఇందిరా మార్కెట్ ముఠా కార్మిక సంఘం(సీఐటీయూ) ఇందిరా మార్కెట్,పాత బస్టాండ్, సరస్వతి ప్రెస్ రోడ్డులోని షాపులు, ఆటో కార్మికులను కలిసి సీఐటీయూ అఖిల భరత మహాసభలు జయప్రదంకు విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కార్మికులు పక్షాన నిరంతరం పోరాడుతున్నా సీఐటీయు జాతీయ మహాసభలు మొదటి సరిగా విశాఖపట్నంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు అన్ని రాష్ట్రాలండి, విదేశాలుండి 2000 మంది కార్మిక ప్రతినిధులు వచ్చి కార్మికులు ఎదుర్కొనే సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటాలను రూపొందిస్తారన్నారు. జనవరి 4 ఆదివారం ఆర్కే బీచ్లో 2లక్షల మందితో బహిరంగ సభ, డిసెంబర్ 27వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు కల్చరల్ ప్రోగ్రాం జరుగుతాయన్నారు. సినీనటులు ప్రకాష్ రాజ్, కమలహసన్, గాయకులు గోరేటి యాంకన్నా, సుద్దాల అశోక్ తేజ, మంగ్లీ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. కావున కార్మికులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి.శివ, ముఠా నాయకులురాము, శేషు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూసే బాధ్యత అధికారులదే..

**ఎలమంచిలి, డిసెంబర్ 10 ,ప్రభాతవార్త**

నియోజకవర్గం అచ్చుతాపురం వన్ స్టాప్ కార్యాలయంలో నాలుగు మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈఓఆర్డిలు, పలు శాఖలు అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇళ్ల స్థలాల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అన్న దానిపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదవారికి ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో నివేదిక ఇవ్వమని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో గత వైసిపి హయాంలో కూడా అర్హులైవారైనప్పటికీ పెన్షన్లు తీసేసినందున అలా జరగడానికి కారణాలు అదే విధంగా కొత్త దరఖాస్తులు చేసుకున్న పెన్షన్ లబ్ధిదారులు వివరాలు గురించి పూర్తి సమాచారాన్ని తీసుకున్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. పార్టీలకతీతంగా అర్హులు ఎవరైనా ఉంటే పెన్షన్ వారికి పెన్షన్ ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందరికీ చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో ఏఏ పనులు జరుగుతున్నాయి అవి ఎంతవరకు వచ్చే అన్నది పూర్తిస్థాయిలో సమాచారాన్ని తన ముందు ఉంచాలని అన్నారు. నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.



## ఎలమంచిలి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

**ఎలమంచిలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఎలమంచిలి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మల్ల కొండబాబు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు, ఎల్లపు రాజు, బీసెట్టి లక్ష్మణరావు, బి సాంబమూర్తి పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి డిసెంబర్ 10 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజవర్గ స్థాయి జనవాని కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ వివిధ సమస్యలపై వచ్చిన వారి వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒకసారి జనవాని కార్యక్రమానికి వచ్చి సమస్య పై అర్జీ పెట్టినచో మరొకసారి వారు రాకుండా ఆ సమస్యను పరిష్కరించడమే జనవాని కార్యక్రమం ముద్దు ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా అధికారులతో సాధ్యమైనంత వరకు ఇక్కడే పరిష్కరించే వాటిని పరిష్కరించాలని ఒకవేళ సమస్య ఇక్కడ పరిష్కారం కాకపోతే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండలరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు,గంధం శివ, లాలం సోమనాయుడు, రాజు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 15.26 కోట్లుతో 26 కిలోమీటర్ రోడ్లు అభివృద్ధి: ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



పట్టణంలోనే జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం లోనే పాడైపోయిన పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 15.26 కోట్లు నిధులు మంజూరు చేయడంతో మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు . నియోజకవర్గంలోని పంచాయతీ రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్న ఏటికొప్పాక, నాగవరం రోడ్డుకు ఈ నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రాజు కోడూరు అప్పారాయుడుపాలెం పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇవి కాకుండా పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణానికి 25 నుండి 30 కోట్లు వ్యయం కానున్నదని అన్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు పాల్గొన్నారు.

## కోటి సంతకాల ఉద్యమం..

**- 107 పంచాయతీల నుండి 50 వేలు సంతకాలను సేకరణ..**

**ఎలమంచిలి డిసెంబర్ 10 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణములో గల వైసీపీ కార్యాలయం నుండి నియోజకవర్గంలోని 107 మండలాల నుండి 50వేల సంతకాలు సేకరించి వాటిని ర్యాలీగా బయలుదేరి జిల్లా వైసీపీ కార్యాలయానికి అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోదుపు గోవిందు, బోద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సూర్యారావును సన్మానించిన "పోతంశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తిరుమల తిరుపతికి పిల్లి సూర్యనారాయణ కలసి పాదయాత్ర తో వెళ్తున్న గోవిందలు సోమవారం రాత్రికి నక్కపల్లి చేరారు. ఆ సందర్భంగా సూర్యనారాయణను పది సంవత్సరాలుగా కాలినడకన వెళ్తున్న ఆయనను సత్కరించారు. నక్కపల్లి లో వారిని కలిసిన కాగిత గ్రామ వాస్తవ్యులు పోతంశెట్టి బాబ్జీ తమ ఇంటి ఆతిథ్యాన్ని స్వీకరించమని గోవిందలను కోరారు. వారి మాట మేరకు మంగళవారం ఉదయం చినదొడ్డుగల్లు. గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు దంపతుల నివాసంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పదవసారి పాదయాత్రతో తిరుమల కోనేటిరాయిని దర్శించుకోవడానికి వెళ్తున్న (71) సంవత్సరాల పిల్లి సూర్యనారాయణ ను కుటుంబ సమేతంగా సత్కరించి తాంబూలం అందజేసి వారి ఆశీస్సులు పొందారు. వీరితోపాటు పాదయాత్రలో ఉన్న 9మంది గోవిందలకు తాంబూలాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ తీర్థయాత్రలకు పాదయాత్రతో ఎవరు వెళ్తున్నా వారికి నా శక్తి మేరకు ఆతిథ్యం ఇవ్వడం తన అలవాటు అన్నారు. కార్యక్రమంలో గోవిందులు దాడినాయుడు, ఎల్లపు వెంకట రమణాజీ, వేగి కోటేశ్వరరావు, వేగి సూర్యనారాయణ, మల్ల త్రినాథ్, బుద్ధ సత్యనారాయణ, భీశెట్టి జగదీష్, నవీన్, హేమంత్ బాబ్జి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

11-12 pg 9.qxd:11-12 pg 9.qxd 1/1/02 6:26 AM Page 1



# జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ గుర్తింపు



ఆమెకేమో చదువుకోవాలని కోరిక.. కానీ సొంతూళ్లో హైస్కూల్ లేదు. అయినా చదువు ఆపలేదు. జంతువుల గురించి తెలుసుకోవడం ఎంతో ఇష్టం. అక్కడా ఆంక్షలే. ఈ సవాళ్లను అధిగమించి జంతు సంరక్షకురాలిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు ప్రేమ్ కన్వర్ శక్తావత్. రాజస్థాన్, కోటాలోని అటవీశాఖలో అసిస్టెంట్ ఆఫీసర్గా పనిచేస్తున్నారు ప్రేమ్ కన్వర్.

తన బాల్యాన్ని మధ్యప్రదేశ్లోని నీముచ్ జిల్లాలోని జమునియా రావు గ్రామంలో గడిపారు. ఊరి బడిలో ఎనిమిదో తరగతి వరకు మాత్రమే ఉంది. పై చదువుల కోసం బయటకు వెళ్లడానికి ఇంట్లో అనుమతించలేదు. దాంతో ప్రైవేటుగానే, పన్నెండో తరగతి పూర్తి చేశారు. మొదటి నుంచీ అడవుల గురించి ఆసక్తిచూపేవారు ప్రేమ్. పుస్తకాల్లో చదివినవి ప్రత్యక్షంగా చూడాలని అనుకునేవారట కానీ చిన్నప్పుడు ఇంట్లో అనుమతించేవారు కాదు. కొన్నాళ్లకు వీళ్ల కుటుంబం రాజస్థాన్లోని చిత్తోడ్గఢ్కు మారింది. అక్కడే డిగ్రీ కళాశాలలో చేరారు. ఈ సమయంలో, అటవీశాఖలో ఉద్యోగానికి ఎంపికై.. 2011 భైన్స్రోర్గఢ్లో ఫారెస్ట్ గార్డ్గా బాధ్యతలు తీసుకున్నారు.

**విదేశాల్లో శిక్షణ ...** భైన్స్రోర్గఢ్ అభయారణ్యంలో పనిచేస్తున్నప్పుడు మొసళ్లు సహా అనేక ప్రమాదకరమైన జంతువులను రక్షించారు ప్రేమ్. మొసళ్ల రెస్క్యూ టీమ్లో ఏకైక మహిళ ఈమె. అయినా అద్భుతమైన ధైర్యాన్ని చూపేవారు. ఈ శాఖకు మొదట్లో సరైన వనరులు లేవు. తాత్కాలిక పద్ధతులను ఉపయోగించి రెస్క్యూలు నిర్వహించేవాళ్లం. మాతోపాటు అడవి జంతువులూ గాయపడేవి. కానీ ఇప్పుడు వనరులు అందుబాటులో ఉండటంతో, రక్షణ చర్యలు సులభయంగా సమావేశానికి హాజరై తన అనుభవాలను పంచుకున్నారీమె. 2024లో ఆస్ట్రేలియాలోని డార్విన్ ప్రభుత్వం ప్రేమ్ను ప్రత్యేకంగా ఆహ్వానించింది. అక్కడ సముద్రం నుంచి ఉప్పునీటి మొసళ్లను రక్షించడం నేర్చుకున్నారు. కోటాలో అటవీశాఖ నిర్మించిన బోను సహాయంతో మొసళ్లను పట్టుకోవడానికి ఆమె ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఏడేళ్లపాటు మొసళ్ల ప్రవర్తన, ఆవాసాలు, అలవాట్లు, కుటుంబంపై దృష్టి సారించి, వాటిని అధ్యయనం చేసి వాటిపై ఒక నివేదికనూ ఇచ్చారు ప్రేమ్. అడవి జంతువుల ఉనికికి సంబంధించిన పాదముద్రలు, గుహలు, గీతలు.. తదితర గుర్తులపైనా అధ్యయనం చేశారు. తన సేవలకుగానూ 2020లో 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' నుంచి 'వైల్డ్లైఫ్ ఫ్రెండ్', 2023లో జరిగిన ఆసియా రేంజర్ కాంగ్రెస్లో 'వన దుర్గ' అవార్డులను అందుకున్నారు. వృత్తిలో భాగంగా ఇప్పటివరకూ మొసళ్లతో సహా 500కు పైగా జంతువులను రక్షించారు ప్రేమ్. దీపాలీ అతుల్ దేవ్కర్ రాసి 'రేంజర్స్: విమెన్ రీషేపింగ్ ది కన్జర్వేషన్' పుస్తకంలో చోటు దక్కించుకున్నారు. □

# నిద్రలేమి వల్లే చదువులో వెనుకబాటు !

వ్యథ



**ఎన్.బి.సుధాకర్రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** మా అమ్మాయి ఉదయం నాలుగు గంటలకు నిద్ర లేచి చదవడానికి బద్ధగిస్తోంది. మంచి ర్యాంకు సాధించి మెడిసిన్ లో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో పేరున్న కాలేజీలో చదువుతోంది. అయితే అక్కడి హాస్టల్లో ఉదయం లేవడం లేదని వార్డెన్ చెప్పడంతో ఇంటికి తీసుకుని వచ్చాము. కాలేజీ మా ఊరిలోనే కాబట్టి మేమే శ్రద్ధ తీసుకుని ఇంటిలో చదివిస్తున్నాము. రోజు రాత్రి 11 గంటల వరకు చదివి పడుకుంటుంది. అయితే ఉదయం నాలుగింటికి లేవడానికి బద్ధకిస్తోంది. బలవంతంగా లేపి టీ ఇచ్చి చదివిస్తున్నాము. అయితే రోజంతా తల నొప్పి వస్తోందని అంటోంది. వారంలో ఒకటి రెండు సార్లు కళ్ళు తిరిగి వంతులు అవుతున్నాయి. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో చదివితే బాగా గుర్తుంటుందని చెప్పినా వినకుండా మరొక గంట నిద్ర పోతాను అంటోంది. క్లాసులో నిద్ర వస్తుందని ఉదయం, మధ్యాహ్నం తినడం తగ్గించి వేసింది.గత మూడు నెలల్లో ఐదు కిలోల బరువు తగ్గింది. ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉంది. ఇప్పుడు 45 కిలోల బరువు ఉంది. ఇంతకు ముందు ఉన్న చురుకుదనం కనిపించడం లేదు. రాత్రి చదివిన విషయాలు కూడా కొన్నింటిని పరీక్షల్లో మరచి పోతున్నది. ఈ నేపద్యంలో ఆమెను మార్చి బాగా చదివించే మార్గం చెప్పండి. - ఒక సోదరి విశాఖపట్నం



**జవాబు :** అమ్మా, అమ్మాయిని మార్చడం కాదు ముందు మీరు మారండి. బ్రహ్మ ముహూర్తం పేరుతో ఆమెను నిద్రలేమి, ఒత్తిడి, ఆహార లేమికి గురి చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంది. ఆమె శారీరక సమస్యలు హెచ్చరికగా భావించండి. తల నొప్పి, వాంతులు, క్లాసులో నిద్రపోవడం లాంటివి నిద్రలేమి, ఒత్తిడి వల్ల అని గమనించండి. ఆహారం తగ్గించడం వల్ల ఆమె శరీరం బలహీనంగా మారింది. బరువు తగ్గి బాడీమాస్ ఇండెక్స్ బార్డర్ లైన్కి వచ్చింది. ఇది ఇంకా తగ్గితే హార్మోన్ల అసమతుల్యత తలెత్తే ప్రమాదం ఉంది. మెడికల్ ఎంట్రన్స్ చదువుతున్న పిల్లలకి ఏడు ఎనిమిది గంటలు నిద్ర తప్పనిసరి. నిజానికి నిద్ర ఏకాగ్రత, జ్ఞాపకశక్తికి ఔషధం లాంటిది. నిద్రలేమి వల్ల మానసిక, శారీరక సమస్యలు వస్తాయి. రాత్రి 11కి పడుకుంటే ఉదయం ఆరు గంటలకు లేవడం అత్యుత్తమం. నాలుగుకు లేవాలి అంటే రాత్రి ఎనిమిది లేదా తొమ్మిదికి పడుకో నివ్వండి. ఎప్పుడు లేచామన్నది ముఖ్యం కాదు. నిద్ర లేచినప్పుడు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడే చదివింది బుర్రకు ఎక్కుతుంది. కాబట్టి విద్య, మానసిక నిపుణులు, డాక్టర్ సలహాలు తీసుకుని జాగ్రత్తగా చదివించండి. మూడు నాలుగు వారాలలో ఆరోగ్యం బాగుపడుతుంది. చదువులో రాణిస్తుంది. □

# ఉన్నది చాలును..



ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతు న్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు. అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందే మోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందోళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయ లిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయకర్కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.

- యం.పి.సాయినాథ్

# వెచ్చవెచ్చగా.. అందంగా !



**శీతకాలంలో చలికి నీళ్లలో చెయ్యి పెట్టడానికే బద్ధకిస్తాం. అలాంటిది స్క్రబింగ్, చల్లచల్లగా ముఖానికి మాస్కులు వేయడం లాంటివేం చేస్తాం? అలాగని ఊరుకుంటే చర్మం నిర్జీవమైపోదూ? అందుకే వెచ్చగా వీటిని ప్రయత్నించండి.**

- ఒకటిన్నర టేబుల్ స్పూన్ల ఓట్మీల్కి మూడు స్పూన్ల వేడిపాలు, స్పూను తేనె కలిపి మెత్తని పేస్ట్లా చేయండి. ఆపై ముఖానికి పూతలా వేయండి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో చేతిని తడి చేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దండి. రెండు నిమిషాలు అలా చేశాక కడిగేస్తే సరి. ఈ మాస్క్ మృతకణాలను తొలగించడమే కాదు, చర్మానికి తేమనీ అందిస్తుంది.
- రెండు స్పూన్ల గోరువెచ్చని పాలలో పావు స్పూను పసుపు, టేబుల్ స్పూను తేనె కలిపి ముఖానికి పట్టించండి. పావుగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎరుపుదానికి మందు. ముఖం ఛాయ పెరగడంలోనూ సాయపడుతుంది, పాలు, తేనె తేమనీ అందిస్తాయి.
- మూడు చిన్న క్యారెట్ ముక్కలను తీసుకొని ఉడికించండి. వాటిల్లో స్పూను తేనె వేసి, మెత్తగా మెదపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలపాటు ముఖానికి పట్టించి, ఆపై కడిగేయాలి. చలికాలం ముఖం నిర్జీవంగా మారుతుంది. తిరిగి మెరుపులీనేలా ఈ మాస్క్ పనిచేస్తుంది. □

# చిమ్నీలు వాడుతున్నారా?

వంటగదిలో జిడ్డు పేరుకుపోవడమే కాదు.. ఘాటైన వాసనలూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అలాకాకుండా ఉండటానికి ఈ మధ్య అందరూ చిమ్నీలు ఏర్పాటుచేస్తున్నారు. ఇందలో వాల్మౌంటెడ్, ఇన్బిల్ట్, టెలిస్కోపిక్, డక్టెడ్, డక్ట్లెస్.. ఇలా ఎన్నో రకాలు దొరుకుతున్నాయి. వేలకు వేలు పోసి కొనడమే కాదు.. దాన్ని ఎలా వాడాలో, శుభ్రం చేయాలో కూడా తెలుసుండాలి. అప్పుడే అది ప్రయోజనకంగా ఉంటుంది. ముఖ్యంగా చిమ్నీ ఫిల్టర్స్నీ, గ్రీజ్ ట్రాప్లనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వేణ్నీళ్లు, వంటసోడాతో రుదినద కడిగతే జిడ్డు త్వరగా వదలడమే కాదు మన్నికగానూ ఉంటుంది. ఇక, డక్టెడ్ చిమ్నీల్లో, ఏవైనా అడ్డంకులు ఉండే వాటిని తొలగించాలి. □



# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్పోర్ట్సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్గా, రంగు లతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**


# తెర

# 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న విడుదల



చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయి కలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు రిలీజ్ గురించి మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ ఇచ్చారు.నారి నారి నడుమ మురారి ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం సాయంత్రం 5:49 అని మేకర్స్ ఇప్పుడు ప్రకటించారు. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారు జామున షోలతో ప్రారంభమవుతాయి, కానీ మొదటిసారిగా, ఈ సినిమా సాయంత్రం రిలీజ్ని ఎంచుకుంటోంది. ముహూర్తం ఇంత త్వరగా ఖరారు కావడం టీమ్ ఖచ్చితమైన ప్లానింగ్ని తెలియజేస్తోంది.

# 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47'



'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" చిత్రీకరణ ప్రారంభంఆకట్టుకుంటున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" ఫస్ట్ లుక్తెలుగు చిత్ర పరిశ్రమ లో తమదైన ముద్ర వేసిన విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో రానున్న చిత్రం కోసం సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కుటుంబ కథా చిత్రాల కథానాయకుడిగా వెంకటేష్కి ప్రత్యేక గుర్తింపు ఉంది. విలువలను తెలియజేసే చిత్రాలను తెరకెక్కించడంలో త్రివిక్రమ్ దిట్ట. అందుకే వీరి కలయిక, ప్రకటనతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.వెంకటేష్ సినీ ప్రయాణంలో 77వ చిత్రంగా రూపొందుతోన్న ఈ సినిమాకి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ లోగోని గమనిస్తే.. వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రంలో ఉత్కంఠ రేకెత్తించే అంశాలు కూడా ఉంటాయని అర్థమవుతోంది. 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం:47' ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. వెంకటేష్ ఫ్యామిలీ మ్యాన్ లుక్లో క్లాస్గా కనిపిస్తున్నారు. హృద యాన్ని తాకే భావోద్వేగాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రాబోతోందనే సంకేతాన్ని ఫస్ట్ లుక్ ఇస్తోంది. ఈరోజు హైదరాబాద్లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్రీకరణ మొదలైంది. వెంకటేష్ త్రివిక్రమ్ కలయిక మరోసారి ప్రేక్షకు లందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని అందించడానికి సిద్ధమవుతోంది. వెంకటేష్త్రివిక్రమ్ కలయికలో చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచి చిత్ర పరిశ్రమతో పాటు, సాధారణ ప్రేక్షకు ల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. పైగా త్రివిక్రమ్ శైలి భావోద్వేగాలు, హాస్యం, కుటుంబ విలువ లను మేళవిస్తూ తెరకెక్కించే చిత్రంలో వెంకటేష్ నటిస్తుండటం ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. వెంకటేష్ తో కలిసి, ప్రేక్షకుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే ఒక మంచి కుటుంబ కథా చిత్రాన్ని త్రివిక్రమ్ అందిస్తారనే అంచనాలు ఉన్నాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ పతకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 వేసవిలో భారీగా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్, త్రివిక్రమ్ కలయిక కావడంతో ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పుడు టైటిల్, ఫస్ట్ లుక్ విడుదలతో అంచనాలు రెట్టింపు అయ్యాయి.

# 'నా తెలుగోడు' 12న విడుదల



కానున్న 'నా తెలుగోడు' డ్రీమ్ టీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై హరనాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వం, నిర్మాణంలో తయారైన 'నా తెలుగోడు' సినిమా డిసెంబర్ 12వ తేదీన విడుదల కానుంది. హరనాథ్ పోలిచర్ల హీరోగా, దర్శక నిర్మాతగా రానున్న ఈ చిత్రంలో తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నైరా పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. మల్లి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, శివ సంగీతం సమకూర్చారు. రమణ ఎడిటింగ్ చేయగా, చంద్ర బోస్, గడ్డం వీరు పాటలు రచించారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... హీరోయిన్ సుఫియా తన్వీర్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు. హీరోయిన్ నైరా పాల్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన మీడియా వారి అందరికీ పేరుపేరునా నమస్కారం తెలుపుకుంటున్నాను. దర్శకుడు మహేష్ మాట్లాడుతూ... "హరనాథ్ గారి సినిమాలు మనం ముందుండి చూస్తూనే ఉన్నాము. ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఎంతో ప్యాషన్ తో ఆయన సినిమాలు చేస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటు న్నాను" అన్నారు. మైత్రి నవీన్ మాట్లాడుతూ... "గత 25 ఏళ్లగా హరనాథ్ గారు నాకు పరిచయం. సాధారణంగా అంత బిజీగా ఉండే ఒక వ్యక్తి సంవత్సరానికి ఒక సినిమా తీయడం అనేది చాలా కష్టమైన పని అన్నారు.

# మంచి సస్పెన్స్ థ్రిల్లర్ 'మిస్టీరియస్'



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న 'మిస్టీరియస్' నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్ను గ్రాండ్గా జరుపుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా.. నిర్మాత గారు చాలా పట్టుదలతో తీశారు. సినిమా చేస్తున్న టైంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లు చేశాడు. నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ.. మా డైరెక్టర్ మహితో కలిసి మూవీ చేస్తామని అనుకోలేదు. కానీ, మిస్టీరియస్ అది జరిగింది. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. అందుకే కష్టపడి చేశాం సహ నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ, 'సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్కు చీఫ్ గెస్ట్గా వచ్చిన బ్రహ్మానందం ఫస్ట్ టికెట్ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నేను నటించక పోయినా.. రావడానికి కారణం.. ఈ మూవీ ఎంటైర్ టీంలో నాకు తెలిసిన వ్యక్తి డైరెక్టర్ మహి మాత్రమే. ఇతనికి సంబంధించిన ఒక మెమోరీ పంచుకోవడానికి వచ్చాను.

# 'ఈషా'తో అందరినీ భయపెడతాం..



ఇటీవల లిటిల్హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్గా ..ఈ చిత్రాన్ని డిసెంబరు 25 న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు... కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. .. 'ఈషా' చిత్రం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. కేవలం హారర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ. సినిమా చూసి బయటకు వచ్చిన తరువాత అందరూ కచ్చితంగా భయపడతారు. డిసెంబర్ 25 వరకు మేం సినిమాను ప్రమోట్ చేస్తూనే ఉంటాం. ...బన్నీ వాస్ మాట్లాడుతూ.. ..'నాకు, వంశీకి సినిమాలంటే చాలా ప్యాషన్. అందుకే ఈ ఈష్హా బాధ్యతల్ని దాము గారు మాపై పెట్టారు. డిసెంబర్ 12 అన్నప్పుడు ప్రమోషన్స్కి టైం లేదు కదా? అని భయపడ్డాను. కానీ ఇప్పుడు మా 'ఈషా'ని డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతోన్నాం. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. .. 'ఈషా' కాస్త లేట్ అవుతోంది. భయపెట్టడం లేట్ అవ్వొచ్చు కానీ.. భయపెట్టడం మాత్రం కన్ఫామ్. మేం కచ్చితంగా ఆడియెన్స్ని భయపెడతాం. సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ గారు 'ఈష్హాని అద్భుతంగా తెరకెక్కించారు. త్రిగుణ్, హెబ్బా పటేల్ చక్కగా నటించారు. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని అందరూ చూడండ్డి అని అన్నారు.

# 'అన్నగారు వస్తారు'ఛాలెంజింగ్ మూవీ



ఇలాంటి డిఫరెంట్ సినిమాను మీ ముందుకు తీసుకు రావడం సంతోషంగా ఉంది ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తి స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ యుగానికి ఒక్కడు మూవీ చూసి ఈ హీరో చాలా బాగా నటిస్తున్నాడు డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ కార్తి గారికి నేను పెద్ద అభిమానిని. ఈ విషయం ఆయనకు కూడా తెలుసు. డైరెక్టర్ దేవ కట్టా మాట్లాడుతూ నేను చెన్నైలో పెరిగాను. బాలచందర్, భారతీరాజా గారి సినిమాల ప్రభావం నాపై ఉండేది. డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ ఇటీవల ఒక సందర్భంలో కార్తి గారిని కలిశాను. ఆయన ఎంత మంచి యాక్టరో అంత మంచి వ్యక్తిత్వం ఉన్నవారు. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్ మాట్లాడుతూ మా దగ్గరకు వచ్చే ట్రైలర్ ను మిత్రులకు పంపిస్తుంటా. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ సూర్య గారితో, జ్ఞానవేల్ రాజా గారితో మాకు మంచి అనుబంధం ఉంది. కార్తి గారి పరుత్తి వీరన్ సినిమాకు థియేటర్స్ లో వచ్చిన రెస్పాన్స్ ఇంకా నేను మర్చిపోలేదు.



## ఈపిఎఫ్ కనీస పింఛను పెంచాలని ధర్నా

గరివిడి డిసెంబర్,10 ప్రభాతవార్త

ఉద్యోగుల భవిష్య నిధి పింఛను 9 వేలకు పెంచాలని కోరుతూ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా లో మోడీ సర్కారు వైఖరి పై నిరశన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వ విధానాలపై నిరశన కారులు వ్యతిరేక నినాదాలు చేశారు. కనీస పింఛను 9 వేలకు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం రిటైర్డు ఉద్యోగ, కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని వారు మండిపడ్డారు. ఈ పి ఎఫ్ కనీస పింఛను తొమ్మిది వేలకు పెంచాలని కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆల్ పెన్షనర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతుగా బుధవారం గరివిడి తహశీల్దార్ కార్యాలయం ఎదుట పింఛను దారులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసీల్దార్ చింత బంగార్రాజు కి పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ ఎస్ ఎన్ మూర్తి,జిల్లా అధ్యక్షులు జె.విశ్వనాధరాజు,జిల్లా కోశాధికారి అంబళ్ల గౌరినాయుడు,ఉపాధ్యక్షుడు కంది రామారావు, జి.అప్పలరాజు, షేక్ సలీం,సూరప్పడు తదితరులువినతిపత్రం అందించారు.

## ప్రభుత్వ విధానాలు ఆందోళన కలిగిస్తున్నాయి..మాజీ ఎమ్మెల్యే కడుబండి..



శృంగవరపుకోట,డిసెంబర్10,ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఆందోళన కలిగిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీను వాసరావు తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణలో భాగంగా నియోజకవర్గంలో సుమారు 52వేలు సంతకాలు సేకరించారు. దేవిబొమ్మ జంక్షన్ వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందించాలని కానీ కూటమి ప్రభుత్వం అలా కాకుండా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. భాగంగా ముందుగా దేవిబొమ్మ జంక్షన్లో ఉన్న దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేశారు. నియోజకవర్గంలో ఉన్న జడ్పీటీసీ, ఎంపీపీలు,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ జ్వరాలపై అవగాహన



కొత్తవలస, డిసెంబర్10,ప్రభాతవార్త

వియ్యంపేటలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో వైద్యాధికారి డా.గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు ప్రిన్సిపాల్ ఎస్.వి.ఎస్.లక్ష్మీ ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ జ్వరాలపై అవగాహన కల్పించినట్లు హెచ్.ఎస్.ఈశ్వరరావు తెలిపారు. స్క్రబ్ టైఫస్ మైట్స్ ( చిగ్గర్) అనే చిన్న పురుగులు కరిచినపుడు వచ్చే జ్వర వ్యాధి. స్క్రబ్ టైఫస్ వల్ల అధిక జ్వరం, శరీరం పై నల్లటి మచ్చ ఏర్పడటం, తలనొప్పి,అలసట, వొళ్ళు నొప్పులు, కళ్ళు ఎర్రబడటం, దగ్గు, శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది, వాంతులు, వంటి లక్షణాలు కనబడతాయని తెలిపారు. ఇది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి ఒకరికి రాదని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటు వంటి కీటకాలు కరిచినా,, కుట్టిన వెంటనే దగ్గరలో ఉన్నఆసుపత్రికి వెంటనే వెళ్ళి వైద్య సేవలు చేయించుకోవాలని,హాస్టల్లో డోర్మాటరిలకి మెస్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ.ఎన్.ఎమ్. లక్ష్మీ,గం స్టాఫ్ నర్స్ దీప, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## జీవించే హక్కు అంటే గౌరవంగా జీవించడం : న్యాయమూర్తి బి.కనకలక్ష్మి



శృంగవరపుకోట,డిసెంబర్10,ప్రభాతవార్త..

జీవించే హక్కు అందరికీ సమానమని అయితే గౌరవంగా జీవించా లని ఎస్.కోట సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.కనకలక్ష్మీ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్.ఆర్.సి.ఐ.) అలాగే మండల న్యాయ సేవా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయం మేరకు డిసెంబర్ 10వ తేదీన ప్రతి సంవత్సరం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నుమ జరుపుకుంటున్నామన్నారు. దీని ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా పౌరులకు సామాజిక, రాజకీయ,ఆర్థిక అంశాలలో అందరికీ అవకాశాలు కల్పించడమన్నారు. ఈకార్యక్రమంలో హెచ్.ఆర్.సి.ఐ. జిల్లా కార్యదర్శి యల్లపు సన్యాసిరావు.వార్డు సభ్యుడు డాక్టర్ చిప్పాడ శేషగిరి రావు,కళాశాల అధినేత సీహెచ్ ఆర్కే ప్రసాద్,పలువురు న్యాయ వాదులు పాల్గొన్నారు.

## రావి వలసలో సేవా కార్యక్రమాలు..



చీపురుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం రావి వలస గ్రామంలో చీపురుపల్లి పట్టణానికి చెందిన సత్యరామ డిగ్రీ కాలేజీ లు బుధవారం నాడు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో గత మూడు రోజులుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అంటువ్యాధులు ప్రబలకుండా, పరిసరా పరిశుభ్రత పైన గ్రామస్తులకు ర్యాలీ రూపంలో కల్పించారు. అదేవిధంగా రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్న స్క్రబ్ టైపు జ్వరాలపట్ల గ్రామస్తులను అప్రమత్తం చేశారు. అదే విధముగా గ్రామానికి ఇరువైపులా రోడ్డునకు ఆనుకుని ఉన్న పొదలను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు పి ఓ టీ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు..

## నియోజకవర్గంలో 9.70 కోట్లతో రహదారుల మంజూరు..తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు



చీపురుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారులను అభివృద్ధి పరుస్తూ కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక న్యాయం తీసుకొని రహదారుల నిర్మాణం కొరకు 9.70 కోట్ల రూపాయల ను మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. బుధవారం చీపురుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏ పిఆర్ఆర్ఎస్పి ద్వారా శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కృషితో రహదారుల అభివృద్ధికి రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్య అన్నారు. మేక ముడత మండలం గర్భం గొట్టుపల్లి రోడ్డు నుండి నరసయ్య పేటకు,గుర్ల మండలం ఆనందపురం నుండి పూతక పేట వయా చింతలపేటకు, గుర్ల అప్రోచ్ రోడ్డు నుండి పెదమంచిపేట వరకు, గరివిడి జి జి రోడ్డు నుండి ఇప్పలవలస రోడ్డు వయా రేగటి వరకు రహదారులకు నిధు మంజూరయ్య అన్నారు. గరివిడి మండలం జి జి రోడ్డు నుండి కుమరం రోడ్డు వయా విజయరాంపురం వరకు, గరివిడి జి జి రోడ్డు నుండి తాటి కూడా వయా గడ్డ పోలీసు వరకు రహదారులు మంజూరయ్య అన్నారు. చేరి పేట నుండి గరివిడి రైల్వే స్టేషన్ వరకు, గరివిడి రోడ్డు నుండి తాటి గూడ వరకు రహదారులు మంజూరయ్యాయి అన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం కలిసెట్టిబడి రోడ్డు నుండి పెదనాడపల్లి వయా చిలకరాల బడి వరకు, మండలంలోని లావరు రోడ్డు నుండి మొగదిపేట వయా పత్తికాయ వలస వరకు, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన ఆయన వివరించారు. రహదారుల నిర్మాణంతో ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, పైల బలరాం పాల్గొన్నారు.

## ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తాం.. మాజీ ఎంపీ బెల్లాన



చీపురుపల్లి డిసెంబర్10, ప్రభాతవార్త

మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానం పైన ప్రజల తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రానికి తరలించడం కొరకు కార్యకర్తలు నియోజకవర్గం నాయకుల సారథ్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష, కుమారుడు బొత్స సందీప్, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, బెల్లాన త్రినాథ్, పతివాడ రాజారావు, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం గొర్ల మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని చీపురుపల్లి పట్టణ శివారు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రమునకు ప్రత్యేక వాహనాల ద్వారా కోటి సంతకాల పత్రాలను నాయకులు తరలించారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ.. నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ



నెల్లిమర్ల, డిసెంబర్ 10, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన ప్రభుత్వ కళాశాలలను తాజా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే ప్రజాగ్రహం చవిచూడక తప్పదని మాజీ ఎమ్మెల్యే, వైసిపి సీనియర్ నాయకుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి అధిష్టానం తలపెట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గంలో సేకరించిన 67,019 సంతకాల ప్రతులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం నుంచి బుధవారం ర్యాలీగా విజయనగరం తీసుకుని వెళ్లారు. జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి బడ్డుకొండ జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాలల విషయంలో తాజా కూటమి ప్రభుత్వం తప్పుడు నిర్ణయం తీసుకుందని తక్షణమే ప్రజా ప్రతిస్పందన చూసి ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడు బాబు, ఎంపీపీ అంబల్ల సుధారాణి, జడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ సారికి వైకుంఠం నాయుడు, నగర పంచాయతీ నాయకులు చిక్కాల సాంబశివరావు, సముద్రపు రామారావు, పార్టీ నాయకులు పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, మహంతి శ్రీనివాసరావు, పిన్నింటి తమ్మి నాయుడు, మద్దిల వాసు, రేగాన శ్రీనివాసరావు, దవల లక్ష్మణరావు, కంది శ్రీరాములు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆధునికీకరణ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ..



శృంగవరపుకోట,డిసెంబర్10,ప్రభాతవార్త..

మండలంలోని పెధఖండేపల్లి గ్రామంలో ఆధునీకరించిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్సీ రఘురాజు బుధవారం ప్రారంభించారు.అనంతరం రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్.కోట అభివృద్ధిలో పరుగులు తీస్తోందని తెలిపారు. ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, సర్పంచ్ యాళ్ళ వెంకట రమణ, ఎంపిటిసి బోదెల దేముడు, మాజీ ఎంపీటీసీ నారాయణ రావు, కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆదిబాబు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూస్తాన్ షిప్‌యార్డ్ సహకారంతో బలిజిపేటలో ఫైలేరియా బాధితులకు చెప్పులు, సెల్ఫ్‌కేర్ కిట్స్ పంపిణీ

బలిజిపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త



బలిజిపేట సచివాలయం పరిధిలోని లెప్రా సొసైటీ సహకారం, హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆర్థిక సహాయం తో ఫైలేరియా బాధితులకు చెప్పులు, స్వయం సంరక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 71 మంది బాధితులకు గ్రామ సర్పంచ్ బండారు రాఘలత చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రాఘలత మాట్లాడుతూ, "బలిజిపేట ప్రాంతంలో దాతలు అందిస్తున్న సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని ఫైలేరియా వ్యాధి తీవ్రతను తగ్గించుకోవాలి. సహకరించిన హిందూస్థాన్ షిప్‌యార్డ్ సంస్థకు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. బలిజిపేట, పెదపెంకి, చిలకలపల్లి, నారాయణపురం, అరసాడ, వెంగాపురం గ్రామాలకు చెందిన 71 మంది బాధితులకు చెప్పులు మరియు సెల్ఫ్‌కేర్ కిట్లు అందజేశారు. బలిజిపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధురి, లెప్రా సొసైటీ కోఆర్డినేటర్ లెంక రమణ, గ్రామ పెద్దలు బోగా రామారావు, పంచాయతీ కార్యదర్శి జామి శేఖర్, లెప్రా ఫిజియోథెరపిస్ట్ లావణ్య, ఎంపిహెచ్ఎ ఉమా మహేశ్వరరావు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యత కల్పించాలి



పాచిపెంట, డిసెంబర్ 10 ప్రభాతవార్త

చిరుధాన్యాల సాగుకు గిరిజన రైతులే బ్రాండ్ అంబాసిడర్లు కాబట్టి చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో శతాభి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆత్మ ఆధ్వర్యంలో జరిగే చిరుధాన్యాల సాగు రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటూ మొక్కజొన్న పత్తి వంటి పంటలను పండిస్తూ క్రిమిసంహారిక మందులు కలుపు నివారణ మందులు వాడటం వలన భూమి ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా తేనెటీగలు చనిపోతున్నాయని అందువల్లనే గిరిజన గ్రామాలలో తేనెల పూర్తిగా తగ్గిపోతుందని కాబట్టి ప్రకృతితో మమేకమై జీవనాన్ని కొనసాగించే గిరిజనులు ఎట్టి పరిస్థితులలో రసాయనాలు వాడకూడదని సూచించారు. మాజీ సర్పంచి లచ్చయ్య. గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య ఉద్యోగులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మా ఊరికి మలేరియా వచ్చింది



కొమరాడ, డిసెంబర్ 10,ప్రభాతవార్త

కొమరాడ మండలం గుణదతిలేసు గ్రామపంచాయతీ శిఖవరం గ్రామంలో కద్రక అమ్మడమ్మ(50) మలేరియా సోకడంతో..మా ఊరికి మలేరియా వచ్చిందనే కార్యక్రమాన్ని కొమరాడ ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఇంటిలో కూడా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన నాడే దోమలను లార్వా దశలోనే పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి దోమల నిర్మూలనకు చేయి చేయి కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ,సచివాలయ సిబ్బంది, మదలంగి పీహెచ్సీ వైద్య సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కొమరాడ ,డిసెంబర్ 10 ,ప్రభాత వార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లకు) ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొమరాడ మండల కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు సాంబమూర్తి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర ధరలు అవసరాలకు అనుగుణంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో రాజకీయ వేధింపులు లేకుండా చూడాలని కోరారు ఈ మేరకు ఏపీవో భాను ప్రసాద్కు వినతి పత్రాన్ని అందించారు.

## ప్రకృతి వ్యవసాయంతో నిరంతర ఆదాయం : జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి

పార్వతీపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:



ప్రకృతి వ్యవసాయ విధానాలు, బహుళ పంటల సాగు ద్వారా రైతులు నిరంతర ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శనలో భాగంగా బందలిప్పిలోని రైతు పొలాన్ని సందర్శించి, అక్కడ సాగు చేస్తున్న వివిధ రకాల పంటల నమూనాలయిన ఎటిఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్స్‌ను పరిశీలించారు. రైతు మురళి మాట్లాడుతూ, తాను ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, కేవలం సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించుకొని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండిస్తున్నానని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారిణి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ఉద్యాన అధికారి, ఎడిఎ, మండల వ్యవసాయ అధికారిఅశోక్, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి, డి.పి.ఎం.య సిబ్బంది, పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని 50వేల సంతకాలు



బొబ్బిలి డిసెంబర్ 10 ప్రభాతవార్త

నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు ఎస్ వెంకట చిన్నప్ప నాయుడు కోటి సంతకాల్లో భాగంగా 50,000 సంతకాలతో కూడిన ప్రతితలకు పూజలు నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా హెడ్ క్వార్టర్ 50000 ప్రతితిలను వైయస్సార్సీపి కార్యవర్గము నాయకులు అందరూ ప్రత్యేక పూజలు చేయించి జిల్లా స్థాయికి పంపారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు దామోదర్ రావు తూములు భాస్కరరావు చోడిగంజి రమేష్ నాయుడు నియోజకవర్గస్థాయి ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

పార్వతీపురం, డిసెంబర్10, ప్రభాతవార్త :



జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థినులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఘనంగా సత్కరించారు. గత నెల 24,25 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన పోటీలలో పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన బి.వినీత జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. అలాగే జి. లాస్య ప్రియ కాంస్య పతకాన్ని సాధించింది. ఈ క్రమంలో వారు ఇద్దరూ బుధవారం ఎమ్మెల్యే విజయ్ చంద్రని కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర విద్యార్థిణులను శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలోనూ సత్తా చాటి మన్యం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి



కురుపాం,డిసెంబర్10ప్రభాతవార్త.

పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమే కూటమి ప్రభుత్వ నిజమైన లక్ష్యం పిపిపి పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి తీవ్రంగా విమర్శించారు. బుధవారం కురుపాంలో కోటి సంతకాల సేకరణ పత్రాలను తరలించేందుకు సిద్ధం చేసిన వాహనానికి ఆమె జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి కొన్ని కాలేజీలను పూర్తి చేసి పేద విద్యార్థులకు మెడికల్ చదువుతో పాటు పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్యరంగాన్ని బలపరుస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డకా మెడికల్ రంగాన్ని ప్రైవేటుపరం చేసే ప్రమాదకర విధానమైన పిపిపి మోడల్‌ను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, జిల్లా కోప్షన్ సభ్యులు షేక్ నిషార్, ఎంపీపీలో శెట్టి పద్మావతి, శెట్టి శ్యామల, కుంబిర్క దీనమయ్య, జడ్పిటిసిలు జి.సుజాత, ఎం.శశికళ వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం..మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్



గజపతినగరం, డిసెంబర్ 10,ప్రభాతవార్త

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కస్తూరిబా గాంధీ హై స్కూల్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే, న్యాయము కోసం పోరాటం చేయగలుగుతారు అన్నారు. న్యాయవాదులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25



## బస్సును ఢీకొని గాయపడ్డ వాహనదారులు

మక్కువ డిసెంబర్ 10 ప్రభాత వార్త:

సీబిల్లిపెద్దవలస సమీపంలో బుధవారం సాయంత్రం నంద నుండి బొబ్బిలి వెళ్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సుకు సంబర నుండి మావుడి వెళుతున్న మోటార్ సైకిల్ గుద్ది ప్రమాదం జరిగింది. ప్రమాదం లో ఇద్దరు గాయాల పాలయ్యారు. ఒకరికి కాలుకు గాయం కాగా మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం 108 తో సాలూరు సిహెచ్సికి, విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## శివాలయానికి చిత్ర దర్శకుడు 4 లక్షలు రూపాయల విరాళం

దత్తరాజేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలో గల టీ బూర్జువలస గ్రామంలో నూతన శివాలయ నిర్మాణంలో భాగంగా మరకత శివలింగం కొనడానికి ప్రముఖ చిత్ర దర్శకుడు ప్రవీణ్ అర్చన దంపతులు 4లక్షలు రూపాయలు విరాళం గ్రామ పెద్దలకు బుధవారం అందజేశారు ఆయన మెరకముడిదాం మండలం గర్భంగ్రామానికి చెందిన ప్రవీణ్ హైదరాబాదులో ప్రముఖ చిత్ర దర్శకుడిగా చందమామ కథలు గరుడవేగ గుంటూరు టాకీస్ వంటి కథలు వ్రాసారు అన్నారు దాతల సహకారంతో శివాలయం నిర్మాణ పనులు వేదవంతంగా జరుగుతున్నాయని గ్రామ పెద్దలు మంత్రి అప్పలనాయుడు క్రాంతి కుమార్ బంగారు నాయుడు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వం కళ్ళు తెరవాలి........ మాజీ ఎమ్మెల్యే "బొత్స"

### హోరెత్తిన గజపతినగరం....

గజపతి నగరం, డిసెంబర్ 10 (ప్రభాత వార్త)



ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం తీవ్రతరమైందని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య అన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా బుధవారం 60 వేల సంతకాలుతో కూడిన ప్రతులను అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద ఉంచి ,అనంతరం మినీ వ్యాన్ లో విజయనగరం పార్టీ కార్యాలయానికి ర్యాలీగా తీసుకువెళ్లారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ ఆద్యంతం హోరెత్తింది. ఈ ర్యాలీని బొత్స అప్పల నరసయ్య జండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆయన అంబేద్కర్ ,వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, వర్రీ నరసింహమూర్తి, ఎంపీపీలు బెల్లాన జ్ఞాన దీపిక, సింహాద్రి అప్పల నాయుడు, చల్ల చల్లమనాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

వేపాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిసిస్టెంట్ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని వేపాడ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ కు వారి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, మండేస్ విధానం రద్దు చేయాలి, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలి. కనీస వేతనం 26,000 చెల్లించాలి. ఫీల్డ్ అసిస్టెంట్ మరణించిన కుటుంబాలకు తక్షణమే 25 లక్షల భద్రతా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా తమపై పని భారం గణనీయంగా పెరిగినా, వేతనాలు మాత్రం పెరగకపోవడంతో కుటుంబాలను పోషించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ ప్రెసిడెంట్ ఆతవ ఈశ్వరమ్మ, కార్యదర్శి ద్వారపూడి నాగేశ్వరరావు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మత్తులో యువకుడు బావిలో పడి మరణించాడు

రామభద్రపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం, మేజర్ పంచాయతీ రామభద్రపురం గ్రామం, హరిజనా వీధిలో గల మంచి నీటి బావిలో వ్యక్తి పడి మరణించి నట్లు మృతుని చిన్నాన్న రిజెటి బంగారియ్య రిపోర్ట్ చేసినట్లు పోలీస్ వారు తెలియచేసిరి ఈ దినం 2:30 గంటలకు మృత్తుడైనా రిజెటి. మురళీ (45)సన్ అఫ్ పనసయ్య ఎస్ సి మాదిగ ఈ వ్యక్తి మత్తులో బావి వద్ద కూర్చొని కాలు జారీపడినట్లు చెప్పిరి మృత్తునికి భార్య తెరోజమ్మ కలదు పిల్లలు లేరు. రామభద్రపురం ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు మృతి ని పోస్టుమోర్టెమ్ నిమిత్తం బాడంగి తరలించినట్టు చెప్పిరి.



## కురుపాంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

కురుపాం, డిసెంబర్ 10ప్రభాతవర్త.

మానవహక్కులనేవి ప్రతి వ్యక్తికి ప్రాథమిక హక్కులు అవి సమానత్వము ,గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం కోసం అవసరమని ప్రిన్సిపల్ ఎం కుమారస్వామి అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కురుపాం యందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతి, మతం, లింగం,భాష లేదా ఏదైనా ఇతర హోదా ఆధారంగా వివక్షత ఉండకూడదని అన్నారు. అదేవిధంగా జీవించే హక్కు స్వేచ్ఛ మరియు వ్యక్తిగత భద్రత కాపాడటం దీని ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎం రమేష్ కుమార్ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### కురుపాం కోర్టు లో అంతర్జాతీయ మానవహక్కులు దినోత్సవం.

అంతర్జా తీయ మానవ హక్కుల దినోత్సవం మండల్ అడ్వెంచర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్యానల్ ప్యానెల్ ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అందవరపు కోటేశ్వరరావు , న్యాయవాదులు, ఎహ్ ఏం శంకరరావు, అరుణ్ జ్యోతి, లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## రైస్ మిల్లిరైతుసేవా కేంద్రాన్ని సందర్శించిన జె.సి

దత్తిరాజేరు డిసెంబర్ 10 ప్రభాత వార్త

మండలంలోని సంతలో ఉన్న సత్య మినీ రైస్ మిల్లి మరియు పెదమానాపురంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ బుధవారం పరిశీలించారు మిల్లికి బిజీ కట్టారా లేదారైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారా లేదని అధికారులను అడిగి తెలుసుకున్నారు తూ కానికి సరిపడ ధాన్యం కొనుగోలు చేయాలని ఎక్కువ కేజీలు తీసుకున్నట్లయితే మిల్లి సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు ఆయన వెంట మండల తాసిల్దార్ హరి కిరణ్ సీఎస్టీటి సత్యనారాయణ వ్యవసాయ అధికారి అనురాధ గ్రామ సహాయకులు పాల్గొన్నారు

## గరివిడిలో స్క్రబ్ టైపస్ కేసు.. ప్రైవేటు ఆసుపత్రిలో బాలికకు చికిత్స

గరివిడి డిసెంబర్,10 ప్రభాత వార్త



గరివిడి రామేశ్వరి కాలనీ కి చెందిన వి.భవ్యశ్రీ అనే 9 ఏళ్ల నాలుగో తరగతి చిన్నారికి స్క్రబ్ టైపస్ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.. ఈ మేరకు గరివిడి పి హెచ్ సి వైద్యాధికారి కె.రాజ్యలక్ష్మి నిర్ధారించారు. రామేశ్వరి కాలనీకి చెందిన భవ్యశ్రీ అనే బాలిక స్థానికంగా ఒక ప్రైవేటు పాఠశాల లో 4 వ తరగతి చదువుతోంది. గత కొద్దిరోజుల గా జ్వరం తో బాలిక బాధపడుతున్న నేపథ్యంలో తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విజయనగరం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. రక్త పరీక్షల్లో స్క్రబ్ టైపస్ పాజిటివ్ గా నిర్ధారణ అయిన నేపథ్యంలో విశాఖపట్నం లో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలిక చదివే ప్రైవేటు పాఠశాలను కూడా అధికారులు బృందం పరిశీలించారు. తగు సూచనలు చేశారు.గరివిడి లో స్రబ్ టైపస్ కేసు నమోదు తో స్థానికుల్లో ఆందోళన మొదలైంది.

## గరుగుబిల్లి పిఏసిఎస్‌లో నిధులు దుర్వినియోగంపై రుణ గ్రహీతలు ఆధారాలతో హాజరు కావాలి

గరుగుబిల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

గరుగుబిల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన అవకతవకలు మరియు నిధులు దుర్వినియోగం వ్యవహారంపై రుణ గ్రహితలకు కేటాయించిన తేదీలలో విచారణకు హాజరు కావాల్సి ఉందని పార్వతిపురం మన్యం జిల్లా సహ కార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్ రమణమూర్తి వెల్లడించారు.ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన అవకతవకలు మరియు నిధులు దుర్వినియోగంపై గడిచిన కొద్ది రోజుల నుంచి విచారణ చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న సభ్యులు విచారణకు హాజరు కావా లని నోటీసులను అందజేయడం జరిగిందన్నారు.

## ఐతంలో సాంకేతిక అప్లికేషన్స్‌పై మూడురోజుల అంతర్జాతీయ సదస్సు!



టెక్కలి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):
టెక్కలి సమీపంలోని ఐతం కళాశాలలో ఐసిఈఎంటిఏ 2025 పేరుతో అంతర్జాతీయ రెండవ సదస్సు డిసెంబర్ 10, 11, 12 తేదీలలో హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించబడనున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్, టెక్ ఇన్నోవేషన్స్ వంటి మౌళిక రంగాల్లో జరుగుతున్న తాజా పరిశోధనలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణుల సమక్షంలో నిర్వహించబడ నున్నట్లు వివరించారు. దేశ నలుమూలల నుండి, విదేశాల నుండి అనేక మంది పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొనబోతున్నారని తెలిపారు. కళాశాల పరిశోధన స్థాయి మరింతగా అభివృద్ధి చెందేందుకు, విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఐసిఈఎంటిఏ 2025 ఒక వేదికగా నిలుస్తుందని ప్రొఫెసర్ నాగేశ్వరావు పేర్కొన్నారు. సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలు కళాశాల అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సదస్సు విజయవంతం కోసం సంబంధిత విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## గణేష్‌కు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

కంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు సహకారంతో కంచిలి మండలం ఎం.ఎస్.పల్లి గ్రామానికి చెందిన జామి గణేష్‌కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.6,00,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, గ్రామ పెద్దలు కిషోర్ కుమార్ పాడీ, శ్రీరాములు, శ్రీకాంత్, వంశీ సోమేష్, మణి భాస్కర్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)
మండలం ఇద్దివానిపాలెం గ్రామానికి చెందిన కొరియా రుద్రయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.3 లక్షల చెక్కును ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రుద్రయ్యకు ఎమ్మెల్యే చొరవతో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్స జరిగగా, చికిత్స ఖర్చులు పెరగడంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించి సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. వెంటనే చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ప్రతి పేద రోగికి ఆరోగ్యపరంగా ఏ సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ రామారావు, వారధి పురుషోత్తం, కర్రి హరికృష్ణ, పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్

సీతంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



సీతంపేట ఏరియా ఆసుపత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ తెలిపారు. బుధవారం ఏరియా ఆసుపత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నూతనంగా జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదని పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి పురాతన భవనాలను ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఏపీఎంఐడిసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం



నరసన్నపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త
నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనతో ప్రపంచ ప్రజలందరికీ సమానత్వ భావన కలిగిందని అన్నారు. మానవులందరూ స్వేచ్ఛ, స్వాతంత్ర జీవనం, మత స్వేచ్ఛ హక్కులు ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో రూపొందించబడ్డాయని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ శాంతి హేమ్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై అవగాహన అవసరం

పాతపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



మానవ హక్కులే ప్రజాస్వామ్యానికి పంచ ప్రాణాలు అని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నైకం రావు అన్నారు. బుధవారం పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించి, విద్యార్థులకు హక్కులపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు నల్ల తారక రామారావు మాట్లాడుతూ జాతీయత్వం, జాతి, మతం, కులం, లింగ మరియు భాష పరమైన వివక్ష లేని సమానమైన స్వేచ్ఛతో మానవ హక్కుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. వివక్ష లేని, ప్రశాంత జీవనం గడిపే హక్కు పౌరులందరికీ ఉందని, ప్రభుత్వాలు వాటిని కాపాడాలని అన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల కోసం పోరాటం సాగించిన అన్నా రూజువెల్ట్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మలాలా యూసఫ్ జాయ్ మొదలగు ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటి, విజయ్, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైకిల్ తొక్కి... యువతకు ప్రేరణగా నిలిచిన ఎమ్మెల్యే జయకృష్ణ



వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త
ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సైకిల్ తొక్కి యువతకు ప్రేరణగా నిలిచారు. ఇదేంటి.. ఎమ్మెల్యే సైకిల్ తొక్కడం ఏంటి ...అని అనుకుంటున్నారా... అవునండీ...ఇది నిజమే మరి! పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అభ్యుదయ సైకిల్ యాత్రలో భాగంగా వారితో కలిసి ఎంతో ఉత్సాహంగా కాసేపు సైకిల్ తొక్కి అందరిని ఎంతో ఉత్సాహపరిచారు. అంతేకాకుండా ముందుగా విద్యార్థులతో మమేకమై మాదకద్రవ్యాల నియంత్రణపై వారిలో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు డీజీ గోపీనాథ్ జెట్టి ఉక్కు పాదం మోపడం ఎంతైనా అభినందించదగ్గ విషయమేనని ఆయన కొనియాడారు. ఇందులో భాగంగా జిల్లాకు బదిలీపై కానిస్టేబుల్లో వంతన ఐదు జిల్లాల నుండి 25 మంది కానిస్టేబుల్‌తో నవంబర్ 12వ తేదీన పాయకరావుపేటలో ప్రారంభమైన అభ్యుదయ సైకిల్ యాత్ర ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఇంతవరకు వీరు 770 కిలోమీటర్లు ప్రయాణం చేసి డిసెంబర్ 29 నాటికి మరో 450 కిలోమీటర్లు ఇచ్ఛాపురం వరకు మొత్తం 1220 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణం చేస్తూ మాదకద్రవ్యాల నియంత్రణకు యువత, విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చే దిశగా వీరు కృషి చేయడం ఎంతైనా అభినందించవలసిన విషయమేనని ఆయన అన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా ఉండేందుకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సైకిల్ యాత్రకు ప్రాతినిధ్యం వహించిన సిహెచ్ మనోజ్ కు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బందితోపాటు మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరునాయుడు జనసేన జానీ, జంపు శేఖర్, చుక్క శ్రీనివాసరావు, సరిపల్లి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.


## మధ్యాహ్న భోజనం పథకమును పరిశీలించిన ఎంపీడీవో

జలుమూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



జలుమూరు మండల పరిషత్ అధికారి బంధ్యోత్ విస్సుమధు ఎంపీపీ ఎస్.కరవలస పాఠశాల మధ్యాహ్నం భోజనం పథకమును బుధవారం పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనాలు పెడుతున్నట్లు ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా పిల్లలకు కొన్ని ప్రశ్నలు అడగగా వాటికి సమాధానాలు చాలా చక్కగా చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హాజరైనట్లు తెలిపారు.

## దేవాదాయ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌ను అమరావతిలో తన కార్యాలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో కొండ ములగాం కొండపై నిర్మించ తలపెట్టిన వెంకటేశ్వర స్వామి ఆలయం కోసం, ఎచ్చెర్ల మండలం డి మత్స్యలేశంలో కొండలో రాముల వారి గుడి నిర్మాణం అంశం మరియు నియోజకవర్గంలోని వివిధ దేవాలయాలకు సంబంధించి ధూపదీప నైవేద్యంనకు సంబంధించిన దరఖాస్తులపై కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ అంశాలను కమిషనర్ పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## పిడుగురాళ్లలో 47వ సీనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ శిక్షణ శిబిరం ప్రారంభం



ఆమదాలవలస, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)
పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47వ సీనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందానికి ట్రాక్ సూట్లను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొంటున్న ఈ శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కోచ్‌లతో, క్రీడాకారులతో మాట్లాడి వారి అవసరాలు, శిక్షణ ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 14 నుండి వెస్ట్ బెంగాల్‌లో దత్తపులియలో జరగబోయే నేషనల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున పోటీ పడనున్న క్రీడాకారులకు కావలసిన అత్యుత్తమ నాణ్యత కలిగిన కిట్స్ (ట్రాక్ సూట్స్)ను ఎమ్మెల్యే రవికుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఆటగాళ్లు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి కీర్తిని తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని, రాష్ట్రంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతం అవుతోందని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో అవకాశాలను సద్వినియోగం చేసుకుని తాము సాధించిన ప్రతిభతో ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఆటగాళ్ల శారీరక దృఢత్వం, వ్యూహపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ తరపున ధన్యవాదములుతెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, క్యాంపు నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి



సరుబుజ్జిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బూర్జ పీవో ఎస్.గీత ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సరుబుజ్జిలి మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు వెన్నెలవలస ఆశ్రమ పాఠశాల, జవహర్ నవోదయ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు బాల్య వివాహాల నిరోధానికి చేపట్టవలసిన చర్యలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.గీత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐసిపిఎస్ ఏ.గీత మాట్లాడుతూ బాల్యవివాహాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు సమాజం మెచ్చే బాలికలుగా గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా తగు జాగ్రత్తలు తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.జానకి జి.అమ్మన్నమ్మ, కళాశాల ఎన్.ఎస్.ఎస్ పీఓ రమేష్ సాహు, చింతాడ విజయ్ కుమార్, విజయ, స్థానిక అంగనవాడి వర్కర్స్ ఈ.కళావతి, పి.లక్ష్మి, వై.విజయనిర్మల పాల్గొన్నారు.

## కాకరపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం : రోగుల వద్దకే వైద్యాధికారి విశ్వనాధ్ గంగాధర్



సంతబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త
మండలంలో దండుగోపాలపురం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో కాకరపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వరం జలుబుతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించారు. అలాగే కొంతమంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఇంటి వద్దకు వెళ్లి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ వైద్య సేవలు అందించి వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థులు వద్దకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేశారు. గ్రామంలో కుళాయిల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఏదైనా వైద్య పరంగా సమస్య వచ్చినట్లయితే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా చూసుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల నుండి బయటపడవచ్చు అని అన్నారు. తాళ్లవలసలో డయేరియా కేసులు కొత్తవి నమోదు కాలేదని పూర్తిగా కంట్రోల్ అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి తరలించిన కోటి సంతకాల పత్రాలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఇచ్ఛాపురంలోని ప్రజా సంకల్పం స్థూపం వద్ద నియోజకవర్గానికి సంబంధించిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా, సంతకాలు చేసి సేకరించిన పత్రాలను పత్రికా ప్రతినిధులు, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు, శ్రేణులు సమక్షంలో సంతకాల సేకరణ పత్రాలు బాక్సుల్లో పెట్టి ప్రత్యేక వాహనంలో శ్రీకాకుళం పట్టణ జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంకు చేరేలా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా విజయ జెండా ఊపి వ్యాన్‌లో పత్రాలను పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్, రాష్ట్ర సీడాప్ మాజీ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్, పిలక రాజ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్‌నర్సన్ ఉలాల భారతి దివ్య, నాలుగు మండలాల ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాసు, పైల దేవదాస్ రెడ్డి, బోర పుష్ప, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, జడ్పీటీసీలు ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, జడ్పీటీసీ ప్రతినిధులు ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, రాష్ట్ర పంచాయితీ రాజ్ జాయింట్ కార్యదర్శి పూడి నీలాచలం, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాందాస్, దుర్గాసి ధర్మారావు, జేసీ కన్వీనర్లు కొల్లి ఈశ్వరరావు, బర్ల నాగభూషన్, జిల్లా పార్టీ విభాగ అధ్యక్షులు, కాళ్ల మదన్ మరియు పత్రి అవినాష్, నాలుగు మండలాల వైస్ ఎంపీపీలు, ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, సోషల్ మీడియా, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అనర్థదాయకం



బూర్జ, డిసెంబర్ 10 ప్రభాతవార్త
బాల్య వివాహాలు చేయటం వలన ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని బూర్జ ఐసిడిఎస్ పిఓ ఎస్.గీత అన్నారు. బుధవారం కే.కే. రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్తభారత్ వంద రోజులు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయటం వలన పిల్లలకు అవగాహన లేక శారీరకంగా మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ వివాహాల నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు బాలికలతో ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వై.మాలతితో పాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిల్లర్స్ బ్యాంక్ గ్యారెంటీల నిర్లక్ష్యంతో రైతన్నలకు ఇబ్బందులు

మెళియాపుట్టి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మెలియాపుట్టి మండల పరిధిలో గత వారం రోజుల నుండి రైతులు ధాన్యం అమ్ముకునేందుకు మండల పరిధిలో ఉన్న మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీలు నిర్లక్ష్యం వల్ల టెక్కలి మిల్లులకు తీసుకువెళ్లడంతో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేయడంతో వెంటనే రైతన్నలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను ప్రభుత్వం దృష్టిలో, జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ దృష్టిలో పెట్టగా నేరుగా బుధవారం మెలియాపుట్టి మండలం పరిధిలో గల మిల్లుల వద్దకు సబ్ కలెక్టర్ వచ్చి మిల్లర్స్‌తో మాట్లాడి పరిస్థితులు తెలుసుకొని ఎట్టి పరిస్థితుల్లోనైనా బ్యాంక్ గ్యారంటీలు కట్టి తీరాలి. లేని పక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలియజేసిన వెంటనే మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీలు వెంటనే కట్టి రైతులు ధాన్యం లోడ్లు తీసుకుంటామని తెలియజేశారు.

## ప్రతి గ్రామ పంచాయతీలో భూమాత రక్షణ కమిటీ ఏర్పాటు చేయాలి

కంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



ధర్తీ మాత బచావో అభియాన్ (భూమాత రక్షణ కార్యక్రమం) లో భాగంగా ముండల గ్రామ పంచాయతీలో కమిటీ ఏర్పాటు కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించి భూమాత రక్షణ కార్యక్రమం కమిటీ ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసి కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం మరియు కమిటీ విధులు గూర్చి వివరించడం జరిగింది. పంచాయతీలోని నిర్దిష్ట వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహానికి ఎరువులు అధికంగా అమ్ముడవుతున్నట్లు కమిటీ పర్యవేక్షించవచ్చని మరియు వ్యవసాయేతర ఉపయోగం కోసం మళ్లింపు లేదా సరిహద్దు అక్రమ రవాణా విషయంలో జిల్లా సబ్‌డివిజన్ అధికారులకు తెలియజేయవచ్చని, రైతులను వారి పొలాల నేల పరిస్థితులను మెరుగుపరచడానికి రసాయన ఎరువులను వివేకవంతంగా ఉపయోగించమని ప్రోత్సహించడం. రైతులకు పంపిణీ చేయబడిన మట్టి నమూన విశ్లేషణపత్రం లో సూచించిన ప్రాప్తికి నేలలోని సూక్ష్మ పోషకాల లోపాన్ని పరిష్కరించడం. నేల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన ఎరువులను మాత్రమే ఉపయోగించమని రైతులను ప్రేరేపించాలని కోరడం జరిగింది. నకిలీ ఎరువుల పంపిణీపై నిఘా ఉంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది మట్టి నమూన విశ్లేషణ పత్రంలో సిఫార్సు చేసిన విధంగా విత్తిన పంట ఆధారంగా ఎరువుల సమతుల్య వినియోగం మరియు పోషక ఆధారిత ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది. పంట వ్యర్థాలను కాల్చడం వలన వచ్చే నష్టాలు మరియు పంట వ్యర్థాలు ఉపయోగించుకోవడం వలన వచ్చే లాభాలు గూర్చి వివరించడం జరిగింది. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రబీలో ఆరుతడి పంటలు వేయాలని సూచించడం జరిగింది.

# శ్రీకాకుళం వార్త



## పంచాయతీ రాజ్ బలోపేతమే మా లక్ష్యం



కవిటి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):
డిప్యూటీ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖతో నిర్వహిస్తున్న మాట-మంతి కార్యక్రమంలో భాగంగా కవిటి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో త్రినాథ్, డిప్యూటీ ఎంపీడీవో, మండల సచివాలయ అధికారి, మండల పరిషత్ సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖలో తీసుకు వస్తున్న నూతన మార్పులు, పనితీరులో పారదర్శకత, గ్రామస్థాయి పరిపాలనను మరింత దృఢపరచడం వంటి అంశాలపై డిప్యూటీ సీఎం కీలక సూచనలు చేశారు. శాఖను బలోపేతం చేసి, గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. మండల అధికారులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి, శాఖ మార్గదర్శకాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఆముదాలవలస రహదారులకు రూ.10 కోట్లు విడుదల : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)
ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించి ఆయా గ్రామాలలో వివిధ రోడ్లు నిమిత్తం 9 కోట్ల 69 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం తెలిపారు. నియోజవర్గంలో ఆరు రోడ్లు, సరుబుజ్జిలి మండలంలో జే జే రోడ్డు నుండి చిగురువలస రోడ్డు వరకు, పొందూరు మండలములో తోలపి నుండి అలమాజిపేట నుండి సింగూరు వరకు రోడ్డు, ఆమదాలవలసకు సంబంధించి బొబ్బిలి పేట మీదగా వయా చింతలపేట మీదగా కాలపర్తికి రోడ్ల నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ నిధులు నియోజవర్గం అభివృద్ధికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## 1400 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం



సీతంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త
సీతంపేట మండలం దారబ పంచాయతీ పరిధిలో ఉన్న కర్ర గూడలో నాటు సారా తయారీకి అవసరమైన 1400 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై వై.అమ్మన్నరావు బుధవారం తెలిపారు. వీటితోపాటు ప్లాస్టిక్ డ్రమ్ములు ధ్వంసం చేసామన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున నాటుసారా తయారీ అవుతుందనే సమాచారం మేరకు తమ సిబ్బందితో ఆ ప్రాంతం సోదా చేయగా నాటు సారా తయారీకి అవసరమైన ముడి సరుకు బెల్లపు ఊటలు ధ్వంసం చేయడం జరిగిందన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపి వేయాలి

### శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించేందుకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో సేకరించిన సంతకాల పత్రాలను ఒక వాహనంలో భద్రపరిచి, ఈ వాహనాన్ని తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి వైద్య విద్యతో వ్యాపారం చేయాలని చూస్తుందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో తెచ్చిన 17 మెడికల్ కళాశాలలను వెంటనే విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పాతపట్నం ప్రధాన రహదారిపై ర్యాలీ చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరును తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి, వైకాపా నాయకులు తప్పుపట్టారు. పోలీసులతో ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని, కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బడ్జెట్ సమావేశం

బూర్జ, డిసెంబర్ 10 ప్రభాతవార్త
స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుపతిరావు తెలిపారు. 2025-26 బడ్జెట్ మరియు సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## డ్రగ్స్‌పై ఉక్కు పాదం... పోలీస్ శాఖ చర్య అమోఘం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



పోలీస్ శాఖ డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతూ, వారు తీసుకుంటున్న చర్యలు ఎంతో అమోఘమని ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మాదకద్రవ్యాలు నియంత్రణపై పోలీస్ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాలను నిరోధించేందుకు అధికార యం త్రాంగం ఉద్యమంలా వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని,

ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆయన అన్నారు. సరదాకైనా మాదకద్రవ్యాల జోలికి వెళ్ళవద్దని, తాత్కాలిక సంతోషం కోసం బానిసలు అవ్వద్దు అని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలు నిండు జీవితాన్ని చిదిమేస్తాయని ఆయన చెబుతూ, డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా పార్వతీపురం మన్యం జిల్లా ఉండాలని ఇందుకు అందరి సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. గంజాయి ఎంతో ప్రమాదకరమని దీనివల్ల యువత చెడు మార్గంలో పయనిస్తుందని దీనిపై తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాలని ఆయన అన్నారు.

మాదక ద్రవ్యాలు నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల పై ఎవరైనా సమాచార ఇవ్వాలనుకుంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా సమాచారాన్ని ఇవ్వచ్చున్నారు. స్థానిక ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు గొర్లె గౌరు నాయుడు, జనసేన జానీ జంపు శేఖర్ ,చుక్క శ్రీనివాసరావు, సరిపల్లి అచ్యుతరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు మాదకద్రవ్యాలపై స్థానిక అనన్ను వెంకట్రావు మాస్టారు రచించి, పాడిన పాటకు అందరూ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



కరవంజి ఏపీ మోడల్ స్కూల్‌లో 100 రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులను చదివిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివకుమార్ తెలిపారు. ఈ ప్లాన్ ప్రకారం ముందుగా దసరా నుండి చదివిస్తున్నట్లు తెలిపారు. ప్రభాతవార్త-జలుమూరు



# శరద్ పవార్ నివాసంలో రాహుల్, ప్రియాంకను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడు,సీనియర్ నాయకులు శరద్ పవార్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ,ఎంపీ ప్రియాంకగాంధీని మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు,అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల నిధుల ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నేరుగా శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# పేదలకు వైద్య సాయం రూ.1,685 కోట్లు

## రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, డిసెంబర్10: సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ సర్కార్ సరికొత్త రికార్డును సృష్టించింది. గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సాయాన్ని మరింత విస్తృతం చేసింది. 2014-2024 మధ్య కాలంలో సంవత్సరానికి సగటున రూ.450 కోట్ల సాయం అందించగా, గత రెండేళ్లలో సంవత్సరానికి సగటున రూ.850 కోట్ల సహాయం పంపిణీ చేయడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా 3,76,373 మంది లబ్ధిదారులకు రూ.1,685.79 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు.అందులో లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి) ద్వారా 27,421 కేసులకు గాను రూ.533.69 కోట్లు, రీయింబర్స్‌మెంట్ 3,48,952 కేసులకు గాను రూ.1,152.10 కోట్లను పంపిణీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. సీఎంఆర్‌ఎఫ్ రెండు ప్రధాన పద్ధతుల్లో పని చేస్తోంది. అందులో మొదటిది నిర్దిష్ట ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిమ్స్, ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్, ప్రభుత్వ ఈఎన్‌టీ హాస్పిటల్ వంటి, ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ఇచ్చే ఎల్‌ఓసి ఇందులో చూపిన మొత్తం మేరకు రోగి ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు. రెండోది రీయింబర్స్‌మెంట్ పాలసీ, ఇందులో ఏదైనా ఆసుపత్రిలో (ప్రభుత్వ, ప్రైవేట్) చికిత్స పొంది, బిల్లులు చెల్లించిన తర్వాత, ఖర్చు చేసిన మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం దరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన మొత్తానికి చెక్ జారీ చేస్తారు.

ఇటీవల సిఎం రిలీఫ్ ఫండ్‌లో దళారుల మోసాలకు చెక్ పెట్టేందుకు పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఆధార్ వెరిఫికేషన్ జరిపి, చెక్‌పై లబ్ధిదారుని పేరు,బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను ప్రింట్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడు తప్పనిసరిగా తెలంగాణకు చెందిన వారై ఉండాలని నిబంధన పెట్టారు. లబ్ధిదారుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.60 లక్షలు మించకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారై ఉండాలి.

# స్థూల ఉత్పత్తిపై చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

## తలసరి ఆదాయంలో ఏపి 18వ స్థానంలో ఉంది

### వైసిపి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైనా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిపై చేసిన ఆరోపణలపై బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బుగ్గన మాట్లాడారు. "ఏడాదిన్నర అయినా కూడా ఇంకా గతం గురించే మాట్లాడుతున్నారు. ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయ్యిందని అని చంద్రబాబు వ్యూహాత్మకంగా చెప్పారు. ఆదాయం, స్థూల ఉత్పత్తిపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారు. 2014-19 బాబు హయాంలో కేంద్రానికి 4.45 శాతం ఇచ్చి.. వైఎస్సార్సీపీ హయాంలో 4.8 శాతం ఇచ్చాం. కోవిడ్ సమయంలోనూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్థూల ఉత్పత్తిని పెంచింది. తలసరి ఆదాయంలో చంద్రబాబు పాలనలో ఏపీ 18వ స్థానంలో ఉంది. అదే.. జగన్ పాలనలో 15వ స్థానంలో ఉంది. జగన్ హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పు 3 లక్షల 32 వేల కోట్లు. చంద్రబాబు 18 నెలల్లో 2 లక్షల 66 వేల కోట్ల అప్పు చేశారు. జగన్ లెక్కల ప్రకారం.. 2025-2026 గానూ ఏపీ అప్పుల్లో నెంబర్ వన్‌గా ఉంది. చంద్రబాబు ప్రతీ నెలా 9 వేల కోట్ల అప్పు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఏజెన్సీలే చెబుతున్నాయి.

స్థూల ఉత్పత్తి లెక్కల్లో ఆర్బీఐ చెప్పినవి తప్పు.. కాగ్ చెప్పినవన్నీ తప్పు అని కేవలం తాను చెప్పినవే నిజాలు అనట్లు మాట్లాడుతున్నారు. సీఎం స్థాయిలో ఉండి చంద్రబాబు ప్రజలకు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆ పిచ్చి లెక్కలు, కాకి లెక్కలు జనం నమ్మరు "అని బుగ్గన అన్నారు. చంద్రబాబు పాలన అంటే విధ్వంసానికి సాక్ష్యమని కూడిన విధ్వంసం. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలను కొనే పరిస్థితుల్లో కూడా రైతులు లేరు. కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంట ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం చేశాం. రెండు పంటలకు ఇచ్చాం. 34 లక్షల రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాం"అని బుగ్గన పేర్కొన్నారు.

# 2047నాటికి ప్రజారవాణా 70శాతానికి పెంపు

## ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు అధునాతన సౌకర్యాలతో స్కూల్ ఏర్పాటు

## మహా లక్ష్మీ పథకంకు రెండు సంవత్సరాలు పూర్తి సందర్భంగా

## 97 డిపోల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: తెలంగాణలో 2047 నాటికి ప్రజారవాణా వ్యవస్థను ప్రస్తుతం ఉన్న 28 శాతం నుంచి 70 శాతానికి పెంచుకోవడం లక్ష్యంగా నూతన రవాణా పాలసీ ఉంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం మహాలక్ష్మీ పథకం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్ భవన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఉన్న ఆర్టీసీ అధికారులతో రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహాలక్ష్మీ పథకం విజయవంతానికి నిరంతరం శ్రమిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌టిసితో ప్రజారవాణా వ్యవస్థను విస్తృత పరచడానికి రాష్ట్ర రాజధానితోపాటు మారుమూల గ్రామాల వరకు కొత్త రూట్లను అన్వేషించడంతోపాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపించేలా కార్యాచరణ రూపొందించామని పొన్నం తెలిపారు. హైదరాబాద్ నగరంలో గత మూడు నెలలుగా సర్వే చేసి 373 కొత్త రూట్లలో బుధవారం నుంచి కొత్త బస్సులు నడుపుతున్నామని తెలిపారు. రింగ్ రోడ్డు వెలుపల ఉన్న దాదాపు 7 లక్షల మందికి కొత్తగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని వివరించారు. రూట్ల విస్తరణ చేపడం వల్ల ప్రస్తుతం ఉన్న వ్యవస్థ ఆర్టీసీ మూడింతల వ్యవస్థ అవసరమని అందుకు ఉద్యోగులు సిబ్బంది కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.తమకు సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ప్రధమ కర్తవ్యమని ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ సిబ్బంది స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. అటు అధికారులు సైతం ఆర్టీసీ సిబ్బంది విషయంలో కఠినంగా కాకుండా కుటుంబ సభ్యుల మాదిరి వ్యవహరించాలని అప్పుడే వారు సంస్థ కోసం మరింత పనిచేస్తారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల మీద దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇటీవల సిరిసిల్ల లో జరిగిన ఘటనలో డ్రైవర్ కి సంస్థ అండగా ఉందన్నారు.మీ ప్రతినిధిగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆర్థిక పరమైన అంశాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మీ పథకం కారణంగా 90 డిపోలు లాభాల బాటలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన డిపోలు కూడా లాభాల్లోకి వచ్చేలా పని చేయాలని ఆదేశించారు. గతంలో 2011 లో నియామకాలు జరిగితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 3038 పోస్టులకు డ్రైవర్, శ్రామిక్, సూపర్ వైజర్ పోస్టులకు నియామకాలు జరుగుతున్నాయని, 2014 తరువాత మళ్లీ తమ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో 2476 నూతన బస్సులు కొనుగోలు చేయడని తెలిపారు. అంటే ఇప్పుడున్న బస్సుల్లో 40 శాతం ఈ రెండు సంవత్సరాల కాలంలో వచ్చినవే అని, సంస్థ లో కారుణ్య నియామకాలు కింద బ్రెడ్ విన్నర్ స్కీం కింద 800 మెడికల్ అన్ ఫిట్ కింద 390 మంది మొత్తం 1190 మందిని నియమించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతనంగా పెద్దపల్లి ,ములుగు జిల్లా ఏటూరు నాగారం లకు కొత్త డిపోలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో బస్ స్టేషన్ ల అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో నగరంలో 2800 ఇవి బస్సులు నడుస్తున్నాయని పూర్తి స్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. బుధవారం ఇవి 65 బస్సులు వచ్చా యన్నారు. ఇప్పటికే 810ఇవి బస్సులు హైద రాబాద్,నల్గొండ ,కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లో నడుస్తున్నాయని తెలిపారు. వచ్చే జనవరి లో మరో 175 బస్సులు వస్తున్నట్లు వెల్లడించారు. సెర్ప్ మహిళా శక్తి కింద మండల మహిళా సంఘాలకు 152 బస్సులు అద్దెకివ్వగా ఉండగా త్వరలోనే 448 బస్సులు మహిళా సమాఖ్య సంఘాల నుండి రానున్నాయని తెలిపారు.2047 విజన్‌లో సిఎం ఆలోచనలకు అనుగుణంగా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లో రవాణా శాఖ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థగా ఆర్టీసీ ఎదగాలని ఆకాంక్షించారు.బస్ స్టేషన్ లలో మంచి ప్రైవేట్ వెహికల్ లలో ప్రయాణికులను తరలిస్తే కేసులు బుక్ చేసి వాహనాలు సీజ్ అయ్యేలా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్టీసీ పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేకంగా ఆర్టీసీ స్కూల్ ఉండేలా ప్రభుత్వం తో మాట్లాడతానని తెలిపారు.సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఈడీలు మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# మేలు రకాల చేపలపై పరిశోధనలు

హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో చేపల సాగులో పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులను ఇచ్చే మేలురకం చేపల రకాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తక్కువ కాలంలో మేలైన దిగుబడి వచ్చే రకాలపై పరిశోధనలు చేస్తున్నారు. తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలకు సహా కరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆధునిక పద్ధతులు చేపల పెంపకంలో మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు ఖమ్మం జిల్లా పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు రోగాలు రావడం, వాటి ఎదుగుదలలో లోపం వంటి సమస్యలతో దిగుబడులు తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు జన్యుపరంగా అభివృద్ధి చేసిన అమూర్ కామన్‌కార్ప్ (బంగారు తీగ), జయంతి రోహో (రవ్వ), జీవల కట్ల (బొచ్చ), జీఐఎఫ్‌టీ తిలాపియా, జీవల స్కాంపీ ప్రత్యామ్నాయ జాతులైన రూప్‌చంద్, పెరల్‌స్పాట్, మంచినీటి పండుగప్ప, రెడ్ తిలాపియా రకాలపై పాలేరులో శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు. ఈ చేపలు ఇక్కడి వాతావరణానికి తట్టుకోవడంతో లేదా వ్యాధి నిరోధకశక్తి, మేత విధానం, పోషకాలు, అధిక దిగుబడులు వంటి వివిధ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

# బ్యాంకులు వారానికి 5 రోజులే

## పరిశీలిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: బ్యాంకు పనిదినాలని వారానికి 5 రోజులకు ఉండాలని బ్యాంకు సంఘాలు గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి అయితే ఈ విధానం 2026 సంవత్సరంలో అమలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదన ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఇప్పటికే శనివారాలు బ్యాంకు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రతిపాదనను సమర్పించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీని ఫలితంగా బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజులు పనిచేయడం జరుగుతుంది. బ్యాంకులు సోమవారం నుండి శుక్రవారం వరకు తెరచి ఉంటాయి. అన్ని శనివారాలు, ఆదివారాల్లో మూసి ఉంటాయి. ఇది అమలు అయితే బ్యాంకు సిబ్బంది వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. దీని పై ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుండగా, వచ్చే ఏడాది అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని బ్యాంకింగ్ సిబ్బంది చెబుతున్నారు. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు రోజులు దాదాపు 40 నిమిషాలు ఎక్కువగా పని చేయవచ్చు. ఇది కస్టమర్ సేవపై ప్రభావం చూపదని యూనియన్ చెబుతోంది. ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతుందని, పని నాణ్యతను మెరుగుపరుస్తుందని, బ్యాంకింగ్ రంగంలో నాణ్యత మెరుగుపడుతుందని విశ్వసిస్తోంది.

# ఆటో కార్మికులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాబోయే బడ్జెట్‌లో ఆటో సంక్షేమ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్‌లో మహాధర్నా:కెటిఆర్




సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో బాగంగా కెటిఆర్ ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని ఆటో డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న 1560 కోట్ల బాకీని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్‌లో మహాధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఆటో అన్నలకు బిఆర్ఎస్ ఉన్న అనుబంధం కొత్తది కాదని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్ష చేసినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కదిలిన సబ్బండ వర్గాల్లో ఆటో డ్రైవర్లు కూడ ముందుండి పోరాటం చేశారని చెప్పారు. కెసిఆర్‌కు మద్దతుగా ర్యాలీలు తీసి నిలబడ్డారని గుర్తు చేశారు. కేవలం ఆటో అన్నలకే కాకుండ రాష్ట్రంలోని సుమారు ఆరు నుంచి ఏడు లక్షల వరకు ఆటో కార్మికులను ఆదుకుంటామని మ్యానిఫెస్టోలో పెట్టకుండానే ఒక్క కోసం దొంగ మాటలు చెప్పుకుంటూ ఎన్నికల ప్రమాద భీమాను కెసిఆర్ కల్పించారని తెలిపారు. కెసిఆర్ రైతు భీమాను తెచ్చి అదర్శంగా నిలిచారని ఆనాడే ఆటో డ్రైవర్లకు, నేతన్నలకు, గీతన్నలకు భీమా ఇచ్చిన నాయకుడని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలోని సుమారు 13.5 లక్షల మందికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కెసిఆర్ కల్పించారని కెటిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మార్పు మార్పు అంటూ జరిగిన మోసం ఎలా ఉంటుందో రెండు సంవత్సరాల్లో ప్రజలకు అర్థమైందన్నారు. రైతులు, యువత, మహిళలు సహా అందరినీ 420 హామీలు ఇచ్చి మోసం చేశారని మండి పడ్డారు. రైతు రుణమాఫీ విషయంలో అబద్దాలు చెబుతూ దేవుడ్నైనా ఒట్టు పెడుతూ మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయాంలో మంచిగా నడుస్తున్న ఆటోలో మమ్మల్ని ఉచిత బస్సు పథకం పెట్టి మహాలక్ష్మీ అనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల వలన రెండు ఆటోలు అమ్ముకుని కిరాయి ఆటో నడుపుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నెలకు వెయ్యి పోవున్న ఆటో డ్రైవర్లకు ఇవ్వాల్సిన మొత్తాన్ని రెండేళ్లలో లెక్క కడితే రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల అప్పు పడి ఉందని చెప్పారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రెండేళ్లలో వేల బాకీ ఉన్నారని చెప్పారు. భీమా సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అది కూడా ఊడగొట్టిందన్నారు. రాష్ట్రంలో 162 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా డిసిఎ విస్తృత తనిఖీలు

## 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:యువతను వ్యసనంగా మార్చే ఔషధాలు, గర్భస్రావ కిట్లు, యాంటీబయాటిక్ మందుల అమ్మకాలపై కట్టడి చేయడం లక్ష్యంగా తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో 180 రిటైల్ మెడికల్ షాపుల్లో పెద్ద ఎత్తున నిబంధనలను ఉల్లంఘనలను గుర్తించారు. షెడ్యూల్‌హెచ్, షెడ్యూల్‌హెచ్1 కింద వచ్చే ప్రిస్క్రిప్షన్ ఔషధాల విక్రయ రికార్డులను అధికారులు పరిశీలించారు. రిజిస్టర్డ్ వైద్యులు ఇచ్చిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మాత్రమే ఈ మందులు విక్రయించాల్సి ఉండగా ప్రిస్క్రిప్షన్ రికార్డుల నిర్వహణ, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండానే ఔషధాలు విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. గడువు ముగిసిన మందులు, సరిగా నిల్వ చేయని ఔషధాలు లాంటి అంశాలు బయటపడ్డాయి. ఈ ఉల్లంఘనల ఆధారంగా 180 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసిమ్ తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 మరియు సంబంధిత నియమాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు

# టెట్ సమస్య పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం

## ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం నిర్వహించాలని అఖిల భారత స్థాయిలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. బుధవారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్ నందు ఎస్టీఎఫ్ఐ అధ్యక్షుడు సిఎన్ భార్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాల నుండి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 15 సంవత్సరాల తర్వాత అంతకు ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా రెండేళ్లలో టెట్ పాస్ కావాలని సెప్టెంబర్ 1న సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరమని, కేంద్ర ప్రభుత్వం, ఎన్సీటిఈ సుప్రీంకోర్టుకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో చావ రవి, మహవీర్ సింగ్ సిహాగ్, (ప్రభు సింగ్ (ఎస్టీఎఫ్ఐ), కత్తి నరసింహారెడ్డి (ఎఐఎస్టీఎఫ్), బసవరాజ్ గురికార్, ఉమాకంత్ సింగ్ (ఎఐపిటిఎఫ్), సుధాకర్ సావంత్, రామమూర్తి స్వామి (ఎఐఎఫ్‌టిఒ), మధుప్రసాద్(ఎఐఎఫ్‌టిఇఅర్‌టి), శారదా దీక్షిత్ (ఎఐఎస్‌టిఎ), సుభాష్ లాంబ (ఎఐఎస్ఈఎఫ్), నందితా నారాయణ్ (జెడిఎంఎ) తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఇన్నోవేటివ్ క్యాపిటల్‌గా హైదరాబాద్

## ఫ్యూచర్‌సిటీ సెషన్‌లో హీరో రానా దగ్గుబాటి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10:హైదరాబాద్ ప్రపంచ సృజనాత్మక రాజధానిగా ఎదుగుతోందని,ఫిల్మ్, యానిమేషన్, గేమింగ్ రంగాల్లో దూసుకుపోతోందని ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన యూత్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అనే అంశంలో జరిగిన సెషన్‌లో ఆయన ప్రసంగించారు. యువత గొప్పగ్గా కలలు కనాలని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ సెషన్ తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వెల్ బీయింగ్ సెషన్‌లో హైలైట్స్, వ్యవస్థాపకులు డాక్టర్ గీత్ చద్దా ప్రసంగించారు. తెలంగాణ యువత సామర్థ్యాన్ని ఆవిష్కరించడం, భారత్ ఫ్యూచర్ సిటీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రైజింగ్ అనే అంశంపైనా జరిగిన సెషన్‌లో పీ హాబ్ డైరెక్టర్లు సీతా పల్లాచోల్లా, అన్సీ విజయ, ఐఎస్బీ నుంచి ప్రసన్న తంత్రి, రానా ప్రసంగించారు.

# విద్యుత్ కొరత రాష్ట్రాలకు సాయం

## ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానంపై దృష్టి

## హై ప్రైస్ డే సర్‌ప్లస్ పోర్టల్ ఏర్పాటు

## కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ చర్యలు

హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు మరింత తోడ్పాటునిచ్చేలా సహాయం చేసేందుకు కేంద్రం విస్తృత చర్యలు చేపట్టనుంది. ఇందులో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరిగి వాటిని అధిగమించేందుకు కొనుగోలుకు సహాయం చేసేందుకు జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని సరళీకృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఈ విషయమై హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్ (పియుఎస్‌హెచ్‌పి) కొనుగోలుదారులు (విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు)), అమ్మకం దారులు (విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కో))కు విస్తృత భాగస్వామ్యం కల్పించడానికి, వాటికి ప్రోత్సాహకాలను అందించడానికి అవసరమైన సూచనలు అందించాల్సిందిగా నేషనల్ పవర్ కమిటీ (ఎన్‌పిసి) మిగులు విద్యుత్ పోర్టల్ ఏర్పాటు చేస్తోంది. ఈ విషయమై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖలోని సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించారు. విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు విద్యుత్‌ను కొనుగోలు చేయడంలో సహాయ పడేందుకు ఈ పోర్టల్ జాతీయ స్థాయి ఉత్పాదక సామర్థ్య వినియోగ విధానాన్ని ఇప్పటికే కేంద్రం రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ టారిఫ్‌లు సంబంధిత కమిషన్లతో నిర్ణయించడంతో పాటు, నియంత్రించ బడుతాయి. సాధారణంగా విద్యుత్ సంక్షోభం ఏప్రిల్, మే, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వివిధ రాష్ట్రాల్లో ఏర్పడటం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో నేషనల్ పవర్ కమిటీ రాష్ట్రాల విద్యుత్ డిస్కంలు, ఉత్పత్తి సంస్థలకు ముఖ్యంగా రిజర్వ్ షట్ డౌన్ (ఆర్‌ఎస్‌డి) కింద ఉన్న యూనిట్లకు ప్రోత్సాహకాలను అందించే విషయంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను మెరుగు పరచడానికి ప్రాంతీయ విద్యుత్ కమిటీలు (ఆర్‌పిసిలు) సూచనలను అందించడం ద్వారా మరింత సేకరణ అందించేందుకు నిర్ణయించింది.

ఈ విధానంలో మెరుగైన, సరళీ కృత విధానాలతో రాష్ట్రాలకు మరింత విస్తృత సేవలను అందించ వచ్చని భావిస్తోంది. కాగా హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ అండ్ సర్‌ప్లస్ పవర్ పోర్టల్‌ను గత ఏడాది మార్చిలో ప్రారంభించింది. ఏప్రిల్ నెల 3వ తేదీ నుండి రాష్ట్రాలకు విద్యుత్ లావాదేవీలను నిర్వహించడం మొదలుపెట్టింది. ఈ విధానాన్ని ఇప్పటికే దేశంలోని 17 రాష్ట్రాలు వినియోగించుకుంటున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంత వరకూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 14 వినతులను పరిష్కరించి కొత్త లబ్ధిదారులైన రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు మళ్లీ కేటాయింపు కోరుతున్నాయి. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) చైర్మన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతానికి చెందిన రాష్ట్రాల నుండి భాగస్వామ్యం లేకపోవడం, అందుబాటులో ఉన్న మిగులు విద్యుత్‌ను పొందేందుకు పరిమితం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈస్ట్రన్ రీజియన్ పవర్ కమిటీ (ఈఆర్‌పిసి), నార్తర్న్ రీజియన్ పవర్ కమిటీ (ఎన్‌ఆర్‌పిసి) పోర్టల్‌ను ఉపయోగించుకునేలా రాష్ట్రాలను ప్రోత్సహించడానికి ప్యానెల్ నిర్ణయించింది. పోర్టల్‌లో రాష్ట్రాల భాగస్వామ్యంపై ఎన్‌ఆర్‌పిసి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిపిఎ పరిమితుల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు విషయంలో వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత సంవత్సరంలో హర్యానా తదితర రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు లాభాలను ఆర్జించడం ప్రారంభించాయని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ మార్కెట్ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేయడం ప్రారంభించాయని వివరించారు.

# రాజకీయ స్వలాభం కోసమే జిహెచ్ఎంసీ విస్తరణ: రాంచందర్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్10: జిహెచ్ఎంసీ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని తెలుస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 69 లక్షల ఓటర్లు ఉన్న జిహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికిఇప్పటికే జిహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగాలేవు అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండానే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం. ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశారు.కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విభజనను మూడు ముక్కలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైన్ చేస్తూ రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది.

హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జిహెచ్ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుంది.

vsp - 12_vsp - 12.qxd 12/11/2025 12:50 AM Page 1






## ఈనెల15న రక్తదాన శిబిరం

**డుంబ్రిగుడ:డిసెంబర్ 10: ప్రభాతవార్త**

ఈనెల 15న మండలంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల తహసీల్దార్ త్రివేణి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఐటిడిఏ పి.ఓ. తిరుమణి శ్రీ పూజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని చెప్పారు. ఉచితంగా రక్త దానం చేసే ఉద్యోగులు, గిరిజనులు, ప్రజాసంఘాల నాయకులు,పాత్రికేయులు పాల్గొని ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో హెచ్ డి టి చంద్రశేఖర్ ,ఆర్ ఎ బి పి యం రాజు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు మజ్జి లక్ష్మణ్ మృతి

- కుటుంబానికి పరామర్శ ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపిన టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం మజ్జిగూడ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మజ్జి లక్ష్మణ్ కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి బుధవారం ఆ గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి వ్యక్తి ఎప్పటి నుంచో టిడిపి పార్టీ అభిమానిగా కార్యకర్త గా ఉంటూ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉండే వ్యక్తి అని అందరితో కలసి పని చేస్తూ ఉండే సహృదయుడు సౌమ్యుడు అటువంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన అన్నారు.

## ఐటీడీఏ పార్కింగ్ స్థలంలో అనుమతి లేని దుకాణాలు తొలగింపు

**అరకు రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



అరకులోయ గిరిజన మ్యూజియం సమీపంలో ఉన్న ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ స్థలంలో ఎటువంటి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను బుధవారం మ్యూజియం నిర్వాహకులు, పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా మ్యూజియం నిర్వాహకులు గణపతి నాయుడు, శారద విలేకరులతో మాట్లాడుతూ ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ స్థలంలో పలు దుకాణాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారని, వాటిని తక్షణమే తొలగించాలని ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెకు ఉంటూ వ్యాపారాలు చేస్తున్న పలువురు వ్యాపారస్తులు పాడేరు ఐటిడిఏ పి.ఓ కు కోరినట్లు తెలిపారు. వ్యాపారుల వినతి మేరకు పి. ఓ తిరుమణి శ్రీ పూజ స్పందించి ఎటువంటి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వారు చెప్పారు. ఈ మేరకు పంచాయతీ సిబ్బందితో కలిసి ఎటువంటి అనుమతి లేని 9 దుకాణాలను తొలగించడం జరిగిందని వారు తెలియజేశారు.

## ఏ.వో.బి.లో మావోయిస్టు బ్యానర్ కలకలం

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏ.వో.బి సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు అగ్రనేతలైన మాడ్వి. హిడ్మా, మడకం. రాజే లకు నివాళులర్పిస్తూ బ్యానర్లు దర్శనం ఇవ్వడంతో ఏవోబి లో ఒక్కసారిగా కలకలం మొదలైంది. మావోయిస్టు అగ్రనేతలు ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ తర్వాత ఏఓబిలో మావోయిస్టు కదలికలు తగ్గాయి. అయితే అప్పటినుంచి ఏఓబీలో అటు ఒడిస్సా డిఆర్జీ బలగాలు, ఏపీ గ్రేహౌండ్స్ బలగాలు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఏఓబీ ప్రాంతాన్ని జల్లెడ పడుతూ ఉండటంతో మావోస్ట్ కార్యకలాపాలు, కదలికలు కాస్తా తగ్గాయి. ఇదిలా ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని మాకవరం పంచాయతీ కుంభిపుట్టు గ్రామ సమీపంలో దుదుమ, మాచ్ ఖండ్ ఒడిస్సా ప్రాంతానికి వెళ్లే మార్గమధ్యలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి కానుకుని ఉన్న చెట్టుకు మావోయిస్టు బ్యానర్లు కట్టి ఉన్నాయి. చెట్టుకు కట్టి ఉన్న బ్యానర్లో సారాంశం ఈ విధంగా ఉంది అమరవీరుడు హిడ్మాకు జోహార్లు, ఓ వీరుడా నువ్వు కన్న కల దోపిడీ లేని స్వేచ్ఛ దేశం, నువ్వు పోరాడిన సాయిధ పోరాటం ప్రజల గుండెల్లో చరిత్ర లేఖలాగా ఉంటుంది. మాడ్వి. హిడ్మా, మడకం.రాజే అని బ్యానర్లు సారాంశాన్ని రాసి చెట్టుకు కట్టారు. దీంతో ఏఓబిలో తీవ్ర చర్చ జరుగుతుంది. చాలాకాలం తర్వాత ఏఓబి లో మావోయిస్టుల బ్యానర్లు దర్శనం ఇవ్వడంతో. ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. దీంతో పోలీస్ బలగాలు అప్రమత్తమయ్యా తనిఖీలు ముమ్మురం చేశారు. అయితే ఈ బ్యానర్ లను ఎవరు కట్టారు అనేది తెలియకపోవడంతో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతుంది.

## గిరిజన ప్రాంతాన్ని బాల్యవివాహాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డాక్టర్ తాంగుల సద్దు
- బాల్యవివాహాలు చేసుకుంటే రెండు లక్షల జరిమానాతో పాటు రెండేళ్లు జైలు శిక్ష
- ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, బాల్య వివాహాలు చేసుకుంటే రెండు లక్షల జరిమానా తో పాటు రెండేళ్ల జైలు శిక్ష విధించబడుతుందని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డాక్టర్ తాంగుల సద్దు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం మండల ఐసిడిఎస్ సిడిపిఓ విమల కుమారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సద్దు మీడియాతో మాట్లాడుతూ.. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చుటకు బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాలు తరతరాలుగా ఒక ఆచారాలుగా వస్తున్నాయని, ఇది సరైనవి కాదని, బాల్య వివాహం వల్ల చైల్డ్ ఎడ్యుకేషన్ దూరమవుతుందని న్యూట్రిషన్ లోపం వస్తుందని, ఒక్కొక్కసారి తల్లి బిడ్డలు మరణించే అవకాశం ఉంటున్నాయని. బాల్య వివాహాలు చేసుకుంటే హిమోగ్లోబిన్ తగ్గడమే కాకుండా ఆడ పిల్లలకు తొందరగా వృద్ధాప్యం దరి చేరుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు ఉన్నారని వారికి సమాచారం చేరవేసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. తదనంతరం ముంచంగిపుట్టు ఐసిడిఎస్ సిడిపిఓ యం.విమల కుమారి మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బాల్యవివాహాలపై వచ్చే వాటి వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించమన్నారు. పోక్సోచట్టం గుర్తు, గుడ్ టచ్, బేడ్ టచ్ గుర్తు వివరించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఆర్ డబ్ల్యు కనక లక్ష్మీ, హెడ్ కానిస్టేబుల్ రాము, అంగన్వాడి సూపర్వైజర్లు కొండమ్మ, వరహాలమ్మ, వెలుగు ఏపీఎం కళావతి, కోఆర్డినేటర్ సురేష్, మహిళా పోలీసులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# గిరిజన ఉత్పత్తులపై ప్రాణాళిక రూపొందించాలి

- ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే దేశవాలి పసుపు పంటకు మంచి గిరాకీ
- గిరిజన ఉత్పత్తులపై ఎఫ్ పి ఓస్ కు ప్రతి నెల వర్క్ షాప్ నిర్వహించాలి
- పాడేరు డివిజన్ ఎఫ్ పి ఓస్‌తో సమీక్షా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





**పాడేరు,డిసెంబర్10, ప్రభాతవార్త**

పాడేరు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే పంటకు ప్రణాళిక రూపొందించాలని, గిరిజన ఉత్పత్తులలో పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. ఏజెన్సీ గిరిజన ప్రాంతం అయినా అరకు కాఫీ పంటకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ఉందని, అలాగే మిరియాలు, పసుపు పంటకు కూడా మంచి పేరుందని తెలిపారు. ప్రతినెల ఎఫ్ పి ఓస్ లకు ఆ య ప్రాంతం లో పండే పంటలపై శిక్షణలు డివిజనల్ వారీగా ఇచ్చే విధంగా చూడాలని, ఉత్పత్తులపై సరైన అవగాహన కల్పించి, ఆదర్శ రైతులకు వీలైనంత ఎక్కువ మంది గ్రూపులలో సభ్యులను చేర్చుకొని రైతులు పండించే పంటను ఎఫ్ పి ఓస్ లే కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల అమ్మడం వల్ల నష్టపోతున్నారన్నారు. రైతుల పండించిన పంటలను దలారులకు ఇవ్వకుండా ఎఫ్‌పి ఓస్ ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు ఉత్పత్తి ఎక్కువగా అవుతుందో వాటికి తగినట్లుగా రైతులకు వాటి ధరలపై తెలియజేయాలన్నారు. కాఫీ, మిరియాలు కు గ్రేడింగ్ ప్రాసెసింగ్ యూనిట్లో లాగే పసుపు ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించిన సబ్సిడీలు పై రైతులకు వివరించాలని తెలిపారు. రైతులకు కావలసిన పనిముట్లు ప్రోసెసింగ్ యూనిట్ల కు సంబంధించిన వాటిపై బ్యాంకు రుణాల ద్వారా రుణాలు అందే విధంగా చూడాలన్నారు. పసుపు గ్రేడింగ్, ప్రాసెసింగ్ చేసి విక్రయించినట్లయితే మంచి లాభాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఏఏ డివిజన్లో ఎన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయో వాటిపై సమగ్ర నివేదికను వాటిపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కె బాల కర్ణ, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి రాజేష్, సతీష్, పాడేరు డివిజనల్ ఎఫ్ పి ఓస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనపై మండలస్థాయి సమావేశం

**రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త**



బాల్య వివాహాలు చేయడంతో బాటు సహకరించడం కూడా నేరమని రాజవొమ్మంగి సి.డి.పి.ఓ సుజాత అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో బాల్య వివాహాలు నిర్మూలనపై మండలస్థాయి సమావేశం జరిగింది. సి. డి. పి. ఓ మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు తెలుపాలన్నారు. బాల్య వివాహాలు వచ్చే అనర్థాలపై ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని. ఎం. ఈ. ఓ కు సత్యనారాయణదొర, సూరయ్యరెడ్డి అన్నారు. బడి బయట విద్యార్థినులు ఉంటే విద్యాశాఖకు తెలుపాలని ఎం. ఈ. ఓ సత్యనారాయణదొర అన్ని శాఖల వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీ.పి. ఓ సుజాత, సూపర్ వైజర్స్ వీరయ్యమ్మ, అమ్మిరాజు, విద్య, వైద్యం, ఐసీడి.యస్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

## విజన్ బిల్డింగ్ మొదటి విడత శిక్షణకు అరకు మండలం ఎంపిక

**అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



విజన్ బిల్డింగ్ మొదటి విడత శిక్షణకు మోడల్ మండలం క్రింద అరకులోయ మండలం ఎంపిక అయ్యింది. విజన్ బిల్డింగ్ మొదటి విడత శిక్షణా లో భాగంగా మోడల్ మండలం 2 వ క్రింద ఫెజ్ క్రింద అరకు వేలి మండల ఎంపిక చెయ్యటం జరిగినట్టు ఈ సందర్భంగా డి పి ఎం మేనేజర్ కనకారావు తెలిపారు. దీనిలో భాగంగా, ఆర్థికంగా, సామజికంగా, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ మరియు మండల సమాఖ్యలో ఈ సి సభ్యులకు విఓఏ లకు సిసి లకు ఓబీలతో నాలుగు రోజులు పాటు స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని, బుధవారం రెండవ రోజు శిక్షణ జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కనక రావు డిపియం ఐబీ, లైలియూడ్ మేనేజర్ ప్రభాకర్ రావు, ఏపీఎం కృష్ణారావు, ఎల్ సి దాసు, సిసి లు ఆనంద్, మంగళన్న, అప్పలరాజు, ఈశ్వర్, విఓఏ లు హాజరయ్యారు.

## అల్లూరి వాకర్స్ అసోసియేషన్ చలి దుప్పట్లు పంపిణీ

**అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



విశాఖపట్నంకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అరకులోయ మండలంలోని బలియగుడ, కరకవలస గిరిజన గ్రామాల్లో చలి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. బొండం పంచాయతీ బాలియగూడ, కరకవలస గ్రామాలను అల్లూరి వాకర్స్ అసోసియేషన్ నాయకుడు ప్రభాకరరావు మరియు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ల బృందం సందర్శించి, సుమారు 100 గిరిజనులకు చలి దుప్పట్లు ను పంపిణీ చేశారు. ఏజెన్సీ లో కనిష్ఠస్తాయిలో నమోదవుతున్న చలిగాలులకు ఆదివాసులు ఇబ్బందులు పడుతుండడంతో, అల్లూరి వాకర్స్ అసోసియేషన్ స్పందించి 50 వేల రూపాయల విలువ చేసే 500 చలి దుప్పట్లు ను పంపిణీ చేసి తన వితరణను చాటుకుంది. గిరిజన గ్రామాల్లో చలి నుండి ఉపశమనం పొందేందుకు గాను చలి దుప్పట్లను పంపిణీ చేసిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ కు గిరిజనులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జి.బుజ్జిబాబు, మండల నాయకులు కె. రామారావు, పంచాయతీ నాయకులు టి.జ్యోషి,కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## యు టి ఎఫ్ మండల నూతన కౌన్సిల్ ఎన్నిక

**డుంబ్రిగుడ: డిసెంబర్ 10: ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నికల అధికారి, జిల్లా అధ్యక్షులు, పరిశీలకులు ఎస్ కన్నయ్య, జిల్లా కార్య దర్శి సమక్షంలో మండల కౌన్సిల్ నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం నిర్వ హించారు. అంతకు ముందు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను, త్యాగాలను గుర్తు చేస్తూ సంతాపం ప్రకటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నూతన మండల కార్యవర్గం ఎన్నికల నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సభ్యులు కాపురేడు సీతమ్మ మాస్టారు కార్యవర్గం ప్రతిపాదిస్తే ప్రసాద్ మాస్టారు బలపర్చడం జరిగింది. ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు చెడ్డ జయరాం, అధ్యక్షులుగా ఎస్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కాకలి రాజారావు, కోశాధికారి గుజ్జల దుక్కు, కార్యదర్శులుగా బి శ్రావణ్ కుమార్,జే రాజ్ కుమార్ , జే పద్మనాభం,సిహెచ్ ఆనంద్, పి సీతన్న,ఎం మోహన్ ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత పరిణామాలు పరిస్థితులు బట్టి మరింతగా మనం చైతన్యం కావాల్సి న ఆవశ్యకత ఉందని ప్రభు త్వం విధానాలు నిరంకుశంగా ఉన్నాయని, ఆయా విధానాలపై పోరాటం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించి వందన సమర్పణతో కార్యక్రమం నిర్వహించారు.

## చెరుకుంపాలెం.. వై.కుంఠపురం మధ్య ఆర్ అండ్ బి నూతన రహదారి పనులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామం సెంటర్ నుండి వైకుంఠపురం గ్రామం వరకూ 8.865 కి. మీ ఆర్ అండ్ బి నూతన రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ. 2 కోట్లు ఎస్.డి.ఎం.ఎఫ్ నిధులు తో ఈపనులు జరుగుతున్నాయని ఆర్ అండ్ బి ఏ. ఈ ప్రదీప్ తెలిపారు. రోడ్డు 3.75 వెడల్పుతో బాటు రోడ్డుకు ఇరుప్రక్కల మార్జిన్లకు గ్రావెల్ వేయడం జరుగుతుందన్నారు. చెరుకుంపాలెం సెంటర్ నుండి జాతీయ రహదారి వరకూ రోడ్డు కలిపి నిర్మించే బాధ్యత హైవే వారిదేనని ప్రదీప్ వెల్లడించారు.

## పత్రాలు లేని వాహనదారులకు కఠిన చర్యలు

**గూడెం కొత్త వీధి డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలం లోనీ రింతాడ జంక్షన్ లో ఎస్సై సురేష్ కుమార్ వాహన తనిఖీలు చేపట్టారు.వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్స్, ఆర్సి బుక్, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ వంటి పత్రాలు తప్పని సరిగా ఉండాలని వివరించారు.హెల్మెట్లు ధరించాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో ప్రమాదాలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఎస్ఐ సురేష్ కుమార్ బండి రికార్డులు లేని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్సై సురేష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల నుండి అమరవీరుల సభకు తరలి వెళ్ళాలి

**వి.ఆర్.పురం,డిసెంబర్ 10,ప్రభాతవార్త**



21 వ తేదీ ఆదివారం చింతూరులో జరిగే అమరవీరుల సంస్మరణ సభకు అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వెళ్ళి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు. చొక్కనపల్లి గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యాకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడారు. అమర వీరుల సంస్మరణ సభ యొక్క ప్రాధాన్యతను వివరించారు.ఇంటికో మనిషి, ఊరికో బండి కదలాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు పంకు.సత్తిబాబు, తోడం.రాజు, గొంది.ధారయ్య, పెట్ట.ఏసుబాబు, సున్నం.సీతమ్మ, తోడం.చిన్న భూబమ్మ, తెల్లం.రాములమ్మ, తోడం.గాలిదేవుడు, అమరావతి, వెంకమ్మ, సోడి.శ్రీను,పులి.నాగేశ్వరరావు,తోడం.అనిల్,వెకటేష్, సున్నం.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయండి

**గూడెం కొత్తవీధి డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మండలంలోనీ గాలికొండ పంచాయితీ ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం లేక సుమారు 40 మంది విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆ పిల్లల భవిష్యత్తు కోసమైనా పాఠశాల భవనం మంజూరు చేయాలని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ అధికారులను కోరారు.విద్యాశాఖ అధికారులు ఆకు లూరు గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేసేలా తగు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు, నాయకులకు కోరారు.ఈ కార్యక్రమంలో ఆకులూరు గ్రామపెద్దలు వంతల మల్లేశ్వరరావు,వంతల హరి, కిలో రాజు,వంతల సుబ్బారావు,మఠం సిద్దేశ్, వంతల సోనియా,వంతల రాజు గాలికొండ పంచాయతీ తెదేపా నాయకులు కొర్రబలరాం,కొర్ర భాస్కర్, పూజారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలపై 12న చలో రంపచోడవరం

**రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త**



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నాలు చేసి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ పరిష్కరించకపోవడంపై రాష్ట్ర యూనియన్ ఆదేశాలు మేరకు ఈ నెల 12 తేదీ న రంపచోడవరం ఐ. టి. డి. ఏ వద్ద నిరసన కార్యక్రమం చేయనున్నట్లు రాజవొమ్మంగి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మీ తెలిపారు. ఇప్పటికే రాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంకు తెలిపామన్నారు.. నెలకు కనీస వేతనం 28 వేలు, హెల్పర్స్ ప్రమోషన్లు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, పెండింగ్ లో ఉన్న సూపర్ వైజర్స్ పోస్టులు భర్తీ, మినీ అంగన్వాడీ లు మెయిన్ కేంద్రాలుగా మార్చిన జీతాలు పెంపుదల లేదన్నారు. అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా చేయాలి. నిర్వహణకు 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్నామని అన్నారు.

## యు.టి.ఎఫ్.వ్యవస్థాపకులు అమరజీవి లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమం

**రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త**



యు. టి. ఎఫ్. వ్యవస్థాపకులు అమరజీవి చిన్నపాటి లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమం రాజవొమ్మంగి బుధవారం జరిగింది. యు.టి.ఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ అయన చిత్ర పటానికి పూలమాలలను వేసి ఘననివాళులను అర్పించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు గొలగాని శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలను ఒకే బాటలో నడిపించి ఐక్యోద్యమం నిర్మించాలని అతను ప్రయత్నాలు ప్రారంభించిన లక్ష్యసాధన గల మహోన్నతులు లక్ష్మయ్య అని అన్నారు. జిల్లా పత్రిక కార్యదర్శి తీగల బొజ్జియ్య మాట్లాడుతూ 1946లో రాష్ట్రస్థాయిలో వివిధ సంఘాల కార్యకర్తల సంయుక్త సమావేశం గుంటూరులో ఏర్పాటు చేశారన్నారు. కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ1947లో రాష్ట్ర మహాసభ జరగటం, దానిలో ఆంధ్ర ప్రాథమికోపాధ్యాయ పెడరేషన్ అవతరించటం, దీనికి లక్ష్మయ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం ఉద్యమచరిత్రలో చిరస్మరణీయ ఘట్టమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గొలగాని శ్రీను, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, సహాధ్యక్షులు జంపా రాంబాబు, మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, పత్రిక కార్యదర్శి తీగల బొజ్జియ్య, మహిళా కార్యవర్గ సభ్యురాలు, వెంకటలక్ష్మి, మండల కార్యదర్శులు నీలాద్రి రాజుబాబు , చెన్నంశెట్టి చిట్టిబాబు, సుబ్బారావు, అబ్బాయిరెడ్డి, పూసం సత్తిబాబు పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తులపై హక్కుల బాధ్యత ఆదివాసీయులదే

**: సర్పంచ్ నాగేశ్వరరావు**

**రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త**



అటవీ ఉత్పత్తులపై హక్కుల బాధ్యత ఆదివాసీయులదేనని చెరుకుంపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సంజీవనగరం గ్రామంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన సామాజిక వనరుల నిర్వహణ కమిటీ 11 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా కొడబాల ఆనంద్ కుమార్, కార్యదర్శిగా రెడ్డి పద్మ, కోశాధికారిగా జర్తా కృష్ణారెడ్డి లను ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో లభించే వెదురు, చింతపండు, తేనే, కుంకుడుకాయలు, ఉత్పత్తులపై హక్కులపై వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు మాణిక్యం, పంచాయితీ కార్యదర్శులు వరప్రసాద్, నాగేశ్వరరావు, విఆర్వో నాగేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ సుబ్బయ్యమ్మ, బీట్ ఆఫీసర్ నరేష్, కూటమి నేతలు మడకం కమలాదేవి, మడకం సత్యనారాయణ రాజు, ఐ. ఎస్. బి. సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిపై అక్రమనిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**గూడెం కొత్తవీధి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మండలంలో సర్వే నంబర్ 87 లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలకు చేపడుతున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామ వీఆర్వో మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ)స్థలాలను పరిశీలించి "ఆక్రమణదారులు శిక్షార్హులు" అని బోర్డులు పెట్టడం జరిగింది. ప్రభుత్వ స్థలాలపై అక్రమ కట్టడాలు కట్టిన ఆక్రమించే ప్రయత్నం చేసిన అటువంటి వ్యక్తులకు ప్రోత్సహించిన వారిపై ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ ద్వారా చట్టపరమైన చర్యలు కు బాధ్యులవుతారని తెలిపారు. ఇకపై ఎవరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించరాదని హెచ్చరించారు.